Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 78, పేజీలు - 12
శనివారం, జూన్ 3, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# ఇది నవీన తెలంగాణ

## దేశానికి స్ఫూర్తినిస్తున్న తెలంగాణ

**- తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారింది - బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగింది**

**- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నాం - తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం కేసీఆర్**





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు సీఎం కేసీఆర్ నివాళి అర్పించారు. ఉద్యమంలో పాల్గొన్న అన్ని వర్గాల ప్రజలకు నమస్కరించారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమరుల ఆశయాలను, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పాలన సాగిస్తుందన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి వేడుకల ప్రారంభానికి ముందు హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమర వీరులకు సీఎం కేసీఆర్ నివాళి అర్పించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం సచివాలయానికి చేరుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ప్రతి రంగంలో దేశం నివ్వెరపోయే ఫలితాలు సాధించి ప్రగతి పథంలో దూసుకెళ్తోందన్నారు సీఎం. అందుకే తొమ్మిదేళ్లలో సాధించిన విజయాలను స్మరించుకోవడానికి 22 రోజుల పాటు వేడుకలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉద్యమ సమయంలోనే కాదు పాలన కాలంలో కూడా ప్రజలు చాలా సహకరించారన్నారు కేసీఆర్. తెలంగాణ సమాజం ఆరు దశాబ్ధాలు పోరాటం చేసి స్వరాష్ట్రం సాధించుకుందన్నారు. తెలంగాణ వచ్చే నాటికి అన్ని రంగాల్లోనూ విధ్వంసం కనిపించిందన్నారు. వాటిన్నింటిని అధిగమించి దేశంలోనే బలీయమైన ఆర్థికశక్తిగా ఎదిగిందన్నారు. ధ్వంసమైన రంగాలను చక్కదిద్ది వాటిని ప్రగతి పథంలోకి తీసుకెళ్లడంలో ప్రభుత్వం నిజాయితీగా శ్రమించిందన్నారు. సమైక్య పాలకులు అనుసరించిన వివక్షాపూరిత విధానాలను మార్చేయడానికి సిద్ధమయ్యామన్నారు. తెలంగాణ పునరన్వేషణ, పునర్నిర్మించుకోవాలనే నినాదంతో ముందడుగు వేశామన్నారు. నూతన విధానాలకు రూపకల్పన చేసినట్టు పేర్కొన్నారు. ప్రజల తక్షణ అవసరాలు,

మిగతా 8లో

### అనర్హత వల్ల నాకు

# మంచే జరిగింది

**- 2024లో విపక్షాలదే గెలుపు**

**- ఎన్నికల్లో బీజేపీని ఓడించడానికి విపక్షాలు ప్రయత్నం**

**- పార్లమెంట్ సభ్యత్వం రద్దుపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు**

**- రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శ**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో విపక్షాలు ఏకమై బీజేపీని ఓడిస్తాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్.. వాషింగ్టన్‌లోని నేషనల్ ప్రెస్ క్లబ్‌లో మీడియా ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ 'వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పనితీరు బాగుంటుందని నేను భావిస్తున్నాను ఇది ప్రజలను ఆశ్చర్యపరుస్తుందని నేను అనుకుంటున్నాను కేవలం లెక్కలు మాత్రమే

మిగతా 8లో

### వైఎస్ఆర్ యంత్ర సేవా

# పథకం ప్రారంభం



గుంటూరు (ప్రశ్న న్యూస్) చిన్న రైతులకు మేలు జరిగేలా ఖర్చు తగ్గించేందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ యంత్ర సేవా పథకాన్ని ప్రారంభించారు. గుంటూరులోని చుట్టుగుంట సెంటర్‌లో ట్రాక్టర్లు, కంబైన్డ్ హార్వెస్టర్లను జెండా ఊపి సీఎం జగన్ ప్రారంభించారు. వ్యవసాయంలో వంద శాతం యాంత్రీకరణ జరిగేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు సీఎం జగన్. ప్రతి ఆర్బీకే పరిధిలో ఒక కస్టమ్ హైరింగ్ సెంటర్ కింద రైతులకు కావాల్సిన ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు సీఎం జగన్. ఆ రైతన్నలే గ్రూపు కింద మారి ఆర్బీకే పరిధిలో ఉన్నమిగిలిన రైతులకు కూడా యంత్రాలన్నీ అందుబాటులోకి తీసుకొస్తారని తెలిపారు. 10,444 ఆర్బీకేల పరిధిలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ పరిధిలో రైతన్నలే ఈ వ్యవసాయ పనిముట్లన్నీ తక్కువ ధరకు అద్దెకు ఇస్తారని వివరించారు.

**నిజమైన గ్రామ స్వరాజ్యం**

గ్రామ స్వరాజ్యం అనే పదానికి నిజమైన అర్థం చెప్పే కార్యక్రమం ఈరోజు జరుగుతోందన్నారు సీఎం జగన్. ఇంతకు ముందు 6,525 ఆర్బీకే స్థాయిలో 391 క్లస్టర్ స్థాయిలోనూ కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు రైతుల పేరుతో ఓపెన్ చేశామన్నారు. అక్కడ 3,800 ట్రాక్టర్లను, 391 కంబైన్ హార్వెస్టర్లను, 22,580 ఇతర యంత్రాలను సప్లయ్ చేశామని గుర్తు చేశారు.

మిగతా 8లో

### తెలంగాణ అంటే

### హైదరాబాద్ మాత్రమే కాదు

**- పల్లె పల్లెలో ప్రగతి కనిపించాలి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ దశాబ్ధి వేడుకల వేళ తెలంగాణ ప్రభుత్వంపై గవర్నర్ తమిళిసై విమర్శలు చేశారు. తెలంగాణ ఏర్పడి పదో ఏట అడుగు పెట్టినా ఇంకా ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. అభివృద్ధి అంటే ఒక్క హైదరాబాద్‌లో

మిగతా 8లో

### టీడీపీ ఉంటే 2020కే

# పోలవరం పూర్తయ్యేది

**- ఏపీ పునర్నిర్మాణం చేయాల్సి ఉందన్న చంద్రబాబు**



అమరావతి (ప్రశ్న న్యూస్) ఉమ్మడి రాష్ట్రం విభజన తర్వాత అవశేష ఆంధ్రప్రదేశ్ మిగిలి తొమ్మిదేళ్లయినా ఏపీకి రాజధాని లేకుండా పోయిందని పోలవరం ప్రాజెక్ట్ నాలుగేళ్లుగా మూలన పడిందని ప్రతిపక్ష నేత చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పోలవరం పై కీలక వ్యాఖ్యలు చేశారు. జూన్ 2 ఏపీ రెండు రాష్ట్రాలుగా విడిపోయిన రోజు టీడీపీ తీసుకున్న నిర్ణయాల వల్ల తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందన్నారు. ప్రతీ జూన్ రెండో తేదీన నవనిర్మాణ దీక్షతో ప్రజల్లో ఒక చైతన్యం తెచ్చామని చంద్రబాబు తెలిపారు. పోలవరం ద్వారా నదుల అనుసంధానంతో ఏపీని సస్యశ్యామలం చేయాలనుకున్నామని తెలిపారు. నవ్యాంధ్ర కోసం 2029 విజన్

మిగతా 8లో

### బదిలీలు, పోస్టింగులపై

# నివేదిక ఇవ్వండి

**- సీఈవోలకు కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు**

**- త్వరలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు**

**- ఎన్నికల అధికారులు సొంత జిల్లాల్లో విధులు నిర్వర్తించడంపై నిషేధం**

**- ప్రస్తుతం ఉన్న పోస్టులో మూడేళ్లకు మించి ఉండరాదని నిబంధన**




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తెలంగాణతోపాటు దేశంలోని ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రారంభించింది. ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో

మిగతా 8లో

# కేంద్రం నిధులిస్తుంటే

# నలుగురు దోచుకుంటున్నారు

**- కేసీఆర్ ప్రభుత్వంపై బండి సంజయ్ విమర్శలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అభివృద్ధి కోసం గత 9 ఏళ్లలో కేంద్రం 4 లక్షల కోట్ల రూపాయిలకుపైగా కేటాయించింది. 4 కోట్ల మంది ప్రజల కోసం ఆ డబ్బును కేటాయిస్తే నలుగురు దోచుకుంటున్నరు. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులతోపాటు, చేసిన అభివృద్ధిపై చర్చకు రమ్మంటే రాకుండా కేసీఆర్ పారిపోతున్నడు. బీజేపీ ధాటికి తట్టుకోలేక టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చుకుని దేశమ్మీద పడ్డారు"అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్

మిగతా 8లో

## తెలంగాణ ప్రజల బాధను

## సోనియా అర్థం చేసుకున్నారు

**- ఆవిర్భావ వేడుకల్లో మాజీ స్పీకర్ మీరా కుమార్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రజల బాధను అర్థం చేసుకున్న సోనియా గాంధీకి లోక్ సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో మాజీ స్పీకర్ మీరా కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మీరా కుమార్.. 'నాకు తెలుగులో మాట్లాడాలని ఉంది. తెలుగు భాష చాలా అందంగా ఉంటుంది. మా నాన్న ఇక్కడికి వచ్చే వారు. అప్పటి నుంచే నాకు తెలుగుతో మంచి అనుబంధం ఏర్పడింది. తెలంగాణ ప్రజల

మిగతా 8లో

### వారాహి వాహనంతో

# ప్రజల్లోకి పవన్ కల్యాణ్

**- ఉభయ గోదావరి జిల్లాల్లో పర్యటించనున్న పవన్**

**- పీఏసీ సభ్యులతో నాదెండ్ల మనోహర్ సమావేశం**

**- పవన్ యాత్రకు ఆటంకం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచన**



అమరావతి (ప్రశ్న న్యూస్) జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం కోసం ప్రత్యేకంగా రూపొందించిన వాహనం వారాహి. ఈ ప్రచార వాహనంతో ప్రజల్లోకి రావాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. ఈ మేరకు వారాహి రూట్ మ్యాప్ సిద్ధం చేసింది జనసేన. శు క్రవారం సాయంత్రం 5 గంటలకు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. వారాహి రూట్ మ్యాప్ వివరాలను వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లాలో అన్నవరంలో సత్యదేవుని దర్శించుకున్న తరువాత జనసేనాని పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ఈ నెల 14 నుంచి ప్రారంభం అవుతుందని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

**వారాహి రూట్ మ్యాప్ విడుదల చేసిన జనసేన**

ప్రత్తిపాడు నియోజకవర్గం, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్, ముమ్మిడివరం, అమలాపురం, పి గన్నవరం, రాజోలు.. అక్కడి నుంచి పశ్చిమ గోదావరి జిల్లాలో పాలకొల్లు,

మిగతా 8లో

### ఆగి ఉన్న గూడ్స్‌ను ఢీకొన్న

# కోరమండల్ ఎక్స్‌ప్రెస్

**- ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో ప్రమాద ఘటన**

**- ప్రమాదంలో బోల్తాపడిన ఏడు బోగీలు**

**- పలువురు ప్రయాణికులకు గాయాలు**

మిగతా 8లో



## ప్రతిపక్షాలు అమ్ముడుపోతేనే వైఎస్ఆర్‌టీపీ పుట్టింది

**- ప్రజల కోసం పోరాటం చేస్తోంది**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరిపారు. ఈ క్రమంలోనే వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల ఫొటోలకు పూలమాలలు వేశారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం వైఎస్ షర్మిల మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం మూడు కోట్ల మంది ఏకమై.. కొట్లాడితే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందని తెలిపారు. అమర వీరుల త్యాగ ఫలితం, సబ్బండ వర్గాల పోరాట ఫలితమే "తెలంగాణ" అని చెప్పుకొచ్చారు. ప్రత్యేక రాష్ట్రంలోనూ

మిగతా 8లో

## సింగిల్విండో కార్యాలయంలో
## ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు



**మంథని (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో శుక్రవారం దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించినారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దేవళ్ల విజయకుమార్, ఎంపిపి కొండ శంకర్, జెడ్పీటీసీ తగరం సుమలత–శంకర్ లాల్, ఏఎంసి చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల కిరణ్, ఏఎంసి మాజీ చైర్పర్సన్ శ్రీరాంభట్ల సంతోషిణి, మున్సిపల్ వైస్ చైర్మన్ అరెపల్లి కుమార్, కౌన్సిలర్లు వీకే.రవి, గుండా విజయలక్ష్మి– పాపారావు, శ్రీపతి బాణయ్య, గర్రెపల్లి సత్యనారా యణ, కొట్టె పద్మ–రమేష్, కుర్ర లింగయ్య, కో ఆప్షన్ సభ్యులు యాకూబ్, గట్టు రాధాకిషన్, ఏఎంసి డైరెక్టర్లు వేల్పుల గట్టయ్య, జంజర్ల లింగయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు కొండ రవీందర్, కెడిసిసి బ్యాంక్ మేనేజర్ దుమ్మని లక్ష్మణ్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, నాయకులు మాచీడి సత్యనారాయణ, మండల సత్యనారాయణ రెడ్డి, డిగంబర్, బాబా, మంథని విజయ్ కుమార్, ఇర్ఫాన్, రామడుగు మారుతి, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ కార్యాలయంలో
## జాతీయ జెండా ఆవిష్కరణ. బాస్



**మంథని( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు జిల్లా కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్బంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జెడ్పీ కార్యాలయంలో జాతీయ జెండాను జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆవిష్కరించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ఆనాడు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని, సాధించుకున్నతెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని ఆయన కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్ర దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ఈ సందర్బంగా తెలిపారు. జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, ప్రజలకు, అభిమానులకు తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు.

## 70 సంవత్సరాల స్వరాష్ట్రకలను నిజం చేసిన సోనియా గాంధీకి పాలాభిషేకం చేసిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తొలుతగా మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి. ర్యాలీ గా అంబెడ్కర్ చౌరస్తా కు చేరుకొని తెలంగాణ సోనియా గాంధీకి పాలాభిషేకం నిర్వహించారు అనంతరం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణా ఏర్పడి పదవ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా మంథని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ సాయుధ పోరాటంలో పాలుపంచుకున్న వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించినా రు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీఅధ్యక్షులు సెగం రాజేష్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## మంథని ఆర్డిఓ కార్యాలయంలో
## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మంథని (ప్రశ్న న్యూస్)** తెలంగాణ పుట్టినరోజును పురస్కరించుకొని మంథని ఆర్డిఓ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది ఆర్డీవో మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల వల్ల తెలంగాణ ఏర్పడిందని ఈ 10 సంవత్సరాల తెలంగాణలో ఎంతో అభివృద్ధి జరిగిందని ప్రభుత్వమిచ్చే సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వి వినియోగించుకోవాలని అన్నారు మంథని ఎమ్మార్వో బండి ప్రకాష్. ఏవో. సూపరిండెంట్ ఆర్ఐ త్రివేణి ఆర్ఐ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంథని వ్యవసాయ మార్కెట్‌లో
## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీలో జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా మంథని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎక్కేటి అనంత రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ మంథని జడ్పీటీసీ తగరం సుమలత ,ఎంపీపీ కొండ శంకర్ మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైపర్సన్ శ్రీరాంబట్ల సంతోషిణి రైతుబంధు అధ్యక్షులు ఆకుల కిరణ్ , పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తుల సత్యనారాయణ, మంథని మున్సిపాల్ కౌన్సిలర్స్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్,, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ చరిత్రను ముందు తరాలకు అందించాలి



**కోయిలకొండ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా ప్రతి సంవత్సరం జూన్ 2న ప్రభుత్వం నిర్వహించే రాష్ట్ర అవతరణ వేడుకలను హైదరాబాదుతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తారని, ఉవ్వెత్తున సాగిన ఉద్యమంలో ఎంతో మంది బలిదానాల ఫలితంగా దేశంలో 29 వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిందని కోయిలకొండ మండల పరిధిలోని సూరారం గ్రామ ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి తెలిపారు. రాష్ట్ర అవతరణ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతు ప్రతి సంవత్సరం జూన్ 2 న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పలు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ బి.రాంమోహన్ మాట్లాడుతు దశాబ్దాల పాటు సాగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం పలితంగా వచ్చిన రాష్ట్రం అమరుల ప్రాణ త్యాగాల ఫలితమేనని, నేటి తరం విద్యార్థులు ఉద్యమ చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్బంలో రాష్ట సాధనలోని కొన్ని ప్రత్యేక సంఘటనలను విద్యార్థులకు వివరిస్తు దశాబ్దాలుగా (1969 నుండి 2014వరకు) వివిధ దశలలో సాగిన తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ఆత్మహత్యలు చేసుకొన్నారని, ప్రత్యేక తెలంగాణ అంశంపై 2010లో శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటై ఆరు ప్రతిపాదనలు చేసిందని తెలిపారు. ఆ ప్రతిపాదనలతో 2013, జూలై 30న ప్రత్యేక తెలంగాణ కొరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేయగా, 2013 అక్టోబర్ 3న కేంద్ర మంత్రిమండలి ఆమోదం లభించగా 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందిందని తెలిపారు. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను ఆదేశిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లు, (తెలంగాణ బిల్లు) ను ప్రవేశపెట్టింది. 2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించగా, 2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ నూతన రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయి పదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ ఉత్సవాలు. 2023 జూన్ 2 నుండి 21 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు అధికంగా పాల్గొన్నారు.



## సంపాదకీయం

### రాజకీయ రంగు పులుముకుంటున్న

# రెజ్లర్ల ఆందోళన

భారత క్రీడా చరిత్రలో రెజ్లింగ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. విశ్వక్రీడా సమరమైన ఒలింపిక్స్‌లో దేశానికి అత్యధిక వ్యక్తిగత పతకాలు తెచ్చిపెట్టింది కూడా కుస్తీ వీరులే. 120 ఏళ్ల ఒలింపిక్స్ చరిత్రలో భారత్ సాధించిన పతకాలు 35. అందులో అత్యధికంగా హాకీలో 12 పతకాలు రాగా.. ఆ తర్వాత రెజ్లర్లే 7 మెడల్స్(2 రజతాలు, 5 కాంస్యాలు) సాధించారు.త్రేతాయుగంలో వాలి, సుగ్రీవుడి నుంచి ద్వాపరయుగంలో భీమార్జునుల వరకు బలనిరూపణకు ఈ క్రీడనే ఉపయోగించారు. ఆధునిక కాలంలో మట్టి నుంచి మ్యాట్ పైకి మారి ఎన్నో హంగులు జోడించుకున్న నాటి మల్లయుద్ధమే నేటి రెజ్లింగ్. అలాంటి రెజ్లింగ్ ఆట ఇప్పుడు ప్రమాదంలో పడింది. విశ్వవేదికపై తమ అద్వితయమైన ప్రదర్శనతో మువ్వెన్నల జెండాను రెపరెపలాడించిన రెజ్లర్లు న్యాయం కోసం రోడ్డెక్కారు. ఎంతో కష్టపడి సాధించిన పతకాలను గంగా నదిలో విసిరేసేందుకు సిద్ధమయ్యారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూఎఫ్ఐ) ప్రెసిడెంట్ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ లైంగికంగా వేధించాడని, అతన్ని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమమే చేస్తున్నారు. ఈ ఏడాది జనవరిలో ప్రారంభమైన ఈ నిరసనలపై స్పందించిన కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్.. భారత స్టార్ బాక్సర్ మేరీకోమ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యులతో ఓ కమిటీ వేసి విచారణకు ఆదేశించారు.ప్రభుత్వానికి తమ నివేదికను అందజేసింది. అయితే ఈ నివేదికలో ఆ కమిటీ ఏ రిపోర్ట్ ఇచ్చిందో బహిర్గతం చేయలేదు. అయితే ఆ కమిటీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై రెజ్లర్లు చేసిన ఆరోపణలకు ఆధారాలు లేవని క్లీన్ చీట్ ఇచ్చినట్లు ప్రముఖ వార్త సంస్థ పీటీఐ పేర్కొంది. దాంతో రెజ్లర్లు మళ్లీ ఆందోళన బాట పట్టారు. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్ట్ చేయాలని, వేల మంది యువ రెజ్లర్లను అతను లైంగికంగా వేధించాడని ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఏడుగురు బాధితులతో రిటర్న్ కంప్లయింట్ కూడా ఇప్పించారు. ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించడంతో సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కోర్టు పోలీసులకు మొట్టికాయలు వేయడంతో కేసు నమోదు చేశారు. బాధితుల్లో మైనర్ బాలిక ఉండటంతో బ్రిజ్‌భూషణ్ చరణ్ సింగ్‌పై పోక్సో కేసు కూడా పెట్టారు. విచారణను బ్రిజ్ భూషణ్ ప్రభావితం చేసే అవకాశం ఉందని, అతన్ని వెంటనే అరెస్ట్ చేయాలని రెజ్లర్లు డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు బ్రిజ్ భూషణ్ మాత్రం తనపై రెజ్లర్లు చేసిన ఆరోపణలను రుజువు చేస్తే ఉరి వేసుకుంటానని ప్రకటించారు. డబ్ల్యూఎఫ్ఐలో తీసుకొచ్చిన మార్పులతోనే రెజ్లర్లు ఆందోళన చేస్తున్నారని, వారి వెనుక ఓ బడా పారిశ్రామిక వేత్త ఉన్నారని ఆరోపించారు. అతని మద్దతుదారులు కూడా రెజ్లర్లనే తప్పుబడుతున్నారు.2021లో డబ్ల్యూఎఫ్ఐ తమ పాలసీలో మార్పులు చేసింది. ఒలింపిక్ కోటా విజేతలు కూడా ట్రయల్స్‌లో పాల్గొనాలని, దేశవాళీ పోటీల్లో పాల్గొనడంతో పాటు ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని, ఓ రాష్ట్రం నుంచి ఒక్క టీమ్ మాత్రమే పోటీల్లో పాల్గొనాలనే నిబంధనను తీసుకొచ్చింది. ఇది హర్యానా రెజ్లింగ్ ఫెడరేషన్‌కు నచ్చలేదు. దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న స్టార్ రెజ్లర్లలో సింహ భాగం హర్యానాదే.ఈ క్రమంలోనే డబ్ల్యూఎఫ్ఐ ప్రెసిడెంట్ పదవి నుంచి బ్రిజ్ భూషణ్‌ను తప్పించి తమకు అనుకూలమైన విధానలు చేసుకోవాలనే రెజ్లర్లు ఆందోళన చేస్తున్నారని అతని మద్దతుదారులు వాదిస్తున్నారు. టోక్యో ఒలింపిక్స్‌లో ఐఓఏ స్పాన్సర్ షర్ట్ కాకుండా నైకీ షర్ట్‌తో బరిలోకి దిగడంపై వినేశ్ ఫోగట్‌ను వివరణ కోరడంతోనే ఆమె బ్రిజ్ భూషణ్ సింగ్‌పై కక్ష్య పెంచుకుందని, ఉద్దేశ పూర్వకంగానే ప్రధాని నరేంద్ర మోదీని గద్దె దింపేందుకు ఈ నిరసనలు చేస్తున్నారని రెజర్లకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. బ్రిజ్‌భూషణ్ మద్దతుదారులు చెప్పినట్లు డబ్ల్యూఎఫ్ఐ నిబంధనలు నచ్చకపోతే రెజ్లర్లు అప్పుడే రోడ్డెక్కేవారు కదా? రెండేళ్లు ఎందుకు ఆగారని, దేశవాళీ ట్రయల్స్ ఆడి టోక్యో ఒలింపిక్స్‌లో ఎలా బరిలోకి దిగుతారని రెజర్ల మద్దతుదారులు ఎదురు ప్రశ్నిస్తున్నారు. 2011 నుంచి డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడిగా కొనసాగుతున్న బ్రిజ్ భూషణ్‌ను తొలిగించాలనే డిమాండ్ 2016 నుంచే మొదలైంది. కాకపోతే అతను తన పలుకుబడితో ఈ పదవిలో కొనసాగారు.బ్రిజ్ భూషణ్ సింగ్ చాలా పవర్ ఫుల్ వ్యక్తని, అతనికి భయపడే ఇన్నాళ్లు బయటకు రాలేదని రెజ్లర్లు అంటున్నారు. చాలా మంది యువ రెజ్లర్లు తమకు ఫోన్ చేసి బ్రిజ్ భూషణ్ సింగ్ వేధింపులు తెలియజేశారని, రెజ్లింగ్ క్రీడ భవిష్యత్తు కోసం తాము పోరాటం చేస్తున్నామని స్టార్ రెజ్లర్లు అంటున్నారు. ఇక నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా రెజర్లు నినాదాలు చేస్తున్నారనే ప్రచారం కూడా బ్రిజ్‌భూషణ్ మద్దతుదారులు బలంగా వినిపిస్తున్నారు. అయితే ఎక్కడా కూడా రెజ్లర్లు మోదీకి వ్యతిరేకంగా మాట్లాడలేదు. తమ గోడును వినాలని మాత్రమే విజ్ఞప్తి చేశారు.రాజకీయ ఉద్దేశం లేదని పదే పదే చెబుతున్నారు. ఆరంభంలో తమకు మద్దతుగా నిలవడానికి వచ్చిన బృందా కారత్‌ను కూడా వెనక్కి పంపారు. బ్రిజ్‌భూషణ్ సింగ్‌ను కాపాడే ప్రయత్నం చేస్తుండటంతోనే రెజ్లర్లు తప్పని పరిస్థితుల్లో ఇతర పార్టీల మద్దతు కోరుతున్నారు. ఏది ఏమైనా రాజకీయ రంగు పులుముకున్న ఈ వివాదం దేశంలో హాట్‌టాపిక్‌గా మారింది.

# వ్యాన్, బస్సు ఢీ..

### పలువురికి గాయాలు, ఆరు గొర్రెలు మృతి

**నెల్లూరు** జాతీయ రహదారిపై వ్యాన్ , ట్రావెల్స్ బస్సు ఢీకొన్నఘటనలో పలువురికి గాయాలు అయ్యాయి. ఆరు గొర్రెలు మృతి చెందాయి. శుక్రవారం తెల్లవారుజామున 04:00 గంటల సమయంలో కొడవలూరు మండలము నాయుడుపాలెం సమీపంలో జాతీయ రహదారి పైన కావలి నుండి నెల్లూరు వైపు వెళుతున్న రొయ్యలు వ్యాన్ వెళుతూ ఉండగా కొన్ని గొర్రెలు రోడ్డుకు అడ్డం వచ్చాయి. వాటిని తప్పించే క్రమంలో వ్యాన్ డ్రైవర్ వాహానాన్ని స్లో చేసాడు. అదే సమయం లో వెనుక నుండి వేగంగా వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వ్యానును ఢీ కొట్టింది. ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న వారిలో సుమారు 15 మందికి గాయాలయ్యాయి. ఆరు గొర్రెలు కూడా చనిపోయినట్టు కొడవలూరు పోలీసులు వెల్లడించారు. క్షతగాత్రులను నెల్లూరు లోని ఆసుపత్రికి తరలించి ఈ ఘటన పై విచారణ చేపట్టారు

### మండలిలో జాతీయ జెండాను

# ఆవిష్కరించిన ఛైర్మన్ గుత్తా

హైదరాబాద్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ శాసన మండలి ప్రాంగణంలో తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, బోగరపు దయనంద్ ,దండే విట్టల్ ,నవీన్ కుమార్ ,రఘోత్తము రెడ్డి, తెలంగాణ లెజిస్లేచర్ సెక్రెటరీ డా' నరసింహ చార్యులు, బి ఆర్ యస్ ఎల్పీ కార్యదర్శి రమేష్ రెడ్డి, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు....

# నాని ప్లాన్ ఏంటీ

**విజయవాడ :** టీడీపీ విజయవాడ ఎంపీ కేశినేని నాని చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. మొన్న వైసీపీ నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, ఇప్పుడు మైలవరం వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తో కలిసి ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఆయన. ఆయన చర్యలను టీడీపీ హైకమాండ్ తీవ్రంగా పరిగణిస్తోంది. వైసీపీ ఎంపీ అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ కేశినేని నాని మంచి వ్యక్తి అని, ఆయన వైసీపీలోకి వస్తానంటే ఆహ్వానిస్తానంటూ చేసిన వ్యాఖ్యలు కూడా విజయవాడ రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యాయి.

విజయవాడ పార్లమెంట్ నుంచి టీడీపీ తరపున 2014, 2019 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు గెలుపొందిన ఎంపీ కేశినేని నాని ఎంపీగా టీడీపీ ఏ పిట్టల దొరకు టిక్కెట్ ఇచ్చినా తనకు అభ్యంతరం లేదని, తాను ఇండిపెండెంట్ గా పోటీ చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ప్రజలు తనను మరోసారి కోరుకుంటే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. తన వ్యాఖ్యలను పార్టీ ఎలా తీసుకున్నా తనకు అభ్యంతరం లేదన్నారు. అభివృద్ధి విషయంలో తనకు పార్టీలతో సంబంధం లేదని, ఎవరితోనైనా కలిసి పని చేస్తానన్నారు. తన మనస్తత్వానికి సరిపోతుందనుకుంటే ఏ పార్టీ అయినా ఇబ్బంది లేదన్నారు. ఇటీవల నందిగామ నియోజకవర్గంలో ఎంపీ నిధులతో చేపట్టిన పనులు ప్రారంభోత్సవానికి వెళ్లిన కేశినేని నాని. వైసీపీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావును ప్రశంసలతో ముంచెత్తారు. మొండితోక బ్రదర్స్ మంచి వ్యక్తులని చెప్పుకొచ్చారు.

బుదవారం మైలవరంలో వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆహ్వానం మేరకు ఓ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి, రాజకీయాలు వేర్వేరని చెప్పుకొచ్చారు. ప్రజలు కోరుకుంటే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధమేనన్నారు. తన మనస్తత్వానికి సరిపోతే ఏ పార్టీ అయినా ఓకే అని, తన మాటలను పార్టీ ఎలా తీసుకున్నా భయం లేదన్నారు. కేశినేని నాని పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఇప్పటికే టీడీపీ హైకమాండ్ కు పలు ఫిర్యాదులు వెళ్లాయి. టీడీపీ హైకమాండ్ కూడా కేశినేని నాని వ్యాఖ్యలను నిశితంగా పరిశీలిస్తోంది. కేశినేని నాని టీడీపీ లైన్ దాటి మాట్లాడుతున్నారని, హైకమాండ్ ను కూడా లెక్కచేయని ధోరణిలో వ్యవహరిస్తున్నారని టీడీపీ సీనియర్ నాయకులు అంటున్నారు. రాబోయే రోజుల్లో నాని ఏమి చేయబోతున్నారో అనే సస్పెన్స్ మాత్రం అందరినీ వెంటాడుతూ ఉంది.

# నల్లారికి కమలం పగ్గాలు

హైదరాబాద్ : ఉమ్మడి ఏపీ చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి.. తండ్రి నుంచి వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చారు. మూడున్నర దశాబ్దాల పాటు కాంగ్రెస్ లో కీలక పదవులు అనుభవించారు. రాష్ట్ర విభజనకు ముందు ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కూడా పని చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా విభజనను తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన అధిష్ఠానాన్ని ధిక్కరించి కాంగ్రెస్ ను వీడి సమైక్యాంధ్ర పార్టీని స్థాపించారు. 2014లో ఆ పార్టీ తరఫున అభ్యర్థులను నిలిపారు. సీన్ కట్ చేస్తే సమైక్యాంధ్ర పార్టీ 2014 ఎన్నికలలో చిత్తుగా ఓడిపోయింది. పార్టీ అధినేత కిరణ్ కుమార్ రెడ్డి సహా ఆ పార్టీ తరఫున పోటీ చేసిన ఎవరికీ కనీసం డిపాజిట్ కూడా రాలేదు. దీంతో అప్పటి నుంచి ఆయన నాలుగేళ్లపాటు రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అయితే కాంగ్రెస్ పిలుపుతో ఆయన మళ్లీ సొంత గూటికి చేరారు. అయినా కూడా మౌనం వీడలేదు. ఇక అయన రాజకీయాలకు దూరమైనట్లేనని అంతా అనుకుంటున్న సమయంలో ఆయన మరోసారి కాంగ్రెస్ కు రాజీనామా చేసి కమలం గూటికి చేరారు. ఆయన బీజేపీ తరఫున కర్నాటకలో ప్రచారం కూడా చేశారు.అయితే కర్నాటక ఎన్నికలలో బీజేపీ పరాజయం పాలైంది. మళ్లీ షరామూమూలే. కిరణ్ కుమార్ రెడ్డి మరోసారి మౌనముద్ర వహించి అమెరికా పర్యటనకు వెళ్లారు. అది వ్యక్తిగత పర్యటన అంటూ ఆయన త్వరలోనూ తిరిగి వచ్చి బీజేపీలో చురుకుగా వ్యవహరిస్తానని కిరణ్ కుమార్ రెడ్డి అక్కడ నుంచే ఓ ప్రకటన విడుదల చేశారు.

అంతే తప్ప రాష్ట్రంలో రాజకీయ పరిస్థితుల గురించి కానీ, ఏపీలో అధికారంలో ఉన్న జగన్ సర్కార్ తీరుపై కానీ, విపక్ష తెలుగుదేశం కార్యక్రమాల గురించి కానీ ఎక్కడా మాట్లాడిన దాఖలాలు లేవు. అయితే ఏపీలో బీజేపీని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని చెబుతున్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు కలవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.సీనియర్ నాయకుడైన కిరణ్ కుమార్ రెడ్డి నుంచి సూచనలూ, సలహాలూ స్వీకరించేందుకే కలిసినట్లు సోము వీర్రాజు చెప్పుకున్నారు. అదలా ఉంచితే.. ఏపీలో బలోపేతం అయ్యేందుకు బీజేపీ గత కొంత కాలంగా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో కాపు సామాజిక వర్గాన్ని ఆకట్టుకునేందుకు రాష్ట్ర పార్టీ పగ్గాలను తొలుత కన్నా లక్ష్మీనారాయణకు, ఆయన తరువాత సోము వీర్రాజుకు అప్పగించినా ఎటువంటి ఫలితం లేకుండా పోయింది.

దీంతో సోము స్థానంలో మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి పార్టీ పగ్గాలు అప్పగించాలని బీజేపీ అగ్రనాయకత్వం భావిస్తున్నట్లుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవలి కాలంలో బీజేపీ రాష్ట్ర నాయకులే కాకుండా పార్టీ జాతీయ స్థాయి నాయకులు కూడా జగన్ సర్కార్ పై విమర్శల దాడి పెంచడం, ఎక్కడికక్కడ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ లు విడుదల చేయడం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో నల్లారికి పార్టీ పగ్గాలు అప్పగిస్తే రాష్ట్రంలో వైసీపీకి అండగా ఉన్న రెడ్డి సామాజిక వర్గం ఓట్లు చీల్చే అవకాశం ఉంటుందన్నది బీజేపీ వ్యూహంగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# భారత్ , చైనా మధ్య చర్చలు

## బోర్డర్ సమస్య పరిష్కారం

**న్యూఢిల్లీ :** దాదాపు రెండేళ్లుగా భారత్–చైనా సరిహద్దు వివాదం కొనసాగుతూనే ఉంది. గల్వాన్ ఘటనతో మొదలైన ఉద్రిక్తతలు ఇప్పటికీ అదుపులోకి రాలేదు. ఇటీవలే తవాంగ్‌లోనూ ఇరు దేశాల సైనికులు ఘర్షణకు దిగారు. పదేపదే చైనా కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. ఓ వైపు ఇలా ఘర్షణ పడుతూనే...భారత్‌తో చర్చలు కొనసాగిస్తోంది చైనా. ఇప్పటికే దాదాపు 18 సార్లు కమాండర్ స్థాయి చర్చలు జరిగాయి. క్రమక్రమంగా బలగాలను ఉపసంహరించుకున్నాయి భారత్, చైనా. కానీ...మధ్యలో మళ్లీ చైనా కవ్వించడం వల్ల భారత్ కూడా పెద్ద ఎత్తున సైన్యాన్ని మొహరించింది. అత్యాధునిక ఆయుధాలనూ సిద్ధం చేసుకుంది. ఎప్పుడు చైనా యుద్ధానికి దిగినా వెంటనే దీటైన బదులిచ్చేందుకు రెడీ అయిపోయింది. అయితే...యుద్ధం వరకూ పరిస్థితులు వెళ్లకుండా చర్చలతోనే వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని భావిస్తోంది భారత్. అందుకే మరోసారి ఆ దేశంతో చర్చలకు సిద్ధమైంది. సరిహద్దు వద్ద బలగాల ఉపసంహరణపై రెండు దేశాల మధ్య దౌత్య సమావేశం జరగనుంది. ఇదే విషయాన్ని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. సరిహద్దు ఒప్పందాలకు కట్టుబడి అక్కడ ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పేలా ప్రయత్నిస్తున్నట్టు స్పష్టం చేసింది. ద్వైపాక్షిక సంబంధాలనూ దారికి తీసుకురావాలని భావిస్తోంది. అందుకే వీలైనంత త్వరగా ఈ కీలక భేటీకి ముహూర్తం పెట్టనున్నారు. "ఇరు దేశాలూ సరిహద్దు వద్ద ఎలాంటి పరిస్థితులున్నాయో పరిశీలించాయి. వీలైనంత త్వరగా బలగాలను ఉపసంహరించుకోవాలని కోరుకుంటున్నాం. ఈ విషయంలో బహిరంగంగానే మా డిమాండ్‌లు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇక్కడ శాంతియుత వాతావరణం నెలకొంటే కానీ ద్వైపాక్షిక సంబంధాలు బలపడవు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు 19వ సారి సమావేశమవుతున్నాం. సీనియర్ కమాండర్‌లు ఇందులో పాల్గొంటారు "అరుణాల్ ప్రదేశ్ విషయంలో చైనా మొండి వాదన మానడం లేదు. పైగా పేర్లు మారుస్తామంటూ సంచలన ప్రకటన చేసింది. ఈ వివాదం ముదురుతున్న క్రమంలోనే కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటించారు. దీనిపై చైనా తీవ్రంగా స్పందించింది. ఈ పర్యటనపై అభ్యంతరం వ్యక్తం చేసింది. తమ భూభాగంలో అమిత్‌షా పర్యటించి నిబంధనలు ఉల్లంఘించారని మండి పడింది. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ దీనిపై ఓ నోట్ విడుదల చేసింది. ఈ మధ్యే చైనా అరుణాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల పేర్లు మార్చింది. అవన్నీ చైనాలో భాగమే అని తేల్చి చెప్పింది. "జంగ్నన్ (జిజీనిణనిజీని) మాదే" అంటూ అరుణాచల్‌కు కొత్త పేరు పెట్టింది. చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ అమిత్‌షా పర్యటనపై అసహనం వ్యక్తం చేశారు. అమిత్‌షా ఈ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు.ఎవరూ సరిహద్దు వైపు చూసే సాహసం కూడా చేయలేరని తేల్చి చెప్పారు. మా సరిహద్దుపై కన్నెత్తి చూసే సాహసం కూడా చేయలేరు. గుండు సూది మందం ప్రాంతాన్ని కూడా ఆక్రమించలేరు. ఎవరైనా భారత్‌లోకి చొచ్చుకొచ్చే రోజులు పోయాయి. ఆర్మీ పగలనకా, రాత్రనకా కాపలా కాస్తోంది కాబట్టే ఇవాళ భారత దేశ ప్రజలు ప్రశాంతంగా నిద్రపోగలుగుతున్నారు."

# ఇండియాలో టాప్ టెన్ బ్రాండ్స్

**ముంబై :** ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ భారతదేశంలోనే అత్యంత విలువైన బ్రాండ్‌గా నిలిచింది. బ్రాండ్ కన్సల్టెన్సీ కంపెనీ ఇంటర్‌బ్రాండ్ ఈ రిపోర్ట్‌ను రిలీజ్ చేసింది. భారతదేశంలోని అత్యంత విలువైన బ్రాండ్‌లతో టాప్–50 లిస్ట్‌ను ప్రకటించింది. ఈ సంవత్సరం ఎడిషన్‌లోని మొత్తం కంపెనీల విలువ రూ. 8,31,005 కోట్లు (వి100 బిలియన్లు). గత దశాబ్ద కాలంలో ఈ విలువ ఏకంగా 167% పెరిగింది. లిస్ట్ మొత్తం విలువ వి100 బిలియన్ మార్కును దాటడం ఇదే తొలిసారి.ఇంటర్‌బ్రాండ్ రిపోర్ట్ ప్రకారం,

ఫస్ట్ ర్యాంక్‌లో ఉన్న టీసీఎస్ బ్రాండ్ వాల్యూ రూ. 1,09,576 కోట్లు.

సెకండ్ ర్యాంక్‌లో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ బ్రాండ్ విలువ రూ. 65,320 కోట్లు.

మూడో స్థానంలో ఉన్న ఇన్ఫోసిస్ బ్రాండ్ వాల్యూ రూ. 53,324 కోట్లు.

4. హెడిఎఫ్సీ బ్యాంక్ – రూ. 50,291 కోట్లు.
5. జియో – రూ. 49.027 కోట్లు.6. ఎయిర్‌టెల్ – రూ. 46,553 కోట్లు
7. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఒఎఅ) – రూ. 33,792 కోట్లు
8. మహీంద్ర ఒ మహీంద్ర – రూ. 31,136 కోట్లు
9. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ూఃఏ) – రూ. 30.055 కోట్లు
10. ఐసిఐసిఐ బ్యాంక్ – రూ. 25,915 కోట్లు

టాప్–10 బ్రాండ్‌ల మొత్తం విలువలో మొదటి మూడు బ్రాండ్‌ల వాటానే 46% (దాదాపు సగం వాటా). టాప్–5 బ్రాండ్‌ల మొత్తం వాల్యూ, పట్టిక మొత్తం విలువలో 40%కు సమానం. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే, గత దశాబ్దంలో కాలంలో తొలిసారిగా మూడు టెక్నాలజీ బ్రాండ్‌లు టాప్–5లో చోటు సంపాదించాయి.టాప్ టెన్ బ్రాండ్‌ల మొత్తం వాల్యూ రూ. 4,94,992 కోట్లు. లిస్ట్ మిగిలిన 40 కంపెనీల బ్రాండ్‌ల విలువ రూ. 3,36,013 కోట్లు. అంటే, ఈ 40 కంపెనీల బ్రాండ్ విలువ కన్నా టాప్–10 కంపెనీల బ్రాండ్ వాల్యూ ఎక్కువ."టాప్–10 బ్రాండ్‌ల అసాధారణ పనితీరు వాటి స్ట్రాటెజిక్ ఫోకస్, సమర్థతను స్పష్టంగా చెబుతోంది. హోమ్ బిల్డింగ్ ఒ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టెక్నాలజీ రంగాల్లో చెప్పుకోదగ్గ పెరుగుదల కనిపించిందన్నారు. 2014 నుంచి ఏడు కొత్త బ్రాండ్‌లు ఈ లిస్ట్‌లోకి వచ్చాయి" – ఇంటర్‌బ్రాండ్ ఇండియా ఒ దక్షిణాసియా సీఈవో ఆశిష్ మిశ్రాపదేళ్లుగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో... ఎఫ్ఎంసీజీ సెక్టార్ 25% సీఏజీఆర్ వృద్ధితో టాప్‌లో ఉంది. ఆ తర్వాత గృహ నిర్మాణం ఒ మౌలిక సదుపాయాలు 17% సీఏజీఆర్తో, టెక్నాలజీ సెక్టార్ 14% సీఏజీఆర్ వద్ద వృద్ధి చెందాయి.హోమ్ బిల్డింగ్ ఒ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగం రూ. 6,900 కోట్ల నుంచి రూ. 34,400 కోట్లకు ఎగబాకింది. టెక్నాలజీ సెక్టార్ రూ. 69,300 కోట్ల నుంచి రూ. 2.5 లక్షల కోట్లకు విస్తరించింది."వి100 బిలియన్ డాలర్ల మార్కును అధిగమించడం అద్భుతమైన ఫీట్. ప్రపంచ స్థాయిలో ఇండియన్ బ్రాండ్‌ల బలం, సామర్థ్యానికి ఇది నిదర్శనం" – ఇంటర్‌బ్రాండ్ గ్లోబల్ సీఈవో గొంజలో బ్రూజోటాప్–50 లిస్ట్‌లో ఫైనాన్షియల్ సర్వీసెస్ సెక్టార్ నుంచి 9 సంస్థలు చోటు దక్కించుకున్నాయి. హోమ్ బిల్డింగ్ ఒ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెక్టార్ నుంచి 7 కంపెనీలు ఉన్నాయి.

# ఆదాయంలో సౌత్ సెంట్రల్ రైల్వే టాప్

**హైదరాబాద్ :** దక్షిణ మధ్య రైల్వే 2023 మే నెలకుగాను ప్రయాణికులు, సరుకు రవాణా విభాగంలో వసూళ్లలో సరికొత్త రికార్డు సృష్టించింది. జోన్ మొదటి సారిగా నెలవారీ ప్రయాణీకుల ఆదాయంలో రూ. 500 కోట్ల మార్కును అధిగమించింది. ప్రయాణికుల ఆదాయం మే నెలలో రూ. 513.41 కోట్లు ఆర్జించింది. ఏప్రిల్ నెలలలో రూ. 467.82 కోట్లు రాబట్టింది. ఇక సరకుల రవాణా విషయంలోనూ మునుపెన్నడూ లేని విధంగా లాభాలు ఆర్జించింది. మే నెలలో 12.517 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేపట్టడం జరిగింది.ఇక దక్షిణ మధ్య రైల్వే 2023 మే నెలలో 26.11 మిలియన్ల మంది ప్రయాణీకులను గమ్య స్థానాలకు చేరవేసింది. గత 2022 మే నెలలో 21.12 మిలియన్ల ప్రయాణికులతో పోలిస్తే 24% వృద్ధిని సాధించింది. సాధారణ రైళ్లు కాకుండా వేసవి కాలంలో అదనపు రద్దీ అవసరాలను తీర్చడానికి మే నెలలో జోన్ 538 ట్రిప్పుల ప్రత్యేక రైళ్లను నడిపింది. ఇది అదనంగా 4.65 లక్షల మంది ప్రయాణీకులను రవాణా చేయడం ద్వారా రూ. 36.52 కోట్ల ఆదాయం సంపాదించింది. సరుకు రవాణా విభాగంలో మే 2023లో 12.517 ఎమ్‌టిలు సరుకును రవాణా చేసింది, ఇది ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా ఒక నెలలో సాధించిన అత్యుత్తమ సరుకు రవాణా లోడింగ్. గత సంవత్సరం నమోదైన సంబంధిత లోడింగ్ కంటే ఇది దాదాపు 7% ఎక్కువ.అదే సమయంలో, సరుకు రవాణా ఆదాయం ఈ ఏడాదిలో 14% వృద్ధి చెంది రూ. మే, 2023లో రూ .1213.36 కోట్లు నమోదు చేసింది. గత ఏడాది మే, 2022 లో 1065.15 కోట్లు నమోదు చేసింది. దక్షిణ మధ్య రైల్వే మొత్తం సరుకు రవాణాలో సిమెంట్ (3.106 ఎమ్ టిలు), ఆహార ధాన్యాలు (0.444 ఎమ్ టిలు), ఎరువులు (0.740 ఎమ్ టిలు), ఇనుప ఖనిజం (0.363 ఎమ్ టిలు), కంటైనర్లు (0.211 ఎమ్ టిలు) ప్రథమ స్థానంలో నిలిచాయి. దక్షిణ మధ్య సాధించిన ఈ విజయం పట్ల జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ సంతోషం వ్యక్తం చేశారు. ఆపరేటింగ్,వ కమర్షియల్ టీంలను అభినందించారు. జోన్లో ప్రతి నెల ఉత్తమ పనితీరు నమోదవుతున్న తీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్‌లో వర్గపోరు

**కరీంనగర్ :** హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లో వర్గపోరు నడుస్తోంది. అవినీతి ఆరోపణలపై ఈటలను మంత్రి పదవి నుంచి తొలగించడంతో ఎమ్మెల్యే సభ్యత్వానికి రాజీనామా చేయడం అందరికీ తెలిసిందే. అయితే అనంతరం నిర్వహించిన ఉప ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసి ఈటల గెలిచిన విషయం విధితమే. అయితే ప్రస్తుతం కమలాపూర్ మండలంలో పార్టీ కార్యకర్తల మధ్య సఖ్యత లేక విభేదాలు తలెత్తుతున్నాయి. పార్టీ నేతల మధ్య వర్గపోరు ఇలాగే కొనసాగితే రాబోయే ఎన్నికల్లో గెలవడం సాధ్యమేనా? అంటూ సొంత పార్టీ నాయకులే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి సమక్షంలోనే కార్యకర్తలు ఒకరినొకరు దూషించుకున్నారు. ఆయన ఎంత చెప్పినా వినకుండా కుర్చీలు విసురుకున్నారు. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేయడం ఆశ్చర్యపరిచింది. అంతేకాక ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు పాతవారిపై అజమాయిషి చలాయిస్తున్నారనే పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తమను గుర్తించడం లేదని ఎవరికీ చెప్పుకోవాలో తెలియక కిందిస్థాయి నాయకులు మదనపడుతున్నారు.ఇటీవల హుజూరాబాద్ ఉప ఎన్నికల ఎమ్మెల్యే అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి పనిచేసిన పార్టీ నాయకులు ఒక వర్గంగా, ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లో చేరిన పాడి కౌశిక్ రెడ్డి వర్గం నాయకుల మధ్య వర్గపోరు నడుస్తోంది. ప్రస్తుతం హుజూరాబాద్ నియోజకవర్గ పూర్తి బాధ్యతలు కౌశిక్ రెడ్డికి అప్పగించగా నియోజకవర్గంలో పర్యటిస్తూ అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఇటీవల పార్టీలో కొంతమంది నేతలు పార్టీ కోసం మనస్ఫూర్తిగా పనిచేయడం లేదంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈటల గెలిచినప్పుడు కూడా కొంతమంది ముఖ్యనాయకులు ఆయనకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. అయితే కొందరు ఒక పార్టీ జెండా పట్టుకుని ఇంకో పార్టీ కోసం పనిచేస్తూ సొంత పనిచేస్తున్నామంటూ చెప్పుకుంటూ పార్టీలో కొనసాగుతున్నారని ఒకరికొకరు ఆరోపణలు చేసుకుంటుండడంతో గొడవలు తారాస్థాయికి చేరాయనే పలువురు చర్చించుకుంటున్నారు.

విశ్లేషణలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే వాటితో పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు: ఎడిటర్

## జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధును ఘనంగా సన్మానించిన వేల్పుల గట్టయ్య



మంథని( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలో జూన్ 2 న తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ను ఏఎంసీ డైరెక్టర్.తెలంగాణ ఉద్యమ నాయకుడు.వేల్పుల గట్టయ్య సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు జెడ్పిటిసి తగరం సుమలత మున్సిపల్ కౌన్సిలర్లు వీకే రవి శ్రీపతి బానయ్య పాపారావు తదితరులు పాల్గొన్నారు

# ఈసారి వనమాకు 30 వేల మెజారిటీ పక్కా

**: బొమ్మిడి శ్రీకాంత్**

**బీఆర్ఎస్ సంక్షేమ పథకాలే శ్రీరామ రక్ష**

**తెలంగాణ దశాబ్ది సంబరాల్లో భాగంగా**

**భారీ బైక్ ర్యాలీ**





కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేసి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పించచిన అనంతరం బస్టాండ్ ఆటో అడ్డా వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా చుంచుపల్లి మండల బిఆర్ఎస్ మండల కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతు గతంలోని కాంగ్రెస్, టీడీపీ పాలన కన్నా తెలంగాణ ప్రభుత్వం ఈ 9 ఏండ్లలో చేసిన అభివృద్ధి తేడాను గమనించాలని, తెలంగాణలోని ప్రతి పల్లె, తండా, గూడెం అభివృద్ధి, సంక్షేమంలో ముందుకెళ్తున్నాయన్నారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన 46 అవార్డుల్లో 13 ఆవార్డులను తెలంగాణ ప్రభుత్వమే దక్కించుకున్నదని గుర్తుచేశారు. తెలంగాణ అభివృద్ధి చెందిందనడానికి ఈ అవార్డులే ఉదాహరణ అని అన్నారు. సీఎం కేసీఆర్ ఏది చేసినా ఎంతో ఆలోచించి అమలు చేస్తారన్నారు. 9 ఏండ్లలోనే తెలంగాణ రాష్ట్రం ఇంత అభివృద్ధి సాధిస్తే తెలంగాణ రాక ముందు 70 ఏండ్ల కాలం ఎందుకు వెనుక బడ్డామని ప్రశ్నించారు. కేంద్రానికి ప్రత్యామ్నాయంగా బీఆర్ఎస్ పురుడు పోసుకున్నదని సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలో పెను మార్పులు సంభావిస్తారని ధీమా వ్యక్తంచేశారు. కేసీఆర్ ప్రణాళికలు ఎవరికీ అంతుపట్టవన్నారు. దేశ ప్రజలు కూడా కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని వివరించారు. నిరంతర విద్యుత్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబీమా, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశవ్యాప్తంగా అందించాలని సూచించారు. తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా అమలు చేయడానికి ఎందుకు సాధ్యమవడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముచ్చటగా మూడోసారి తెలంగాణలో గులాబీ జెండా ఎగురుతుందని జోస్యం చెప్పారు. కొత్తగూడెంలో ఈసారి 30 వేల మెజార్టీతో గెలుస్తామని, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు ను, బీఆర్ఎస్ పార్టీని నియోజకవర్గ ప్రజలు నెత్తిన పెట్టుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వనమా నియోజకవర్గంలోని కార్యకర్తలను కడుపులో పెట్టుకొని ఎవరికి ఆపద వచ్చినా అండగా ఉంటున్నారని శ్రీకాంత్ అన్నారు. కార్యకర్తలు మరింత పట్టుదల, సమన్వయంతో పనిచేసి ఎమ్మెల్యే వనమా నాయకత్వాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్ రావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్ పోతే సంబదిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయండి

**: ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ శేఖర్**

**3 నెలల క్రితం పోయిన ఫోన్ ను అప్పగించిన ఎస్ ఐ**



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) దొంగతననికి లేదా పోయిన మొబైల్ ని తిరిగి పొందడానికి సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రేషన్ అప్లికేషన్ ఎంతో దోహదపడుతుందని ఎస్ ఐ తెలిపారు. ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో అత్యాధునిక టెక్నాలజీ సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోయినటువంటి ఫోన్ మేదంశెట్టి మల్లికార్జున్ కు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై శేఖర్ మాట్లాడుతూ దొంగతననికి లేదా ఫోన్ లను వెతికి పెట్టడానికి కొత్తగా ప్రవేశ పెట్టిన ఈ సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రేషన్ అప్లికేషన్) అనే అప్లికేషన్ ద్వారా ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరికి గురైనా అట్టి ఫోన్ లను వెతికి పట్టుకోవడానికి ఎంతో చేయూతనిస్తుందని అన్నారు. మొబైల్ ఫోన్ పోతే సంబదిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని సూచించారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎంఈఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుందని అన్నారు. మేధంశెట్టి మల్లికార్జున్ ఫోను అందించినందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశాడు.

# ఘనంగా దశాబ్ది ఉత్సవాలు





నాంపల్లి (ప్రశ్న న్యూస్) స్వరాష్ట్ర ఆకాంక్ష సిద్దించి తోమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా లకిడికాపుల్ లోని తెలంగాణ రాష్ట విజిలెన్స్, ఎన్ పోర్స్ మెంట్ ప్రదాన కార్యాలయంలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంలో ఇంచార్జ్ డైరెక్టర్ అన్నపూర్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు.తెలంగాణ సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా, తెలంగాణ ఘనకీర్తి దశ దిశలా చాటేలా పండుగ వాతావరణంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి రాష్ట్ర రాజధాని హైదరాబాదు వరకు ఈ ఉత్సవాలు ఘనంగా అత్యంత కోలాహంగా జరుపుకుంటున్నారని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ విభాగం జాయింట్ సెక్రెటరీ యస్. సుమలత మాట్లాడుతు ప్రత్యేక రాష్ట్ర సాధణలో ఎంతో మంది ప్రాణ త్యాగాల ఫలితమే తెలంగాణ ఆవిర్భావానికి నాంధని అన్నారు. సుదీర్గ పోరాటాల ఫలితంగా స్వరాష్ట్రం సిద్దించాక అభివృద్ధి ఫథంలో తన ముద్రను చాటుకుంటు పరుగులు పెడుతు ముందుకు సాగడం దేశానికే ఆదర్శమని అన్నారు.రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయి పదవ సంవత్సరంలోకి అడుగిడుతున్న చారిత్రకత్మక సందర్భంలో ఉద్యోగులకు, కార్మికులకు కర్షకులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన ఈ ఉత్సవాలు నేటి నుండి (2 జూన్ 2023) 21 రోజులపాటు ఆటపాటలు, కవి సమ్మేళనాలు, అష్టావధానాలు, సంగీత విభావరి, సినిమా, జానపద కళాకారులతో ప్రదర్శనలు, సంగీత, నృత్యం, జానపద, సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించ బడుతాయని, ఒక్కో రోజు ఒక్కో రంగంలో సాధించిన అభివృద్ధిని కళ్లకు కట్టేలా ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రణాళికలను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో బోయిన్పల్లి మార్కెట్ చైర్ పర్సన్ హారిక



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులే అని శ్రీ శ్రీ కవిత్వం గురించి అందరికీ తెలిసిందే తెలంగాణ ఉద్యమం గడ్డ, అభివృద్ధి కి అడ్డని అంటున్నారు బోయిన్పల్లి మార్కెట్ యార్డు చైర్ పర్సన్ రాగిరి హారిక దేశంలో ఏ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను బిఆరెఎస్ పార్టీ అధ్యక్షుడు సిఎం కేసిఆర్.ప్రవేశ పెట్టిన విషయం విదితమే.ముఖ్యంగా రాష్ట్రం వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వీరుడు సిఎం కేసిఆర్.రాష్ట్రంలో పారుతున్న సంక్షేమ పథకాలు అద్భుతంగా ఉన్నాయని ప్రజలు సిఎం ధన్యవాదాలు తెలుపుతున్నారు.మా బిఆరెఎస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని మరో సారి గుర్తు చేశారు మార్కెట్ చైర్ పర్సన్ రాగిరి హారిక.అలాగే యార్డులో రైతులకు ,కమీషన్ ఏజెంట్లకు, హమాలీలకు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్ పర్సన్ రాగిరి హారిక, వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి, సభ్యులు రామకృష్ణ,బత్తుల నారాయణ, మీణాభాస్కర్, దేవులపల్లి శ్రీనివాస్, గౌతం జైన్, ఏఐటీయూసీ నాయకులు నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవంలో వేడుకల్లో మర్రి



కంటోన్మెంట్ ( ప్రశ్న న్యూస్) కంటోన్మెంట్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన బిఆరెఎస్ నాయకులు.బోయిన్ పల్లి లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన తొమ్మిది ఏళ్లలో ఎన్నో మైలురాయిలు దాటిన విషయాన్ని గుర్తు చేశారు.దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం లో సంక్షేమ పథకాలు అద్భుతంగా ఉన్నాయని పలు రాష్ట్రాలకు చెందిన సిఎం లే అభినందించిన విషయాన్ని గుర్తు చేశారు మర్రి.2014 జూన్ 2 తర్వాత తెలంగాణ ముఖచిత్రం మారిపోయింది.అంతకు ముందు పరిపాలన అందించిన పాలకుల గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది.యాభై ఏళ్ల లో జరగని అభివృద్ధి కేవలం తొమ్మిది ఏళ్లలో సిఎం కేసిఆర్ చేసి చూపించారు.కేంద్రం ఎన్ని జిమ్మిక్కులు చేసిన తెలంగాణ రాష్ట్రం లో మళ్లీ బిఆరెఎస్ పార్టీ ఏ పరిపాలన అందిస్తుంది.మన రాష్ట్ర అభివృద్ధి చూసి దేశమే కాదు ప్రపంచమే ఆశ్చర్య పోతుంది, తెలంగాణ బిడ్డ గౌరవంగా తలెత్తుకొని నిలబడే స్థాయికి తీసుకువచ్చిన ఘనత సిఎం కేసిఆర్ దే అన్నారు మర్రి రాజశేఖర్ రెడ్డి.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు విషయంలో యువత ఎంతో కీలక పాత్ర పోషించిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాష్, బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ నళిని కిరణ్ , లోక్ నాథ్,ప్రభాకర్, సీనియర్ ఉద్యమకారులు ప్రభ గుప్తా, బోయిన్ పల్లి మార్కెట్ యార్డు సభ్యులు మహంకాళి శ్రావణ్ కుమార్, బిఆరెఎస్ సినియర్ నాయకులు ముప్పిడి మధుకర్ , సీనియర్ నాయకుడు నర్సింహా యాదవ్, సంతోష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కి అభినందనలు తెలిపిన బోయిన్పల్లి ఇన్స్పెక్టర్ రవికుమార్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) నూతనంగా బాధ్యతలు చేపట్టిన నూతన ఇన్స్పెక్టర్ కే.రవికుమార్ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో పర్యటనలో ఉన్న కూకుట్పలి నియోజకవర్గం శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు ని కలిసి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో పోలీసు శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత సిఎం కేసిఆర్.ఫ్రేండ్లీ పోలీస్ తో ప్రజలకు దగ్గరఔవడం ఎలా అని కొత్త ఆలోచనలతో ముందుకు సాగుతూ నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన ఘనత సిఎం కేసిఆర్ దే నంటున్న కూకుట్పలి నియోజకవర్గం శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు. ఏదేమైనా రాష్ట్రం లో శాంతి భద్రతలు విషయం లో సిఎం కేసిఆర్ ఎప్పుడూ నికచ్చుగా వ్యవహరించారు.అందుకే దేశంలోనే తెలంగాణ రాష్ట్రం పోలీసు శాఖలో ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీసు శాఖకు మా వైపు నుంచి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తొలి మలి దశల ఉద్యమంలో చిందించిన నెత్తుటి త్యాగఫలం తెలంగాణ



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) గుండపోచంపల్లి మున్సిపాలిటీ,ఎందరో అమరుల బలిదానం, తొలి, మలి దశల ఉద్యమాల్లో చిందించిన నెత్తుటి త్యాగఫలం ఈ తెలంగాణ. సబ్బండవర్ణాల, సకల వృత్తులు ఏకమై పోరాడి సాధించిన ఈ పవిత్ర తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మండలం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని లక్ష్మీనగర్ కమాన్ వద్ద బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఒకరికొకరు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అమరం సరస్వతి మోహన్ రెడ్డి నవనీత రవీందర్ గౌడ్ నాగరాజ్ శ్రీధర్ విక్రమ్ అభిలాష్ నరేందర్ వినోద్ సాయిలు తదితరులు పాల్గొన్నారు

## సోనియమ్మకు పాలాభిషేకం..!

**- తెలంగాణ అమర వీరులకు జోహార్లు..**

**- కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం.**

**- సోనియమ్మకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ**





జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) తెలంగాణ అమరవీరుల త్యాగాలపై సాధించుకున్న తెలంగాణలో ప్రతివర్గానికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇచ్చి తెలంగాణ సాకారం చేసిన శ్రీమతి సోనియాగాంధీ రుణం తీర్చుకొని ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని. తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ,తెలంగాణ ఉద్యమకారులకు పాదాభివందనం చేస్తూ తెలంగాణా ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలుపుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోనియామ్మకు పాలాభిషేకం చేసిన జూలూరుపాడు మండల కమిటీ, ఈ వేడుకలలో పాల్గొన్న జూలూరుపాడు మండల ప్రెసిడెంట్, బొడ్డు కృష్ణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్, చాపలమడుగు నరసింహారావు, తాళ్లూరి, లక్ష్మియ్య, భూక్యా హుస్సేన్, బానోత్ బాబు, మాట్లాడుతూ, నీళ్ళు, నిధులు, నియామకాలు దక్కుతాయని సోనియా గాంధీ పార్లమెంటు లో తెలంగాణ బిల్లు ఆమోదింపజేసారు అలా తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఎటుపోతుంది తెలంగాణ ఏర్పాటు జరిగి నేటికి 9 యేళ్లు దాటిన ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి జరగక పోగా నీళ్ళు లేవు, నిధులు లేవు నియామకాలు లేవు పైగా లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి రాష్ట్రాన్ని అభాసుపాలు చేసిన ఈ కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు తెలంగాణ పై చిత్తశుద్ధి లేదు అని వారి కుటుంబంలో అదరికి పదవులు దక్కితే ఏ ఒక్క తెలంగాణ బిడ్డకు కొలువులు మాత్రం దొరకాలేదని ఆవేదన వ్యక్తం చేసారు.

# అభివృద్ధి సంక్షేమాలకు నిలయంగా తెలంగాణ రాష్ట్రం

**- నేడు రాష్ట్రం పసిడి పంటలతో కళ కళ లాడు తోంది**

**- ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వల్లే**

**- రాష్ట్ర అవతరణ సందర్భంగా ఘనంగా దశాబ్ది ఉత్సవాలు**

**- ఎంపిపి దుద్యాల జయమ్మ శ్రీనివాస్**







**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్రం నిలయంగా మారిందని నేడు పసిడి పంటలతో రాష్ట్రం సస్య శ్యామలంగా మారి కళకళలాడుతోందని దీనికి అంతటికి రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే నిదర్శనం అని శంషాబాద్ మండలం ఎంపీపీ దుద్యాల జయమ్మ శ్రీనివాస్ అన్నారు. శంషాబాద్ మండల మండల కేంద్రంలో శుక్రవారం మండల్ ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా శంషాబాద్ మండల్ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి మండల ప్రజలకు, పార్టీ నాయకులకు శు భాకాంక్షలు తెలియజేశారు. అధేవిందంగా తెలంగాణ అమరవీరుల కోసం 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పోరాడి సాధించుకున్న రాష్ట్రమని ప్రజల ఆశయాల కనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని వారు అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని వారన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ జరుపుకోవడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో, వైస్ ఎంపీపీ నీల మోహన్ నాయక్ , ఎంపిటిసి గుడాల ఇందిర కృష్ణ గౌడ్ , ఎంపిటిసి లు, ఎంపీడీఓ వసంత లక్ష్మి , ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి , ఎంపివో ఉష , అహల్యా, ఎ.ఈ, సూపరిడెంట్ మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని వేడుకలు



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)**నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న ప్రభుత్వ కార్యాలయాలుతల్లి తెలంగాణ విగ్రహం వద్ద ధర్పల్లి టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు ధర్పల్లి సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజు జాతీయ జెండాను గ్రామ పంచాయతి వద్ద ఆవిష్కరించారు ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు యం ఆర్ ఓ కార్యాలయంలో మండల రెవెన్యూ అధికారి గంగా ప్రసాద్ ఆవిష్కరించారు ప్రతి కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించిన తర్వాత జాతీయ గీతాన్ని ఆలపించారు

## గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో బిజెపి పార్టీ జెండాపై త్రివర్ణ ప్రతాకం జెండా ఎగరవేత




**పెద్దపల్లి (ప్రశ్న న్యూస్)**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంసందర్భంగా భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు కృష్ణ, ఆధ్వర్యంలో గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో బిజెపి పార్టీ జెండాపై త్రివర్ణ ప్రతాకం జెండా ఎగరవేశారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మాజీ ఆర్టీసీ చైర్మన్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు సోమారపు సత్యనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేసి భారతీయ జనతా పార్టీ ఆఫీసులో శివాజీ నగర్ లో జెండా ఆవిష్కరణ స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈకార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య అరుణ్ కుమార్, బిజెపి జాతీయ కౌన్సిల్ నెంబర్ వడ్డేపల్లి రామచందర్, కార్పొరేటర్ దుబాసి లలిత మల్లేష్, రాపోలు కుసుమ కుమారి, బందారపు మల్లికార్జున గౌడ్, మామిడి రాజేష్, మంచుకట్ల బిక్షపతి, మిట్టపల్లి సతీష్ కుమార్, సాగిని కిషన్ రావు, సితకారి చంద్రశేఖర్, కొమ్ము శ్రీను, ఆర్ దేవకరణ, పంగా రవి, గోవర్ధన్, ఎయిర్టెల్ సునీల్, సురేష్ పటేల్, తిప్పారపు మధుసూదనే, సంపంగి శ్రీను, డేవిడ్ రాజు, మామిడి వీరేశం, గుర్రం సురేష్, భాష బోయిన వాసు, బుంగ మహేష్, పల్లికొండ నర్సింగ్, జూల విజయ్, గాండ్ల స్వరూప, ఈదునూరి శ్రీకాంత్, సుద్దాల పంచశీల, ప్రేమ,మాదాసు సుధాకర్, అందే రాజ్ కుమార్, దాసరి కిషోర్, అజీమ్, వీరన్న, కాసిపేట సంతోష్, బిజెపి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు బిజెపి కార్పొరేటర్లు వివిధ మోర్చాల అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్వీట్లు పంచుతూ వేడుకలలో పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణలో శతాబ్ది దోపిడి

**- దాసరి ఉష బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి**



**పెద్దపల్లి (ప్రశ్న న్యూస్)** నేడు పెద్దపల్లి జిల్లా బీఎస్పీ పార్టీ కార్యాలయంలో బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి దాసరి ఉష ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారుఅనంతరం దాసరి ఉష మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ప్రత్యేక రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎం సాధించారని తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అని ప్రశ్నించారు. కేవలం తెలంగాణ ప్రభుత్వం వైఫల్యాలు కప్పి ఉంచే క్రమంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తూన్నారని, ప్రజల మీద చిత్త శుద్ధి వుంటే తెలంగాణ అమరుల కుటుంబాలకు ఎం చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలి అని డిమాండు చేశారు. అమరుల త్యాగాలు గుర్తించి, నాడు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి దేశంలోనే మొట్ట మొదటగా పార్లమెంటు లో 36 మంది ఎంపీలతో మద్దతు తెలిపారని గుర్తు చేశారని. కానీ నాడు తెలంగాణ పోరులో ప్రాణాలు అర్పించిన మరోజు వీరన్న, బెల్లి లలిత అక్కా, మలిదశ విద్యార్థి వీరులు శ్రీకాంత్ చారి, సిరిపురం యాదయ్య లాంటి ఎందరో అమరుల త్యాగాలు కేసీఆర్ కుటుంబం మాత్రమే అనుభవిస్తూ, నీళ్లు, నిధులు, నియామకాల తమ కుటుంబమే అనుభవిస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

100 కోట్ల తో ఉత్సవాలు చేసే ప్రభుత్వం ఎందుకు రైతులు పండించిన పంట అకాల వర్షాలతో, తడిసి ముద్దయి పోయినా, సత్వర చర్యలు చేపట్టడం లేదు అన్నారు. నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం చేసి, టీస్పీఎస్సీ ప్రశ్న పత్రాలు లీకేజీ చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. డబుల్ బెడ్రూం ల జాడ కనిపించలేదు. దళిత ముఖ్యమంత్రి, 3 ఎకరాల భూమి, పోడు పట్టాలు పత్తా లేకుండా పోయాయని కేవలం తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్య మంత్రి అభ్యర్థి డా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ అరంగేట్రం వల్ల మాత్రమే, దళిత బందు, అంబెడ్కర్ 125 అడుగుల ఎత్తు విగ్రహం, సచివాలయం అంబెడ్కర్ పేరు పెట్టారు అని. చిత్త శుద్ధి వుంటే దళిత ముఖ్యమంత్రి నీ ప్రకటించే దమ్ము కేసీఆర్ కు వుందా అని సవాలు విసిరాడు. ఒకవైపు ప్రజలు కష్టాలతో వుంటే ఉత్సవాల పేరుతో మభ్య పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. డా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వం లో తెలంగాణ లో బహుజన రాజ్యాధికారం సాధిస్తామని, అపుడే అమరుల త్యాగం కు సరైన నివాళులు ఇచ్చినట్టు అని అన్నారుఈ కార్యక్రమంలో బీఎస్పి రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య, జిల్లా ఇంచార్జ్ మొలుమురి చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంపల్లి బాబు, అసెంబ్లీ అధ్యక్షులు బొంగురు దుర్గయ్య, ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆముదాల అరుణ, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రమీళ్ల శారద, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి ఆజీమ్, ఓదెల మండల అధ్యక్షుడు పల్లె ప్రశాంత్, బీవీఫ్ టీం జిల్లా కన్వీనర్ మచ్చ రాహుల్, సీనియర్ నాయకులు, మండల కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

## శంషాబాద్ లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు





**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర అవిర్భవ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయం ఆవరణ లో అధికారులు ప్రజా ప్రతినిదులు కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు. శంషాబాద్ మండల కేంద్రం లో ప్రజా పరిషత్ కార్యాలయం తహశీల్దార్ అంబేద్కర్ చౌరస్తా పోలీస్ ఠాణా పరిధి లో పలు చోట్ల జాతీయ జెండా ఎగురవేశారు. స్నేహ మహిళా మండలి ఆధ్వర్యం లో... శంషాబాద్ మండల కేంద్రం స్నేహ మహిళా మండలి కేంద్రం లో మండల అధ్యక్షురాలు దీప మల్లేష్ ఆధ్వర్యం లో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దీప మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రం లో అన్ని వర్గాల వారికి సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో బాలమ్మ అనసూయ దశవటి హైమావతి నాగమణి వరలక్ష్మి జ్యోతి శంకరమ్మ పద్మ మంగమ్మ అరుందరాని సునిత ఏ పి ఎం అహల్య తదితరులు పాల్గొన్నారు. మండల తహశీల్దార్. కార్యాలయంలో... అవతరణవేడుకలు. నిర్వహించారు. మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మండల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండల పరిధి. లోని నార్కుడ మాల్కారం రామంజా పూర్ కాచార %శీ% రాయన్న గూడా సుల్తాన్ పల్లి కేబీ దొడ్డి నానాజిపూర్ పెద్ద శాపుర్ షాపూర్ తండా మదన పల్లి గొల్ల పల్లీ చిన్న గోల్కొండ పెద్ద గోల్కొండ ముచ్చింతల పెద్ద తుప్పరా తండా పాలామాకుల. పిల్లోనీ గూడా తదితర ప్రాంతాల్లో జాతీయ జెండా ఎగురేసి కార్యక్రమాలు నిర్వహించుకున్నారు.

# పోరాడి సాధించుకున్న రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు

**- ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే రాష్టానికి గీటురాయి**

**- ఆదర్శవంతమైన రాష్టంగా తెలంగాణ**

**- నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్**







**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** పోరాడి సాధించుకున్న రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు నిలిచిందని ఆదర్శవంతమైన రాష్ట్రంగా దేశంలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుందని నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయని రాష్ట్రంలో అన్ని కులాల వారికి అన్ని వర్గాల వారికి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందించే దిశగా ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అనన్య సామాన్యమైనదన్నారు. రాష్ట్రంలో రైతులను వ్యవసాయ రంగాన్ని అగ్ర పదంలో నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు.

రైతులు రైతు సంక్షేమమే లక్ష్యంగా భావించిన ముఖ్యమంత్రి రైతుబంధు రైతు బీమా వ్యవసాయ గిడ్డంగులు నెలకొల్పి దేశంలోనే రైతు సంక్షేమ రాష్ట్రంగా నిలిపిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని వెంకటేష్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం కోట్ల నిధులు వెచ్చించి అభివృద్ధి పదానికి పెద్దపీట వేస్తున్న నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నిరంతరం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు కార్యక్రమంలో, మున్సిపాలిటీ చైర్మన్ రేఖా యాదగిరి , వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్ , ఏ ఎం సి వైస్ చైర్మన్ ప్రవీణ్ యాదవ్ గారు, ఏ ఎం సి డైరెక్టర్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ మేంబర్లు, సెక్రటరీ , సిబ్బంది తదితరులు,పాల్గొన్నారు

## రైతు దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

**- గ్రామ సర్పంచ్ వట్టెల సతీష్ కుమార్ యాదవ్.**







**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)**రాష్ట్ర అవతరణ దినోత్సవము సందర్భముగా ప్రభుత్వ ఆదేశాల ఆదేశాల మేరకు నేడు శనివారం 10 గంటలకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవం కార్యక్రమాన్ని మండలంలోని రెండు క్లస్టర్లలోని రైతు వేదికలలో.హమిదుల్ల నగర్ మల్కారం నిర్వహించడం తో ఇట్టి రైతు దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అన్నారు.ఈ కార్యక్రమానికి గౌరవ ఎంపీపీ గారు, జడ్పీటీసీ , వైస్ ఎంపీపీ , పి. ఏ సి ఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు నార్సింగి వ్యవసాయ మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు గార్లు, మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ , జిల్లా,మండల, గ్రామ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ లు, జిల్లా రైతు బంధు సమితి సభ్యులు, మండల రైతు బంధు సమితి సభ్యులు,మండలంలోని ఎంపిటిసి లు, గ్రామాల గౌరవ సర్పంచ్ లు, డిప్యూటీ సర్పంచ్ ,వార్డు సభ్యులు,అన్ని గ్రామాల్లోని గౌర ప్రజాప్రతినిధులు, గౌరవ రైతు సోదరులు, డివిజనల్, మండల,గ్రామ స్థాయి అధికారులు ,ప్రింట్%ఌ%ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు అందరూ ఆయా గ్రామాల పరిధిలో జరిగే వేడుకలలో తప్పకుండా హాజరు అయి దిగ్విజయం చేయ వలసిందిగా కోరారు.

## జై మదన్ లాల్ అంటూ ఆవిర్భావ సంబరాలు..!!

**- మదన్ లాల్ క్యాంప్ కార్యాలయంలో**
**జెండా ఆవిష్కరణ**
**- ఘనంగా జెండా ఆవిష్కరించిన**
**చావా, దుద్దుకూరు**



**జులురుపాడు (ప్రశ్న న్యూస్)** మదన్ లాల్ క్యాంప్ కార్యాలయం నందు జండా ఆవిష్కరణ తో పాటు కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మండలం మాజీ బీఆర్ఎస్ అధ్యక్షులు చావా వెంకట్ రామారావు మజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దూదుకురి నాగేశ్వరావు జండా ఆవిష్కరణ చేసి మిఠాయి పంపిణీ చేయడం జరిగింది తెలంగాణ నినాదంతో జై కెసిఆర్ జై తెలంగాణా కార్యకర్తలు నాయకులు హోరెత్తించారు ఈ కార్యక్రమంలో మండల నలుమూలల నుండి కార్యకర్తలుఅధికంగా రావడం జరిగింది జూలూరుపాడు మండల మాజీ బీఆర్ఎస్ అధ్యక్షులు చావా వెంకట్ రామారావు మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుద్దుకూరు నాగేశ్వరావు మంగముడీ నాగేశ్వరరావు పాపకల్లు మజి ఉపసర్పంచ్ నిమ్మటూరి కనకయ్య గుమ్మడిదల శ్రీనివాసరావు ధర్మరాజుల రామారావు భూక్య హనుమంతరావు తాళ్లూరి పుల్లయ్య శ్రీరామ్ శెట్టి అన్వేష్ హరికృష్ణ వెంకటేశ్వర్లు గత్తం భాస్కర్ దారవత్ కిరణ్ ధర్మరాజుల పుల్లారావు మల్లారాపు మహేష్ నాగభూషణం నల్లా పట్టి రామారావు బానోత్ శంకర్ బానోత్ చంద్రర్ దారవత్ నాగేశ్వరావు మదన్ క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి మళోత్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ పురపాలక లో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** పురపాలక పరిధ లో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.శంషాబాద్ పురపాలక పరిధిలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పురపాలక కార్యాలయ అవరణలో చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి వైస్ బండి గోపాల్ యాదవ్ కమిషనర్ బోగేస్వర్ పురపాలక కౌన్సిలర్లు సమక్షం.లో జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ మేంబర్లు, పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## డబిల్ పూర్ గ్రామ పంచాయతీ సిబ్బందికి నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన సర్పంచ్ గీత భాగ్యరెడ్డి



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** ఎండనక ,వానక తమ ప్రాణాలను సైతం చెక్కచేయకుండా గ్రామాల పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందికి ఎంత చేసినా తక్కువేనని డబిల్ పూర్ గ్రామ సర్పంచ్ గీత భాగ్యరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సదర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని డబిల్ పూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ సిబ్బందిని సర్పంచ్ గీత భాగ్యరెడ్డి సన్మానించారు.అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బంది 19మంది సిబ్బందికి కొత్త బట్టలు పెట్టి,తన సొంత ఖర్చుతో రూ.3వేల విలువగల 16రకాల వంట సామాను అందజేశారు.ఈ సందర్బంగా సర్పంచ్ గీత భాగ్యరెడ్డి మాట్లాడుతూ తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా గ్రామ పరిశుభ్రత కోసం కష్టపడుతున్న పంచాయతీ సిబ్బందికి ఎంత చేసిన తక్కువేనన్నారు. ఎలాంటి రోగాలు రాకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే పంచాయతీ సిబ్బందిని గౌరవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఉమాదేవి,ఎంపీటీసీ హేమలత, ఉప సర్పంచ్ సత్యనారాయణ,వార్డు సభ్యులు దామోదర్ రెడ్డి,కవిత సుదర్శన్,స్వప్న శ్రీనివాస్,సరిత శ్రీనివాస్,రేణుక శ్రీనివాస్,కె.శ్రీనివాస్,అశ్విని,హరి ప్రసాద్,నాయకులు భాగ్యరెడ్డి,తలారిఅశోక్,శ్రీనివాస్,గంగారామ్,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలతో రాష్ట్రం పండుగ వాతావరణంలా మారింది

**- బిఆర్ఎస్ మండల యువజన విభాగం**







**ఉపాధ్యక్షులు దేవేందర్.**

**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించే దశాబ్ది ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని రాష్ట్రం పండుగ వాతావరణం లా మారిందని శంషాబాద్ మండల బి ఆర్ ఎస్ యువజన విభాగం ఉపాధ్యక్షులు నీరటి దేవేందర్ అన్నారు. శంషాబాద్ పురపాలక పరిధిలో శుక్రవారం దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు లోటు లేదని రాష్ట్ర ప్రజలందరూ కూడా సిరిసంపదలతో సంతోషంగా ఉన్నారని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషివల్లే రాష్ట్రం అభివృద్ధి పథంలో ఉందని ఆయన అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో కూడా ముందంజలో ఉందని ఆయన అన్నారు.

## సొంతగూటికి చేరిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీ భవన్ లో రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ లోక్ సభ స్పీకర్ శ్రీమతి మిరా కుమారి గారు హాజరయ్యారు ఈకార్యక్రమంలో పాల్గొనెందుకు మేడ్చల్ నియోజకవర్గం నుండి మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో భారీ ఎత్తులో గాంధీ భవన్ కి చేరుకొని కె. ఎల్. ఆర్ కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నినాదానాలు చేశారు ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు సింగరేణి పోచయ్య ,మేడ్చల్ మండల మాజీ అధ్యక్షులు కర్మాల వరదా రెడ్డి ,మేడ్చల్ మున్సిపల్ మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ,గుండ్ల పోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్,మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ చాపరాజు ,మేడ్చల్ మాజీ యూత్ అధ్యక్షులు రేగు రాజు ,ఏ బ్లాక్ ఏసీ సెల్ అధ్యక్షుడు పానుగంటి మహేష్ ,సద్ది నిషిత రెడ్డి ,సాయి బాబా గౌడ్ ,బలరామ్ రెడ్డి ,రామకృష్ణ రెడ్డి ,నాగార్జున రెడ్డి ,రాజా బొల్లారం పాషా గారు,శ్రీకాంత్ గారు,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## శానిటేషన్ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**-మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం**
**సమర్పిస్తున్న సీపీఐ నాయకులు**



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్ ) సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పడుతున్న ఇబ్బందులు, వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం శుక్రవారం సీపీఐ నాయకులు కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 3500 సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పని చేస్తున్న నేపథ్యంలో వారికి ఉద్యోగం ఇచ్చే సమయంలో జీవోలో వారికి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉందన్నారు. దీనికి భిన్నంగా ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు విధులు నిర్వహించాలని ఒత్తిళ్లకు గురి చేయడం సరికాదన్నారు. అంతేకాకుండా శానిటేషన్ కార్యదర్శి వర్క్ కేవలం హెల్త్, శానిటేషన్ లాంటి విధులు శాఖల్లో పనులు చేయాల్సిందిగా పని భారాన్ని మోపుతున్నారని తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కోసం జరుగుతున్న ఉద్యమానికి భంగం కలిగించకుండా ఉండాలని, సహకరించాలని కోరారు. అనంతరం సిపిఐ నాయకులు మున్సిపల్ కమిషనర్ సాయినాథ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, సచివాలయ శానిటరీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగనన్న ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు

## - ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య - గడపగడపలో ఎమ్మెల్యేకు ప్రజలు బ్రహ్మరథం.



ఓజిలి (ప్రశ్న న్యూస్) గడపగడపకు మన ప్రభుత్వం ఓజిలి మండలంలోని కుందా, తిరుమల పూడి గ్రామంలో కుందాం సర్పంచ్ ఎద్దల కనకదుర్గా రమణి, కుందం సొసైటీ అధ్యక్షులు రాజారాం రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు ఈశ్వర్ రాజు రామచంద్రరాజు, తిరుమల పూడి సర్పంచ్ యకసిరి గోపాలయ్య ఆధ్వర్యంలో శుక్రవారం సులూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గడప గడప కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన గ్రామానికి చేరుకోగానే మహిళలు తమ ముంగిళ్ళ వద్ద ముగ్గులు వేసి పూలతో స్వాగతం పలికారు. యువకులు భాజా భజంత్రీలతో బాణాసంచా పేలుస్తూ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడప కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించామన్నారు. ఏ ఇంటికి వెళ్లినా జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెడుతున్న పథకాల వల్ల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. కీర్తిశేషులు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం కుల,మతాలకు అతీతంగా ఆరోగ్యశ్రీ, ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు, ఫీజు రీయింబర్స్ మెంట్, ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేశారని కొనియాడారు.గడప గడప కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూఅక్కడికక్కడే అధికారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరిస్తున్న ముందుకు సాగారు.ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఏ కుటుంబానికి ఎంతెంత లబ్ధి చేకూరిందో అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఆయా కుటుంబంలో ఏ ఏ సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకుని వాటిని అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. దేవుడి దయవల్ల మీ అందరికీ చల్లని దీవెనలతో



ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నాలుగు ఏళ్లు పాలన కొనసాగింధన్నారు,
ఈ నాలుగు ఏళ్లు లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సుపరిపాలన అందించడం జరిగిందన్నారు, నవరత్నాల పేరుతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగింది అన్నారు, అవ్వాతాతలకు, నెల నెల పింఛన్ అందించడం జరుగుతుందన్నారు, అంతేకాకుండా పింఛన్ మళ్లీ పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు, కొంతమంది ప్రజలు, పక్కా గృహాల సమస్యలు, విద్యుత్ సమస్యలు, మంచినీటి సమస్యలు, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కు తెలుపగా అక్కడికి, అక్కడికి సమస్యలు పరిష్కరించారు. పక్కా గృహాలు మంజూరు చేయాలని , హౌసింగ్ అధికారులకు సూచించారు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ప్రవేశపెడుతున్న పథకాలు ప్రతి ఒక్కరికి అందజేయడమే గడప గడప యొక్క ముఖ్య ఉద్దేశమని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు, అంతేకాకుండా ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలియజేశారు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని, ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని ఆయన ఈ సందర్భంగ తెలియజేశారు, , మీ అందరి చల్లని దీవెన జగనన్నకు ఉంటుందని, ఇంకా మంచి పరిపాలన అందిస్తాడని ఆయన అన్నారు,గడపగడపకు వెళుతూ ప్రజలతో మమేకమై వారిని అక్క బాగున్నావా.. అన్న బాగున్నావా.. అవ్వ తాత%ూా% మీకు పెన్షన్ అందుతుందా. .. అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ, ఆ సమస్యలను అక్కడికక్కడే ప్రతినిధుల దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేయడంతో.. ప్రజల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి, కొంతమంది అవ్వా తాతలు జగన్ ప్రభుత్వం పై దీవెనలు కురిపిస్తూ చల్లగా ఉండాలని ఆశీర్వదించారు,
ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గుంట మడుగు రవీంద్ర రాజు, కుందా సర్పంచ్ ఎద్దల కనకదుర్గా రమణి ,తిరుమల పూడి సర్పంచ్ యకసిరి గోపాలయ్య, ఎంపిడిఓ రజినీకాంత్, ఓజిలిఎస్ఐ .డి. ఆదిలక్ష్మి,కుందాం సోసైటీ అధ్యక్షులు ఎద్దల రాజరామ్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు ఈశ్వర్ రాజు రామచంద్ర రాజు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశిరెడ్డి మధురెడ్డి, ఉచ్చూరు హరినాథ్ రెడ్డి,పాదర్తి హరినాథ్ రెడ్డి, ముమ్మడి సుబ్బారావు యాదవ్,జరుగుమల్లి బాబు రెడ్డి, ఎంపిటిసి రఘు రామ రాజు, సర్పంచ్ ఎల్లా సురేష్ రెడ్డి, ఈశ్వర రాజు చంద్ర రాజు, దాసరి రాజామోహన్, దాసరి దివ్య, మహిళా అధ్యక్షురాలు ప్రవీణా,అధికారులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇది నవీన తెలంగాణ

వనరులు, వాస్తవాలు, అందులోబాటు ఉన్న పరిస్థితులు ఆధారంగా వివిధ చట్టాలు,ప్రణాళికలు, మార్గదర్శకాలను రూపొందించామని వివరించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత తాను చెప్పిన మాటలను సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని చూసి దేశం నేర్చుకనే విధంగా తలమానికంగా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చాను. ఆ ఉక్కు సంకల్పాన్ని ఎప్పుడూ విస్మరించలేదు. ఏ మాత్రం చెదరినివ్వలేదు. ఇప్పుడు అదే నిజమైంది. దేశానికి స్ఫూర్తినిచ్చే రాష్ట్రంగా ఆవిర్భవించింది.ఉద్యమం సమయంలో ప్రజలు వ్యక్తపరిచిన ఆకాంక్ష పట్ల బీఆర్ఎస్‌కు సంపూర్ణ అవగాహన ఉందన్నారు కేసీఆర్. వాటికి అనుగుణంగానే మేనిఫెస్టోను రూపొందించుకొని అమలు చేశామన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నాటి పరిస్థితులు నేడు చూస్తున్న విజయాలు బేరీజు వేసుకుంటే సాధించిన ప్రగతి అర్థమవుతుందన్నారు. 9 ఏళ్ల వ్యవధిలో కరోనా కారణంగా మూడేళ్లు వృథా పోయిందన్నారు కేసీఆర్. మిగిలిన కాలంలోనే వాయువేగంతో ప్రగతి పథంలోకి వచ్చామన్నారు. ఇప్పుడు చూస్తున్న తెలంగాణ నవీన తెలంగాణ, నవనవోన్మేష తెలంగాణ అని విశ్లేషించారు. దేశంలో ఎక్కడ చూసిన ఎవరి నోట విన్నా తెలంగాణ మోడల్ మారుమాగుతుందన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ అభివృద్ధి మన్ననలు అందుకుంటోంది. ఇందులో భాగమైన ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులు, యంత్రాగాన్ని అభినందిస్తున్నాను. తెలంగాణ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం, ఆచరణీయమయ్యాయి. తమ రాష్ట్రాల్లో వీటిని అమలు చేస్తామని చాలా మంది నేతలు, సీఎంలు చెబుతుంటే ఆనందంగా ఉంది.తెలంగాణ స్వరాష్ట్ర పాలనలో ప్రతి పల్లె మురిసిందన్నారు సీఎం కేసీఆర్. ఏళ్ల తరబడి వేధిస్తున్న సమస్యలకు పరిష్కారం చూపినట్టు తన ప్రకటనలో పేర్కొన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి పేరుతో సమగ్ర ప్రణాళిలు ప్రవేశ పెట్టి అద్భుతమైన ఫలితాలు సాధించామన్నారు. కేంద్రం నుంచి సాధించిన అవార్డులు రివార్డుల గురించి వివరించారు. హైదరాబాద్ ఓ మినీయేచర్ ఆఫ్ ఇండియా అని సీఎం కేసీఆర్ అభివర్ణించారు. విమాన ప్రయాణికుల కోసం విమానాశ్రయం వరకు మెట్రోను 6,250 కోట్ల రూపాయలతో విస్తరిస్తున్నామని తెలిపారు. దీన్ని మూడేళ్లోలనే పూర్తి చేయాలని సంకల్పించినట్టు వెల్లడించారు. ట్రాఫిక్ సమస్య తగ్గించడానికి ఎస్సార్డీపీ కింద 67 వేల 149 కోట్ల రూపాయలతో ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు, ఆర్వోబీలు డెవలప్ చేసినట్టు గుర్తు చేశారు. ఇలా ప్రతి రంగంలో చేపట్టిన ప్రగతిని సీఎం కేసీఆర్ ప్రజలకు తెలియజేశారు.దశాబ్ది ఉత్సవాల కానుకగా బీసీ కుల వృత్తుల కుటుంబాలకు లక్ష ఆర్థిక సాయం చేయనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. గ్రామాల్లో ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామన్నారు. పోడు భూములకు శాశ్వత పరిష్కారంగా గిరిజనులకు భూములపై హక్కులు కల్పిస్తున్నామని.. పోడు భూములకు రైతు బంధు వర్తించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏ పథకాన్ని ప్రవేశపెట్టినా దాని వెనక మానవీయ కోణమే ఉంటుందన్నారు. ఈ దశాబ్ది ఉత్సవాల్లోనే భాగంగా 24 జిల్లాల్లో న్యూట్రిషన్ కిట్ల పంపిణీని ప్రభుత్వం ప్రారంభిస్తుందని చెప్పారు. గొల్ల కుర్మలకు భారీ ఎత్తున గొర్రెల పంపిణీ చేపడతామన్నారు. రెండో విడత ఈనెల 9 నుంచి పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. గృహలక్ష్మి పథకం కింద ప్రతి నియోజవర్గంలో 3 వేల మంది లబ్ధిదారులకు రూ.3 లక్షల చొప్పున సొంతింటి నిర్మాణానికి నిధులు ఇస్తామని చెప్పారు. ఇప్పటి వరకు 50 వేల మందికి దళిత బంధును అందించామని రెండో విడతలో మరో 30 వేల మందికి ఇస్తామని సీఎం స్పష్టం చేశారు. ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షలు గ్రాంట్‌గా ఇస్తున్నట్లు చెప్పారు. మిషన్ కాకతీయ ద్వారా 47 వేల చెరువులను పునరుద్ధరించామని వెల్లడించారు. మిషన్ భగీరథకు ఎన్నో అవార్డులు లభించాయని తెలిపారు. స్వరాష్ట్రంలో ప్రస్తుతం ఎక్కడా ఫ్లోరైడ్ బాధలు లేవన్నారు. గతంలో పవర్ హాలీడేలో పరిశ్రమలు ఉండేవని నేడు ఆపరిస్థితులు లేవని చెప్పారు. హరితహారం ద్వారా రాష్ట్రంలో పచ్చదనానికి పెద్దపీట వేశామని సీఎం కేసీఆర్ వెల్లడించారు. సాగునీటి రంగానికి ప్రాధాన్యతను ఇస్తున్నామని.. తక్కువ కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించామన్నారు. ఐటీరంగంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. అనేక అంతర్జాతీయ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాయన్నారు.

# అనర్హత వల్ల నాకు మంచే జరిగింది

కాదు ప్రతిపక్షాలు ఏకమై బీజేపీని సొంతంగా ఓడిస్తాయి' అని రాహుల్ గాంధీ జోస్యం చెప్పారు. ఏడాదిలోపే లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయని, కూటమి ఏర్పాటుపై ప్రతిపక్ష పార్టీలతో కాంగ్రెస్ సంప్రదింపులు జరుపుతోందని అన్నారు. 'ప్రతిపక్షాలు మధ్య ఐక్యత కుదురుతోంది మేము అన్ని ప్రతిపక్షాలతో (పార్టీలు) చర్చలు జరుపుతున్నాం, ఈ విషయంలో పురోగతి ఉందని నేను భావిస్తున్నాను ప్రతిపక్షాల మధ్య పోటీ, అంతరం ఉన్నందున ఇది సంక్లిష్టమైన చర్చ. కాబట్టి కొంచెం ఇచ్చిపుచ్చుకునే ధోరణి అవసరం కానీ అది (ప్రతిపక్ష కూటమి) జరుగుతుందని నాకు నమ్మకం ఉంది' అని తెలిపారు. ఇదే సమయంలో కేంద్రంలోని బీజేపీ సర్కారుపై రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. దర్యాప్తు సంస్థలను చేతుల్లో పెట్టుకుని ప్రతిపక్ష పార్టీల నేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు.అలాగే పరువు నష్టం కేసులో దోషిగా తేలి పార్లమెంట్ సభ్యత్వాన్ని కోల్పోవడంపై కూడా రాహుల్ మాట్లాడారు. దాని వల్ల తనకు మంచే జరిగిందని వ్యాఖ్యానించారు. తనపై అనర్హత వేటు వేస్తారని ఎన్నడూ ఊహించలేదని, ఇలా కూడా చేస్తారని తాను అస్సలు అనుకోలేదని చెప్పారు. కానీ, తన దీని వల్ల మంచే జరిగిందని.. ప్రజలకు మరింత సేవ చేసే అతిపెద్ద అవకాశం లభించిందని తెలిపారు.'ఇది నన్ను నేను పూర్తిగా పునర్నిర్వచించుకోవడానికి అవకాశం ఇచ్చింది నిజంగా వారు నాకు ఒక బహుమతి ఇచ్చారని నేను అనుకుంటున్నాను వారు దానిని గ్రహించలేదు కానీ అదే నిజం' అని చెప్పారు. తనను హత్య చేస్తామన్న బెదిరింపుల గురించి ఆందోళన చెందడం లేదని, వెనక్కి తగ్గడానికి అది కారణం కాదన్నారు. 'హత్య బెదిరింపుల గురించి నేను ఆందోళన చెందను అందరూ చనిపోవాల్సిందే అది నేను మా నాన్నమ్మ, నాన్న నుంచి నేర్చుకున్నాను అలాంటి వాటి వల్ల మీరు వెనక్కి తగ్గొద్దు' అని మాజీ ఎంపీ వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అంగరక్షకులు చేతిలోనే హత్యకు గురికాగా 1991లో రాజీవ్ గాంధీని ఆత్మాహుతి దాడిచేసి హత్యచేశారు.

## వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం ప్రారంభం

శుక్రవారం 3,919 ఆర్బీకే స్థాయిలో మిగిలిన వంద క్లస్టర్ స్థాయి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు అన్నింట్లోనూ 2,562 ట్రాక్టర్లు, 100 కంబైన్ హార్వెస్టర్లతోపాటు 13,573 ఇతర యంత్రాలను అందుబాటులోకి ఉంచబోతున్నామని పేర్కొన్నారు. ప్రతి ఆర్బీకే స్థాయిలో 15 లక్షల రూపాయలు కేటాయించి ఎటువంటి యంత్రాలు కావాలన్నా ఆ రైతుల్నే డిసైడ్ చేయాలని చెప్పారు. వరి బాగా పండుతున్న 491 క్లస్టర్ స్థాయిలో కంబైన్ హార్వెస్టర్ తీసుకురావాల్సిన అవసరాన్ని గుర్తించినట్టు పేర్కొన్నారు.

### అద్దెకు అధునాతన యంత్రాలు

ఒక్కొక్క క్లస్టర్ స్థాయిలో ఒక్కో హార్వెస్టర్‌ను 25 లక్షల రూపాయలతో అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. 1,052 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఆర్బీకేల పరిధిలో ఇవన్నీ తీసుకొస్తున్నామని వివరించారు. గ్రూపులుగా ఫామ్ అయిన రైతులు కేవలం 10 శాతం కడితే చాలు.. 40 శాతం గవర్నమెంటే సబ్సిడీ కింద ఇచ్చి మిగిలిన 50 శాతం లోన్ల కింద ఆ ఆర్బీకే పరిధిలో వీటిని అందుబాటులోకి తీసుకొస్తోందని తెలిపారు. ఆర్బీకే స్థాయిలోనే ఏ రైతు అయినా వాడుకొనేందుకు అతి తక్కువ అద్దెతో ఇవన్నీ అందుబాటులో ఉండేందుకు వైఎస్సార్ యంత్ర సేవా యాప్‌ను కూడా తీసుకొస్తున్నామన్నారు జగన్. వీటి వల్ల 15 రోజులు ముందుగానే బుక్ చేసుకోవచ్చన్నారు. ఆర్బీకే పరిధిలో ఉన్న ప్రతి రైతన్న కూడా దీన్ని ఉపయోగించుకొనే పరిస్థితి రావాలని ఆకాంక్షించారు.ఈ సంవత్సరం అక్టోబర్‌లో 7 లక్షల మంది రైతన్నలకు మంచి జరిగేలా వ్యవసాయ పనిముట్లను, వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు అందజేస్తామన్నారు. స్ప్రేయర్లు, టార్పాలిన్లు ఇలాంటివి పంపిణీ చేయబోతున్నట్టు ప్రకటించారు. అర్బీకే వ్యవస్థను పటిష్ట పరుస్తూ రైతన్నలకు మంచి జరిగాలనే అడుగులు పడుతున్నాయన్నారు.

# తెలంగాణ అంటే హైదరాబాద్ మాత్రమే కాదు

ప్రగతి సాధించడం కాదని అన్ని ప్రాంతాల్లో సమాన అభివృద్ధి కావాలన్నారు. రాజ్‌భవన్‌లో తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తెలంగాణ అంటే ఒక్క హైదరాబాద్ కాదని ్నారు. హైదరాబాద్ అభఇవృద్ధి చెందినంత మాత్రాన రాష్ట్రమంతా అభివృద్ధి చెందినట్టు కాదన్నారు. మారుమూల పల్లెల్లో కూడా ప్రగతి ఫలాలు కనిపించాలన్నారు. అప్పుడే అసలైన అభివృద్ధి కనిపిస్తుందన్నారు. రాష్ట్రం సిద్ధించి పదేళ్లు అవుతున్నా ఉద్యమకారుల ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదన్నారు. రాజ్‌భవన్‌లో వేడుకలు నిర్వహించిన గవర్నర్ ఉద్యమకారులకు సన్మానం చేశారు. అమర వీరులకు నివాళి అర్పించారు. కొంత మంది అభివృద్ధి కాకుండా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి అయితేనే సంపూర్ణ అభివృద్ధి అనిపించుకుంటుందన్నారు తమిళిసై. వచ్చే సంవత్సరం నాటికి దేశంలో తెలంగాణ నంబర్1 కావాలని ఆకాంక్షించారు. జై తెలంగాణ అంటే స్లోగన్ నినాదం కాదు, అదో ఆత్మ గౌరవ నినాదమన్నారు. తన జీవితంలో ప్రతి నిమిషం ప్రజల కోసమే పని చేస్తున్నట్టు వెల్లడించారు. దేవుడు తనను తెలంగాణకు పంపడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. నేను మీతో ఉన్నాను. మీరు నాతో ఉన్నారని ఉద్యమకారులతో మాట్లాడారు గవర్నర్.

## టీడీపీ ఉంటే 2020కే పోలవరం పూర్తయ్యేది

డాక్యుమెంట్ తయారు చేశామని, జిల్లాల వారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. మధ్యలో రాజధాని పెట్టామని, రాజధాని కంటిన్యూ అయి ఉంటే ఇప్పటికే రూ.2 లక్షల కోట్ల సంపద వచ్చుండేదని చంద్రబాబు తెలిపారు. సన్ రైజ్ ఏపీగా మార్చుస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు అమరావతి నిర్మాణానికి 33 వేల ఎకరాల భూసేకరణ చేశామని, 3 రాజధానులు పేరుతో అమరావతి నిర్మాణం నాశనం చేశారని మండిపడ్డారు. నీతిఆయోగ్ సూచనల మేరకే పోలవరం నిర్మాణం ఏపీకి అప్పజెప్పారని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు 72% పూర్తి చేశాక పోలవరాన్ని జగన్ రివర్స్ చేశారు. టీడీపీ హయాంలో రూ.6 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయి. ఇప్పుడు ఏపీలోఎఫ్డీఐలు అధమ స్థానంలో ఉన్నాయన్నారు. ఏపీని ఐటీ హబ్ చేయాలనుకుంటే గంజాయి హబ్?గా మార్చారు. విట్, ఎస్ఆర్ఎం, అమృత్ వంటి యూనివర్శిటీలు తెచ్చాం. విజయనగరంలో గిరిజన వర్శిటీకి మేం భూమిస్తే.. వైసీపీ ప్రభుత్వం ఆపేసిందని మండిపడ్డారు.ఏపీకి, తెలంగాణకు ఆదాయంలో రూ.11,600 కోట్లు తేడా ఉందని తెలిపారు. పేటీఎం బ్యాచ్ దీనికేం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు. ఏపీ అనాధగా మారిందని, దీన్ని పునర్నిర్మిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఒకటో తేదీన జీతాలివ్వమని ఉద్యోగులు అడిగితే కేసులు పెడతారా? అని ప్రశ్నించారు. వైసీపీ నేతలు డబ్బుల పిశాచాల్లా తయారయ్యారన్నారు. అమరావతి-అనంతపూర్ ఎక్స్?ప్రెస్ వేయాలని మేం భావిస్తే అమరావతి-ఇడుపులపాయకు ఆ రోడ్డు మార్చారు. వాళ్ల వ్యాపారాల కోసమే వైసీపీకి సీట్లు ఇచ్చినట్లు అయిందని చంద్రబాబు విశ్లేషించారు. కేసుల నుంచి బయటపడితే చాలు సీబీఐ అరెస్ట్ చేయకుంటే చాలని సీఎం జగన్ భావిస్తున్నారని చంద్రబాబు ఎద్దేవా చేశారు. సీఎంకు తెలివి తేటలు ఎక్కువ. ఏ యూనివర్శిటీలో చదివారో మాత్రం చెప్పరు. టీడీపీ మేనిఫెస్టో అద్భుతమని స్వయంగా జగనే చెప్పారని చంద్రబాబు గుర్తుచేశారు. నాడు సమైక్యాంధ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని సంపద సృష్టించి సంక్షేమ పథకాలను పేదలకు అందించామని చంద్రబాబు అన్నారు. నాలెడ్జ్ ఎకానమీకి ఐటీ నాంది పలుకుతుందని ఆనాడే చెప్పామని సంస్కరణలకు సాంకేతిక జోడించి ముందుకు వెళ్లామని వివరించారు. విభజన జరిగిన తర్వాత పరిపాలన, ప్రభుత్వ విధానాల ద్వారా ఎవరికీ ఇబ్బంది లేకుండా చేశామని.. నవ నిర్మాణ దీక్ష పేరుతో నిర్దిష్ట లక్ష్యాలు పెట్టుకుని ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కృషిచేసినట్లు వివరించారు. సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ దిశగా ముందుకెళ్లామని పేర్కొన్నారు. విభజన వేళ ఆంధ్రప్రదేశ్‌కు రూ.1.10 లక్షల కోట్ల అప్పు వచ్చిందని రూ.16వేల కోట్లు లోటు బడ్జెట్ ఉందన్నారు. అయినా కూడా సవాళ్లను అధిగమించి 2029 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని గుర్తు చేశారు. 2029 నాటికి ఏపీ నంబర్ వన్‌గా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఆనాడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మనమే నెంబర్ వన్‌గా నిలిచామని 2015లో రెండో స్థానంలో ఉండగా 2016, 2017, 2018, 2019 తర్వాత కూడా అగ్రస్థానంలో ఉన్నామని చంద్రబాబు తెలిపారు. ఈరోజు ఎఫ్‌డీఏలో రాష్ట్రం అధమ స్థానంలో ఉందన్నారు. ఐటీ ఎక్స్‌పోర్ట్స్‌లో 0.02 శాతంగా ఉందని అదే తెలంగాణ రాష్ట్రంలో ఐటీ ఎగుమతులు రూ.1.83 లక్షల కోట్లుగా ఉన్నాయన్నారు. జగన్ పాలనలో యువత నిర్వీర్యం అయిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

## తెలంగాణ ప్రజల బాధను సోనియా అర్థం చేసుకున్నారు

అధికారులు బదిలీలు, పోస్టింగులకు సంబంధించి జాతీయ ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణతోపాటు ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరాం రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారుల(సీఈవో)కు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు తమ సొంత జిల్లాల్లో విధులు నిర్వర్తించకూడదని స్పష్టం చేసింది. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న పోస్టులో మూడేళ్లకు మించి పనిచేయకూడదని ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో తమ బంధువులు ఎవరు లేరని, తమపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల నుంచి డిక్లరేషన్ తీసుకోవాలని సూచించింది. ఈ నిబంధనలు డీఈవోలు, డిప్యూటీ డీవోలు, ఆర్ఓ, ఏఆర్ఓ, ఈఆర్ఓ, ఏఈఆర్ఓతోపాటు కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, అన్ని స్థాయిల్లోని పోలీసులు అధికారులకు వర్తిస్తాయని స్పష్టం చేసింది. క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న అధికారులను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఆదేశాల్లో పేర్కొంది. అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించి జులై 31లోగా ఈసీకి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. కాగా, తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ లేదా డిసెంబర్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. దీంతో ఇప్పటికే అధికార బీఆర్ఎస్ పార్టీతోపాటు ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఇప్పట్నుంచే ఎన్నికల ప్రచారానికి సిద్ధమైపోయాయి. మరోవైపు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో వైఎస్ షర్మిల, బీఎస్పీ పార్టీతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఇక ఎంఐఎం పార్టీ కూడా ఈసారి ఎక్కువ స్థానాల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతుండటం గమనార్హం. దీంతో ప్రధాన పార్టీల మధ్య తీవ్ర పోటీనే ఉండే అవకాశం ఉంది.

## ప్రతిపక్షాలు అమ్ముడుపోతేనే వైఎస్ఆర్‌టీపీ పుట్టింది

ఉద్యమ ఆకాంక్షలు, ఆశయాలు కనుమరుగవుతున్నాయని అన్నారు. దొరల పాలన మళ్లీ వచ్చిన వేళ, ప్రతిపక్షాలు అమ్ముడుపోయిన సమయంలో పుట్టిందే వైఎస్సార్ తెలంగాణ పార్టీ అని ఆమె వివరించారు. నియామకాల కోసం మొట్టమొదటి సారిగా పోరాటం చేసింది తామేనని అన్నారు. అన్నం మెతుకులు ముట్టకుండా పోరాటం చేసి.. గెలిచి, నిలిచామన్నారు. నిరుద్యోగ దీక్షలతో సర్కారు మెడలు వంచి నోటిఫికేషన్లు ఇప్పించిందని చెప్పారు. కాంట్రాక్టు కార్మికులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పక్షాన నిలబడింది కూడా తామేనని పేర్కొన్నారు.

### నిస్వార్థంగా ఉద్యమించి 3800 కిలో మీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేపట్టాం

నిధులు పక్కదారి పడుతుంటే, తెలంగాణ సంపద కేసీఆర్ కుటుంబం చేతిలో బందీ అయితే ప్రశ్నించే గొంతుకగా నిలిచింది కూడా తామేనని వైఎస్ షర్మిల వెల్లడించారు. రాష్ట్రాన్ని 5 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేస్తే.. ఎదురు నిలిచి, ప్రశ్నించింది కూడా తానేనని వివరించారు. అక్రమ అరెస్టులతో, పోలీసు లాఠీలతో, అక్రమ నిర్బంధాలతో హింసించినా.. మొక్కవోని దీక్షతో పోరాటం చేశామన్నారు. నీటి వాటాల్లో అన్యాయం జరిగితే, కాళేశ్వరంతో వేల కోట్లు దోచుకుంటే.. నిస్వార్థంగా ఉద్యమించి 3800 కిలో మీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేపట్టామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను ఎండగట్టింది తామేనన్నారు. రుణమాఫీ, డబుల్ బెడ్ రూం ఇండ్లు, పోడు పట్టాలు, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, మూడెకరాల భూమి, వడ్డీ లేని రుణాలు, కేజీ టు పీజీ ఉచిత విద్యపై గొంతెత్తి ప్రశ్నించింది కూడా తమ పార్టీనే అని షర్మిల స్పష్టం చేశారు. ఉద్యమ ఆకాంక్షలు నెరవేరాలంటే మళ్లీ మరో ఉద్యమం జరగాలని.. సర్కారు మారితేనే బతుకులు మారుతాయని చెప్పారు. మళ్లీ వ్యవసాయం పండుగ కావాలన్నా, సొంతింటి కల నెరవేరాలన్నా, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్ అమలు కావాలన్నా వైఎస్సార్ సంక్షేమ పాలన రావాలన్నారు. జలయజ్ఞం ద్వారా జలసిరులు కురవాలని, అర్హులకు పోడు పట్టాలు అందాలని, పేదలకు భూములు దక్కాలని ఆశాభావం వ్యక్తం చేశారు. దళిత, బీసీ, మైనార్టీలకు న్యాయం జరగాలని, ప్రజలు అభివృద్ధి బాట పట్టాలని, సబ్బండ వర్గాలకు సంక్షేమం చేరాలని... ఇందుకోసం వైయస్ఆర్ బిడ్డ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని వైఎస్ షర్మిల వివరించారు.

## ఆగి ఉన్న గూడ్స్‌ను ఢీకొన్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్

భువనేశ్వర్ (ప్రశ్న న్యూస్) సూపర్ ఫాస్ట్ ఎక్స్ రైలు కోరమాండల్ ఎక్స్ ప్రెస్‌కు ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. జూన్ 2వ తేదీ శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో ఒడిశా రాష్ట్రం బాలాసోర్ ప్రాంతంలో గూడ్స్ రైలును ఢీకొట్టింది. 100 కిలోమీటర్ల వేగంతో వెళుతున్న ఈ రైలు గూడ్స్ రైలును ఢీకొనటంతో 3 స్లీపర్ కోచ్ లు మినహా మిగిలిన అన్ని బోగీలు పట్టాలు తప్పాయి.ప్రాథమిక సమాచారం ప్రకారం ఏడు బోగీలు ఒకటికి ఒకటి ఢీకొని భారీగా దెబ్బతిన్నాయి. ప్రమాదంలో 50 చనిపోయినట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కాగా, 300 మందికిపైగా గాయపడినట్లు సమాచారం. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. బాధితుల సమాచారం కోసం ఎమర్జెన్సీ కంట్రోల్ రూం నెంబర్ 06782262286కు ఫోన్ చేయాలని అధికారులు తెలిపారు.ప్రమాదం విషయం తెలిసిన వెంటనే.. రైల్వే అత్యవసర విభాగాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు చిక్కుకున్నట్లుగా తెలుస్తోంది. కోరమండల్ ఎక్స్ ప్రెస్ చెన్నై నుంచి కోల్ కతా వెళుతోంది. ఒడిశా రాష్ట్రం బాలాసోర్ రైల్వే స్టేషన్ సమీపంలో ప్రమాదం జరిగింది. మృతుల సంఖ్య పెరగొచ్చని చెబుతున్నారు అధికారులు.

రెండు రైళ్లు ఒకే లైన్‌లో రావడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు చెబుతున్నారు. సిగ్నల్ లోపం కారణంగా రెండు రైళ్లు ఒకే ట్రాక్ పై వచ్చి ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో కోరమాండల్ ఎక్స్ ప్రెస్ రైలు భారీగా ధ్వంసం అయింది. సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను హుటాహుటిన సమీపంలోని ఆస్పత్రులకు తరలిస్తున్నారు.
కాగా, కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదానికి గురికావడంపై పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమ రాష్ట్రం నుంచి ప్రయాణికులతో వెళ్తున్న రైలు బాలేశ్వర్ వద్ద ఈ సాయంత్రం గూడ్స్ రైలును ఢీకొట్టిందని తెలిపారు. తమ రాష్ట్రానికి చెందిన వారి క్షేమం కోసం ఒడిశా ప్రభుత్వం, సౌత్ ఈస్ట్రన్ రైల్వేతో సమయన్వయం చేస్తున్నట్లు తెలిపారు. ఇందు కోసం ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. అవసరమైనవారు 033- 22143526/ 22535185 నెంబర్లకు కాల్ చేయాలని సూచించారు. పశ్చిమ బెంగాల్-ఒడిశా-ఆంధ్రప్రదేశ్-తమిళనాడు రాష్ట్రాల మీదుగా రాకపోకలు సాగించే ఈ రైలు షెడ్యూల్ ప్రకారం ప్రతి రోజూ షాలిమార్‌లో మధ్యాహ్నం 3.20 గంటలకు బయల్దేరుతుంది. సంత్రగాచి జంక్షన్, ఖరగ్‌పూర్ జంక్షన్, బాలేశ్వర్, భద్రతక్, జాస్పూర్ కే రోడ్, కటక్, భువనేశ్వర్, ఖుర్దా రోడ్, బ్రహ్మపూర్, విశాఖపట్నం, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ మీదుగా మరుసటి రోజు సాయంత్రం 4.50 గంటలకు చెన్నైకు చేరుకుంటుంది.

# కేంద్రం నిధులిస్తూంటే నలుగురు దోచుకుంటున్నారు

అన్నారు. కేసీఆర్ మూర?త్వ పాలనలో తెలంగాణ అధోగతి పాలైందన్నారు. ఏ వర్గాన్ని కదిలించినా కష్టాలు, కన్నీళ్లే కారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ బంగారమైతే అన్ని వర్గాలు అసంత్రుప్తితో ఎందుకున్నాయో సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ జెండాను ఆవిష్కరిస్తూ తెలంగాణ సాధన కోసం బీజేపీ చేసిన పోరాటాలను, అమరుల బలిదానాలను స్మరించుకున్నారు.రామగుండం ఫ్యాక్టరీ కోసం 6 వేల 338 కోట్లు, జాతీయ రహదారుల కోసం 1.10 లక్షల కోట్లు, ధాన్యం కొనుగోళ్ల కోసం లక్ష కోట్లకుపైగా చెల్లించాం. మొత్తంగా 4 కోట్ల ప్రజల కోసం 9 ఏళ్లలో 4 లక్షల కోట్లు కేటాయించింది. తెలంగాణలో సంపదను స్రుష్టించేందుకు లక్షల కోట్లు కేటాయిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదు. కేంద్ర పథకాలను అమలు చేయడం లేదని బండి సంజయ్ విమర్శించారు. మరోవైపు దేశాన్ని అభివృద్ధి చేసేందుకు మోదీ ప్రభుత్వం అహర్నిశలు క్రుషి చేస్తోంది. ఆర్థిక ప్రగతిలో దూసుకుపోతోంది. ఇంగ్లండ్ ను దాటి ఆర్థిక ప్రగతిలో 5వ స్థానానికి చేరుకుంది. 2047 నాటికి నెంబర్ వన్ కావడమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. తెలంగాణలో మాత్రం అందుకు భిన్నంగా మూర?త్వ పాలన కొనసాగుతోంది. కేంద్రం 4 కోట్ల ప్రజల కోసం 4 లక్షల కోట్ల రూపాయలను కేటాయిస్తే కేసీఆర్ మాత్రం నలుగురి కోసం పంచుకుంటూ తెలంగాణ సమాజాన్ని గాలికొదిలేసింది. అభివృద్ధిపై చర్చకు రమ్మని అడుగుతుంటే చర్చకు రాకుండా కేసీఆర్ పారిపోతున్నారని కేసీఆర్‌పై మండిపడ్డారు.కేసీఆర్ పాలనలో తెలంగాణ బంగారమైతే రాష్ట్రంలో ఏ మారుమూలకు పోయి ఏ రైతన్నను పలకరించినా ఎందుకు కన్నీళ్లే కారుస్తున్నారో చెప్పాలని డిమాండ చేసారు. ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు బీజేపీ ప్రజా సంగ్రామ యాత్ర చేసింది. వాళ్ల బాధలను పంచుకుంది. సమస్యలన్నీ తెలుసుకున్నాకే బీజేపీ అధికారంలోకి వచ్చాక ఉచిత విద్యను అందిస్తామని ప్రకటించాం. ఎందుకంటే విద్య కోసం ఒక్కో కుటుంబం సగటున రూ.లక్ష ఖర్చు చేస్తోంది. వాళ్లపై ఎనలేని భారం పడుతోంది. ప్రభుత్వ స్కూళ్లను చూస్తే అధ్వాన్నంగా మారాయి. కనీస వసతుల్లేవ్? చాక్ పీసులకు కూడా డబ్బుల్లేని దుస్థితి. ప్రభుత్వ స్కూళ్లను ఆధునీకరించి ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా తీర్చిదిద్దుతాం. 25 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రైవేట్ కాలేజీల్లో చదివే విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వడం లేదు. అందుకే బీజేపీ అధికారంలోకి రాగానే ఫీజు రీయంబర్స్ మెంట్లు బకాయిల్లేకుండా చెల్లిస్తాం. ప్రతి ఏటా ముందుగానే ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లిస్తాం. ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదువుకునే విద్యార్థులపై భారం పడకుండా చూస్తామని హామీ ఇచ్చారు.పేదలందరికీ ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని అందిస్తాం. ఎందుకంటే.. ఈరోజు సగటున ఒక్కో కుటుంబం 50 వేల నుండి లక్ష రూపాయలు ఖర్చు చేస్తోంది. పెద్ద పెద్ద రోగాలొస్తే వైద్యం చేయించుకునే పరిస్థితి లేకుండా పోయింది. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి చికిత్స చేయించుకోలేక ప్రాణాలు గాల్లో కలిసే దుస్థితి ఏర్పడింది. అందుకే ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తాం. ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని అందిస్తామని హామీ ఇస్తున్నాం. అట్లాగే నిలువ నీడలేని పేదలు ఎంతోమంది ఉన్నరు. కిరాయిలు కట్టలేక అల్లాడుతున్నరు. అందుకే బీజేపీ అధికారంలోకి రాగే అలాంటి వారందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇస్తున్నాం. అకాల వర్షాలతో రైతులు ఇబ్బంది పడుతుంటే ఏనాడూ కేసీఆర్ ప్రభుత్వం ఆదుకోలేదు. ఇటీవల ఎకరాకు రూ.10 వేలు సాయం చేస్తానని హామీ ఇచ్చినా 5 పైసలు కూడా సాయం చేయలేదు. ఉచితంగా యూరియా, విత్తనాలు ఇస్తానని మాట తప్పారు. రుణమాఫీని అమలు చేయడం లేదు. అందుకే బీజేపీ అధికారంలోకి రాగానే రైతును ఆదుకుంటాం. ఫసల్ బీమా పథకాన్ని అమలు చేసి పంట నష్టపోయిన రైతుకు సాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ అధికారంలోకి రాగే ఖాళీ ఉద్యోగాలను పూర్తిస్థాయిలో భర్తీ చేస్తాం. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ను విడుదల చేస్తాం.వస్తుంటే ఎక్కడ చూసినా కేసీఆర్ హోర్డింగ్స్ కన్పిస్తున్నయ్. యాడ్స్ కన్పిస్తున్నయ్... ప్రచారం కోసం వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. సీఎంఓ నుండి పంపిన స్క్రిప్ట్ ప్రకారమే ప్రచారం చేయాలంటూ ఉద్యోగులపై ఒత్తిడి తెస్తున్నారు. చివరకు పోలీసులను కూడా మఫ్టీలో వెళ్లి ప్రచారం చేయాలని, లేనిపక్షంలో ప్రమోషన్లు ఇవ్వబోమంటూ బెదిరించే స్థాయికి కేసీఆర్ ప్రభుత్వం చేరుకుంది. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ నలుగురి చేతిలో బందీ అయ్యింది.

తెలంగాణ బంగారమైతే రైతుల ఆత్మహత్యల్లో ఎందుకు అగ్రస్థానంలో ఉంటుంది. ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటరు? జీతాలు రాక ఆర్టీసీ ఉద్యోగులెందుకు చనిపోతున్నరు? 317 జీవోవల్ల ఉద్యోగులెందుకు చెట్టుకొకరై నేలరాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారి ఉద్యమకారులంతా తెలంగాణ ఉద్యమాలను గుర్తుకు చేసుకోండి. మిలియన్ మార్చ్, వంటా వార్పు, సకల జనుల సమ్మె స్ఫూర్తితో పోరాడదం బీజేపీతో కలిసి రావాలని కోరుతున్నా. బీఆర్ఎస్ పార్టీని అంతమొందించడమే లక్ష్యంగా బీజేపీ చేసే పోరాటాలకు కలిసి రావాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

## వారాహి వాహనంతో ప్రజల్లోకి పవన్ కల్యాణ్

నర్సాపురం, భీమవరంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర కొనసాగుతోందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. జనసేన నేతలు నేడు సమావేశమై చర్చించిన అనంతరం వారాహి రూట్ మ్యాప్ విడుదల చేశారు. క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకునేందుకు, అధిక సమయం ప్రజల మధ్య గడిపేలా జనసేన నేతలు రూట్ మ్యాప్ సిద్ధం చేశారు.ప్రతి నియోజకవర్గంలో పవన్ ప్రజల మధ్య అధిక సమయం గడపాలన్న ఆయన కోరిక మేరకు జనసేన నేతలు చర్చించి వారాహి రూట్ మ్యాప్ తయారు చేశామన్నారు నాదెండ్ల. క్షేత్ర స్థాయిలో ప్రజలు ఏ సమస్యలతో బాధ పడుతున్నారో తెలుసుకునేందుకు వారాహి యాత్ర దోహదం చేస్తుందన్నారు. పార్టీకి సంబంధించిన నేతలు, వీర మహిళలు సైతం వారాహి యాత్రలో పాల్గొని పవన్ కళ్యాణ్ కు సహకారం అందించాలని కోరారు. రాష్ట్రంలో మార్పు కోసం, ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు చేస్తున్న ప్రయత్నం అన్నారు. ఇది ఎన్నికల ప్రచారం కాదని, ప్రజలకు మరింత దగ్గర కావాలని పవన్ వారాహి యాత్రకు శ్రీకారం చుట్టనున్నారని నాదెండ్ల మనోహర్ చెప్పారు. పవన్ కళ్యాణ్ త్వరలో చేపట్టే వారాహి యాత్రపై ఉభయ గోదావరి జిల్లాల పార్టీ అధ్యక్షులు, పి.ఎ.సి. సభ్యులతో మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నాదెండ్ల మనోహర్ శుక్రవారం మధ్యాహ్నం సమావేశమై చర్చించారు.

పవన్ యాత్రకు ఆటంకం కలగకుండా ఏర్పాట్లు చేయాలని జనసేన శ్రేణులకు నాదెండ్ల సూచించారు. ఏపీలో ఎన్నికల ప్రచారం కోసం పవన్ కల్యాణ్ వారాహి వాహనం తయారుచేయించారు. ప్రచార వాహనం వారాహితో పవన్ ప్రజల్లోకి వెళ్తారని జనసేన నేతలు పలుమార్లు చెప్పారు. కానీ అందుకు అనువైన సమయంగా భావించి త్వరలోనే వారాహితో పవన్ కళ్యాణ్ ప్రజల్లోకి వెళ్లనుండటంపై ఆ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గోదావరి జిల్లాలతోనే పవన్ వారాహి అందుబాటులోకి రానుందని తెలుస్తోంది.

# తెలంగాణ ప్రజల బాధను సోనియా అర్థం చేసుకున్నారు

బాధను అర్థం చేసుకున్న సోనియా గాంధీకి ధన్యవాదాలు. తెలంగాణ ప్రజలను అందరూ మోసం చేశారు. తెలంగాణ ప్రజల సమస్యలను ఎవరూ వినలేదు, పట్టించుకోలేదు. సోనియా మాత్రం తెలంగాణ ప్రజలను అర్థం చేసుకున్నారు. విప్లవకారులు కూర్చున్నందుకు ఈ వేదిక వెలిగిపోతోంది. తెలంగాణ ప్రజల బాధలు చూసి రాష్ట్రం ఏర్పాటు చేశాం. రాజ్యాంగ పరిధిలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశాం. రాజ్యాంగానికి వ్యతిరేకంగా తెలంగాణ ఏర్పాటు జరిగింది అనడం పూర్తిగా హాస్యాస్పద'మని లోక్ సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ అన్నారు.

### 9 ఏళ్లు గడిచాయి, రాష్ట్ర పరిస్థితులు మాత్రం మారలేదు

తెలంగాణ ఏర్పడి తొమ్మిదేళ్లు గడిచినందుకు సంతోషంగా ఉందన్న మీరా కుమార్ ఈ 9 సంవత్సరాల్లో తెలంగాణలో పరిస్థితులు మారనందుకు దుఃఖంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రైతుల సమస్యలు, కార్మికుల సమస్యలు అలాగే ఉన్నాయని తెలిపారు.

హైదరాబాద్ నుంచి కాస్త పక్కకి వెళ్లి చూస్తే తెలంగాణలో ఉన్న పరిస్థితులు తెలుస్తాయని చెప్పారు. రాష్ట్రంలో పరిస్థితులు చూసి సోనియా, రాహుల్ బాధ పడుతున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ బాధలు మార్చడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకోస్తామని అన్నారు. అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లాలన్నదే కాంగ్రెస్ పార్టీ ఆలోచనగా పేర్కొన్నారు. ఎప్పుడు పిలిచినా ఒక్క కాల్ చేయగానే తెలంగాణకి వస్తానని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకురావాలని లోక్ సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ రాష్ట్ర నాయకత్వానికి సూచించారు.

### తెలంగాణ బోనం ఎత్తుకున్న మీరా కుమార్

గాంధీ భవన్ లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి మీరా కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె బోనం ఎత్తుకున్నారు. వేదికపై మీరా కుమార్ జై తెలంగాణ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మాణిక్ రావు ఠాక్రే, ఏఐసీసీ సెక్రటరీలు నదీమ్ జావిద్, రోహిత్ చౌదరి, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ ఎంపీ వీహెచ్ సహా పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# చేరికల కమిటీ చెర్మెన్ గా ఈటల పెల్యూర్.?

**- అసలు కారణమేంటి.?**
**- బీజేపి నాయకత్వ తీరుపై గుర్రుగా ఉన్న ఈటల**
**- టికెట్ హామీ ఇవ్వలేక పోవడమే చేరికలకు మొగ్గు చూపని నాయకులు.**
**- పోగులేటి జూపల్లితో జత కట్టే అలోచనలో ఈటెల**
**- అన్ని పార్టీలలో పెరుగుచున్న అసంతృప్తులు, ఆశావాహులు**
**- టికెట్ రాని పక్షంలో పక్కదారు త్రోక్కేందు దారులు వెతుకుంటున్న నాయకులు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గులాభి పార్టీ నుండి అవమానకర రీతిలో బయటకు వచ్చిన ఈటల రాజేందర్ బీజేపీలో చేరి హుజురాబాద్ ఉప ఎన్నికల్లో విజయం సాధించి కేసీఆర్ కు గట్టి దెబ్బ కొట్టారు. పార్టీ పుట్టుక నుండి కేసీఆర్ తో పాటు చాలా కాలం క్యాబినెట్ లో పని చేసిన అనుభవం ఉన్న ఈటల రాజేందర్ బీఆర్ఎస్ పార్టీ నేతలను బీజేపీ లోకి తీసుకు వస్తారని, ఇతర పార్టీల నేతలను ఆకర్షించడంలో కీలక భూమిక పోషిస్తారని బీజేపి భావించిన బీజేపీ అధినాయకత్వం చేరికల కమిటీ చైర్మన్ గా ఈటల రాజేందర్ కు అవకాశం ఇచ్చింది.అలాగే బీజేపిలో ఆయనకు ప్రత్యేక స్థానం ఇచ్చి ఆయన పైన బీజేపీ ఎన్నో ఆశలు పెట్టుకుంది. పార్టీని బలోపేతం చేయడానికి దోహదం చేస్తాడని, కీలక నాయకులను బీజేపి లోకి తెస్తాడని భావించింది. కాని బీజేపి నాయకత్వం ఆశించినంత మేరకు ఈటల సఫలం కాలేక చేరికల కమిటీ చైర్మన్ గా ఈటల ఫెయిలయ్యారు. అయితే ఈటల రాజేందర్ చేరికల విషయంలో ఎందుకు ఫెయిలయ్యారు. అసలు బీజేపీలో ఏం జరుగుతుంది అన్నది ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చగా మారింది. ఇతర పార్టీల్లో ఉన్న కీలక నాయకులను బీజేపిలోకి తీసుకురావడానికి ఈటల రాజేందర్ అనేక మంది నాయకులతో చర్చలు జరిపారు. అయితే ప్రతి చర్చలోను ఈటల రాజేందర్ వారు ఆశించిన మేరకు హామీ ఇవ్వలేక పోతున్నారు.

వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, పార్టీ మారాలని భావిస్తున్న ఆశావహులు టికెట్ హామీ ఇస్తే వారు బీజేపీ బాట పట్టే అవకాశం ఉంది. అయితే ఈటల రాజేందర్ బీజేపిలోకి వచ్చే నేతలకు టికెట్ హామీ ఇవ్వలేక పోతున్నారు. పార్టీ చీఫ్ గా ఉన్న బండి సంజయ్ అనుమతి లేకుండా ఈటల రాజేందర్ ఎవరికి టిక్కెట్ హామీ ఇవ్వలేక పోతున్నారు అంతేకాక బీజేపిలో టికెట్ల విషయానికి వస్తే నిర్ణయ భాధ్యతలన్ని అధిష్టానానిదే కావడం మరో విషయం. ఇక ఇలాంటి పరిస్థితుల్లో టికెట్లు హామీ ఇవ్వడం సాధ్యం కాని విషయం కాగా టికెట్ హామీ లేకుండా కీలక నేతలెవరు పార్టీ మారే సాహసం చేయలేక పోతున్నారు. ఈ పరిస్థితులే ఈటల రాజేందర్ ఫెయిల్ కావడానికి ప్రధాన కారణమని రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతుడడం విశేషం.

తెలంగాణ రాజకీయాల్లో గత కొంత కాలంగా చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆసక్తిని రేపుతున్నాయి. వివిధ పార్టీల్లో అసంతృప్తులు, ఆశావాహులు తమకు కలిసివచ్చే అనువైన వేదికల కోసం అన్వేషణను ముమ్మరం చేశారంటు జరుగుతున్న ప్రచారం వేడిని పుట్టిస్తుంది. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి సస్పెండైన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులు తీసుకోబోయే నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో వీరితో పాటు కలిసి నడవబోతున్న నేతలెవరంటు రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే పొంగులేటి, జూపల్లి ద్వయానికి గాలం వేసేందుకు ఇటు బీజేపీ అటు కాంగ్రెస్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి.

### పొంగులేటి, జూపల్లి బాటలో ఈటల ?

ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల ఫలితాలతో తెలంగాణ రాజకీయం మరింత వేడెక్కింది. ఎన్నికలకు మరో ఐదు నెలలే గడువు ఉండటంతో రాజకీయ నేతలంతా తమ స్థానాలను సర్దుబాటు చేసుకునే ప్రయత్నాలు ముమ్మురం చేశారు ఈ క్రమంలో తమ లక్ష్యాలు, ప్రాధాన్యతలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. దీంతో కేసీఆర్ టార్గెట్‌గా ఉన్న నేతలంతా ఏకం అయ్యే ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చ ఇటీవల ప్రధానంగా వినిపిస్తోంది. ఈ క్రమంలోనే ఈటల రాజేందర్ పేరు మళ్లీ మళ్లీ తెరపైకి వస్తోంది. జూపల్లి, పొంగులేటి బాటలోనే ఈటల వెళ్తారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. బీజేపీ విషయంలో అసంతృప్తితో ఉన్న ఈటల త్వరలో పార్టీ మారడం ఖాయం అనే చర్చ వినిపిస్తూనే ఉంది. ఇదిలా ఉండగా ఒక వేళ ఈటల బీజేపీని వీడితే ఆయన ఒక్కరే వెళ్తారా లేక ఆయన వెనుక వెంట నడిచే నేతలెవరు అనేది ఇటు బీజేపీతో పాటు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది.



### ఈటల వెంట ఆ ఫైర్ బ్రాండ్

కేసీఆర్‌ను ఓడించడమే టార్గెట్‌తో బీజేపీలో చేరిన వారి లిస్ట్ పెద్దదే. అలాంటి వారిలో ఈటల, విజయశాంతి ప్రధానమైన వారు. గతంలో కేసీఆర్‌కు అత్యంత సన్నిహితంగా ఉన్న ఈటల, విజయశాంతి ఆ తర్వాత కేసీఆర్ తమను మోసం చేశాడని ఆరోపిస్తు పార్టీ నుంచి బయటకు వచ్చారు. అయితే వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌ను ఓడించేందుకు పొంగులేటి, జూపల్లి, కోదండరామ్ వంటి నేతల ప్రయత్నాలు చేస్తుంటే వారి వెంటే ఈటల వెళ్లబోతున్నారనే, ఈటల బాటలోనే విజయశాంతి కూడా వెళ్తున్నారనే టాక్ పొలిటికల్ కారిడార్‌లో గుప్పుమంటోంది. ఏ మాత్రం ఛాన్స్ లభించినా కేసీఆర్‌పై విరుచుకుపడే విజయశాంతి గత కొంత కాలంగా బీజేపీలో అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఓ సందర్భంలో బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై ఆమె బహిరంగంగానే అసంతృప్తిని వెల్లగక్కడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ టార్గెట్‌గా నేతలంతా ఏకమైతే ఆ టీమ్‌లో చేరేందుకు విజయశాంతి సిద్ధంగా ఉన్నారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# రేవంత్ రెడ్డిలా డబ్బులు పంచడం, పార్టీలు మారడం నాకు చేతకాదు

## - బండి సంజయ్ సెటైర్లు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి లాగా ఓటుకు నోటు కేసులో డబ్బులు పంచడం, పార్టీలు మారడం తనకు చేతకాదని బీపేజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కామెంట్లు చేశారు. రేవంత్ రెడ్డి పార్టీని ఎలా నడుపుతున్నారు. అదే పార్టీకి చెందిన జానారెడ్డి, కోమటిరెడ్డి, జగ్గారెడ్డిని అడిగితే తెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఎవరి చెప్పు చేతల్లో ఉందో కూడా వాళ్లు చాలా బాగా చెబుతారంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. హుజూరాబాద్, దుబ్బాక, జీహెచ్ఎంసీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచామని, పార్టీ నడపరాకుంటే ఎలా గెలుస్తామంటూ బండి సంజయ్ ఫైర్ అయ్యారు. తాము గెలుపు పరంపరను కొనసాగిస్తుంటే.. కాంగ్రెస్ మాత్రం ఓటమి పరంపను కొనసాగిస్తుందని అన్నారు. తమ దగ్గర సీనియర్లే బాస్ లు అని.. అదే హస్తం పార్టీలో సీనియర్లు హోంగార్డులు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఎందుకు క్యాండిడేట్లు దొరకట్లేదంటూ ప్రశ్నించారు. అలాగే సొంత పార్టీ నేతలపై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం తనకు చేతకాదంటూ రేవంత్ రెడ్డికి చురకలు అంటించారు.



### తెలంగాణ ఆవిర్బావ దినోత్సవ వేడుకలకు అసదుద్దీన్ ఎందుకు రాలేదు?

బీజేపీ పార్టీ ఎక్కడ ఉందో సీఎం కేసీఆర్ ను, ఆయన కుమారుడైన మంత్రి కేటీఆర్ ను అడగాలి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఉందో, బీజేపీ ఉందో చీటర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే తెలిసిపోయిందని అన్నారు. తమది కుటుంబ పార్టీ కాదని.. తండ్రి పేరు చెప్పుకొని కుమారుడు, కూతుర్లు సీఎంలు కాలేరంటూ విమర్శించారు. ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో ఎందుకు పాల్గొనలేదో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు చెప్పారని డిమాండ్ చేశారు. ఎంఐఎం పార్టీని నిజమైన ముస్లింలు వ్యతిరేకించాలన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జెండా ఎగుర వేయని వాళ్లకి రాష్ట్రంలో పోటీ చేసే అర్హత కూడా లేదని చెప్పారు. జెండా ఎగుర వేయనందుకు.. దారుస్సలాంను స్వాధీనం చేసుకొని తాళం వేయాలని సవాల్ విసిరారు. తాము అధికారంలోకి వచ్చాక దారుస్సలాంను స్వాధీనం చేసుకొని పేద ముస్లింలకు ఇచ్చేస్తామంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వల్లే ఇదంతా సాధ్యమైంది

సెప్టెంబర్ 17వ తేదీన విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించామని బండి సంజయ్ గుర్తు చేశారు. తెలంగాణ ఆవిర్భవాన్ని కూడా అధికారికంగా నిర్వహించామని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వల్లే ఈ వేడుకలు విజయవంతంగా పూర్తి చేయగలిగామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మరీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహించారని వివరించారు. బీఆర్ఎస్ అండగా ఎంఐఎం ఉందని బీఆర్ఎస్ కారు స్టీరింగ్ కూడా మజ్లిస్ పార్టీ చేతిలోనే ఉందంటూ బండి సంజయ్ మూడ్రోజుల క్రితమే షాకింగ్ కామెంట్లు చేశారు.

ఎంఐఎం పార్టీకి హైదరాబాద్ మినహా మరెక్కడా పోటీ చేసే దమ్ము లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి ఎంఐఎం కొమ్ము కాస్తుందని అన్నారు. ముస్లింలను ఓటు బ్యాంకుగా మార్చి.. వారి జీవితాలను ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీ పెద్దది చేయాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తున్నాయంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## శ్రీ పద్మావతి చిన్న పిల్లల హృదయాలయం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి

**తిరుపతి, :** శ్రీ పద్మావతి చిన్న పిల్లల హృదయాలయం, శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవనాల నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీటీడీ ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులు చాలా వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఆసుపత్రిలో ఆరు రకాలైన సూపర్ స్పెషాలిటీ సేవలను అందించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ఇందుకు అవసరమైన డాక్టర్లు , సిబ్బందిని నియమించుకుని , అత్యాధునిక వైద్య పరికరాలు కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు.

హృదయాలయంలో జనరల్ వార్డులు, ఆపరేషన్ థియేటర్లను చూశారు. పిల్లల గుండె ఆపరేషన్ కోసం దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారితో ఆయన మాట్లాడారు. ఆసుపత్రిలో రోగులకు ఉచితంగా అందిస్తున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని అభినందించారు. డాక్టర్లు, సిబ్బంది నిబద్ధతతో వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఆసుపత్రి కార్పొరేట్ స్థాయి కంటే బాగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ రెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ భరత్ పాల్గొన్నారు .

## శ్రీవారి ఆలయంలో ఘనంగా జ్యేష్ఠాభిషేకం ప్రారంభం

**తిరుపతి :** తిరుమల శ్రీవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరుగనున్న జ్యేష్ఠాభిషేకం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది.

ఈ సందర్భంగా ఆలయంలోని సంపంగి ప్రదక్షిణంలో ఉన్న కల్యాణమండపంలో ఉదయం, సాయంత్రం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం ఋత్వికులు యాగశాలలో శాంతిహోమం నిర్వహించారు. శతకలశ ప్రతిష్ఠ ఆవాహన, నవకలశ ప్రతిష్ఠ ఆవాహన, కంకణ ప్రతిష్ఠ అనంతరం స్వామి, అమ్మవార్లకు అర్ఘ్యం, పాద్యం, ఆచమనీయం చేసి కంకణధారణ చేశారు. ఆ తరువాత శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారికి వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు.

ఇందులో వేదపండితులు శ్రీసూక్తం, భూసూక్తం, పురుష సూక్తం, నీలా సూక్తం, నారాయణసూక్తాలను పఠిస్తుండగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో ఉత్సవమూర్తులకు విశేషంగా అభిషేకం చేపట్టారు.

కాగా, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వజ్రకవచాన్ని అలంకరిస్తారు. సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులు వజ్రకవచంతో ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఇదిలా ఉండగా శనివారం ముత్యపుకవచంతో, ఆదివారం స్వర్ణకవచంతో స్వామి, అమ్మవార్లు భక్తులకు దర్శనమిస్తారు.

## ఏపీ ప్రజలకు ప్రభుత్వం బంపర్ ఆఫర్

**విశాఖపట్నం** ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తు న్న ఏపీఫైబర్ సంస్థ మరో మైలురాయి ని అదిగమించింది.ఫస్ట్ డే ఫస్ట్ షోతో వినియోగదారులకు ఫుల్ ఎంటర్టైన్మెం ట్ అందించేలా నూతన సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది.సిని మా థియేటర్ లో రిలీజ్ అయిన రోజే ఇంటిల్లిపాది వీక్షించేలా ఫస్ట్ డే ఫస్ట్ షోతో ప్రేక్షకుల ముందుకు తీసుకొ చ్చింది.ఈ సేవలను విశాఖలో మంత్రి అమర్ లాంఛనంగా ప్రారంభించారు. సినిమా విడుదలైన రోజే కేవలం 99 చెల్లించి సినిమా చూసే అవకాశం ప్రభుత్వం కల్పించడం అభినందనీ యమన్నారు. వినోదాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ నిర్ణ యం తీసుకున్నామన్నారు.

# పోలవరం ఎత్తు 41.15 మీటర్ల వరకేనా ?

**- ఆ మేరకే కేంద్రం నిధులిస్తుందన్న జీవీఎల్ !**

పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం త్వరలో రూ. 12 వేల కోట్ల రూపాయలు ఇస్తుందని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ప్రకటించారు. పోలవరంపై ఢిల్లీలో అత్యున్నత స్థాయి సమావేశం ముగిసిన తర్వాతి రోజే జీవీఎల్ నరసింహారావు ఈ ప్రకటన చేశారు. పోలవరం కోసం మొత్తంగా రూ. 12, 911 వేల కోట్లను కేంద్రం ఇవ్వబోతోందని ఆయన తెలిపారు. దీని వల్ల 41.15 ఎత్తులో నీటి నిల్వ చేసుకునేందుకు అవసరమైన నిధులను ఇవ్వబోతోందన్నారు. తొలిదశ పోలవరం నిర్మాణం, ధయాఫ్రం వాల్ మరమ్మతుల కోసం ఈ నిధులు ఇస్తోందన్నారు. త్వరలో కేంద్ర కేబినెట్‌లో నిర్ణయం తీసుకోబోతున్నారని ఆయన తెలిపారు. పోలవరంలో పూర్తి స్థాయి నీటి నిల్వ చేసుకునేలా అవసరమైన నిధులు, అనుమతులు, అంతరాష్ట్ర వివాదాలను కేంద్రం పరిష్కరిస్తుందని ప్రకటించారు.

# వైఎస్ భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్

**- పై కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు సీబీఐకి ఆదేశాలు**

వైఎస్ వివేకా హత్య కేసులో అరెస్ట్ అయిన వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై సీబీ? కోర్టులో విచారణ జరిగింది. బెయిల్‌పై కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ జూన్ 5కి వాయిదా వేసింది. వివేకా హత్య కేసులో ఐదు మంది నిందితులను సీబీఐ కోర్టు ముందు హాజరుపరిచింది. ఎర్ర గంగి రెడ్డి, సునీల్ యాదవ్, ఉమా శంకర్ రెడ్డి, శివ శంకర్ రెడ్డిను సీబీఐ కోర్టు ఎదుట హాజరుపరిచింది. భాస్కర్ రెడ్డి అనారోగ్య కారణంతో హాజరు కాలేకపోయారని న్యాయవాదులు తెలిపారు. విచారణకు అప్రూవర్ దస్తగిరి హాజరు కాలేదు. తదుపరి విచారణను 16వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.

**అప్పటికే అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్** అవినాష్ రెడ్డిని సీబీఐ అరెస్ట్ చేయకుండా తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ తీర్పు ఇచ్చింది. ఇందు కోసం నాలుగు షరతులు పెట్టింది. పూచీకత్తులతో పాటు ప్రతి శనివారం విచారణకు హాజరు కావాలని.. చెప్పకుండా విదేశాలకు వెళ్లవద్దని షరతులు పెట్టింది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డికి ముందుస్తు బెయిల్ మంజూరు అయింది. అరెస్టు చేసినట్లు అయితే రూ. 5 లక్షల పూచీకత్తుతో బెయిల్‌పై విడుదలకు సీబీఐకి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. జూన్ నెలాఖరు వరకు ప్రతి శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సీబీఐ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. సీబీఐకి అవసరమైనప్పుడు విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.

**అవినాష్ రెడ్డి సాక్ష్యాలను తుడిచేశారనేందుకు ఆధారాలు లేవన్న న్యాయమూర్తి** అవినాష్ రెడ్డి దర్యాప్తులో కలగజేసుకున్నారనేందుకు ఏ విధమైన ఆధారం లేదా ఆరోపణలు కూడా లేవని జస్టిస్ లక్ష్మణ్ తెలిపారు. సాక్ష్యాల్ని ధ్వంసం చేయడంలో కీలకపాత్ర పోషించినట్టుగా సీబీఐ అతనిపై అభియోగాలు మోపినా.వాటిని ఆన్ రికార్డ్ చేసేలా సీబీఐ రుజువు చేయలేకపోయిందని వెకేషన్ బెంచ్ స్పష్టం చేసింది. ఈ క్రమంలో అవినాష్ రెడ్డికి కస్టోడియల్ విచారణ అవసరం లేదని భావిస్తూ బెయిల్ మంజూరు చేసింది. ప్రతి శనివారం సీబీఐ కార్యాలయానికి ఉదయం 10 గంటల్నించి సాయంత్రం 5 గంటల మధ్యలో అవినాష్ రెడ్డి వెళ్లాలని, సీబీఐ దర్యాప్తుకు సహకరించాలని కోర్టు షరతులు విధించింది.

**న్యాయపోరాటం చేస్తున్న వైఎస్ వివేకా కుమార్తె సునీత** మరో వైపు తండ్రిని చంపిన వారికి శిక్ష పడేంత వరకూ వదిలి పెట్టబోనని న్యాయపోరాటం చేసేందుకు వైఎస్ సునీత సిద్ధమయ్యారు. గంగిరెడ్డి బెయిల్ పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఇప్పటికే సుప్రీంకోర్టులో సవాల్ చేసి..బెయిల్ రద్దు చేయించారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులోనూ వెకేషన్ బెంచ్ విచారణలు జరుగుతున్నందున .. సెలవులు అయిపోయిన తర్వాత అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ తీర్పును సునీత సుప్రీంకోర్టులో సవాల్ చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు

## రెండు సరికొత్త రికార్డులను సాధించిన విశాఖ పోర్టు

**- మే లో 49 కంటైనర్ నౌకలను హ్యాండిల్ చేసి రికార్డు**

విశాఖపట్నం పోర్టు అథారిటీ పరిధిలోని బీవోటి/ పీపీపీ ఆపరేటర్ గా ఉన్న విశాఖ కంటైనర్ టెర్మినల్ లో .. మే నెలలో అత్యధికంగా 61468 టీయూఈ (ꣲజఇబ) ల కంటైనర్లను హ్యాండిల్ చేసింది. మార్చి 2023లో హ్యాండిల్ చేసిన 56578 టీయూఈల కంటైనర్ల హ్యాండ్లింగ్ మాత్రమే ఇప్పటి వరకు రికార్డుగా ఉంది. విశాఖ కంటైనర్ టెర్మినల్ పొడవు 390 మీ, వెడల్పు 42 మీటర్లు కాగా.. 16 మీటర్ల డ్రాఫ్ట్ ను కలిగి ఉంది. అలాగే మే 2023లో 49 కంటైనర్ నౌకలను హ్యాండిల్ చేయడం ద్వారా విశాఖ కంటైనర్ టెర్మినల్ మరో మైలురాయిని అధిగమించింది. ఒకే నెలలో అత్యధిక కంటైనర్ నౌకలను హ్యాండిల్ చేసిన రికార్డును తిరగ రాసింది.

ఏప్రిల్ 2023లో విశాఖ కంటైనర్ టెర్మినల్ లో 42 కంటైనర్ షిప్పులను హ్యాండిల్ చేసింది. ఇప్పటి వరకు ఇదే ఒక నెలలో అత్యధిక కంటైనర్ నౌకలను హ్యాండిల్ చేసిన రికార్డుగా ఉంది. విశాఖపట్నం పోర్టు నూతన రికార్డులను సాధించటం పట్ల పోర్టు అథారిటీ చైర్మన్ డాక్టర్ ఎం. అంగముత్తు.. పోర్టు సిబ్బందిని, టెర్మినల్ ఆపరేటర్ ను ప్రశంసించారు. పోర్టు సిబ్బంది కలిసికట్టుగా పని చేయటం ద్వారా మరిన్ని కొత్త రికార్డులను తిరగ రాయవచ్చని పోర్టు చైర్మన్ ఈ సందర్భంగా ఉద్యోగులకు సూచించారు.

## పేద విద్యార్థులకు సహకారం

**- 'విద్యాధన్' ఉపకారం!**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఇంటర్ చదువుతున్న 120 మంది పేద విద్యార్థులకు 'విద్యాధన్' స్కాలర్‌షిప్‌లు విద్యాధన్ పేరిట సరోజిని దామోదరన్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌లు అందజేస్తోంది.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 2023 విద్యా సంవత్సరం ఇంటర్ చదువుతున్న 120 మంది పేద విద్యార్థులకు 'విద్యాధన్' స్కాలర్‌షిప్‌లు విద్యాధన్ పేరిట సరోజిని దామోదరన్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌లు అందజేస్తోంది. 90 శాతం మార్కులతో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. విద్యార్థుల కుటుంబ ఆదాయం ఏడాదికి రూ.2 లక్షలలోపు ఉండాలి.సరైన అర్హతలు గల అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చు. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు జూన్ 15, తెలంగాణ విద్యార్థులు జూన్ 20 వరకు దరఖాస్తు చేసుకోవాలి. రాత పరీక్షలు, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు ఇంటర్‌లో ఒక్కో విద్యార్థికి ఏడాదికి రూ.10 వేల చొప్పున, వారు డిగ్రీలో చేరితే రూ.10 వేల నుంచి రూ.60 వేల వరకు స్కాలర్‌షిప్‌లు అందచేస్తారు. మరిన్ని వివరాలకు 8367751309(ఏపీ), 6300391827(టీఎస్) అనే నంబరుకు ఫోన్ చేయవచ్చు.

వివరాలు..

**- విద్యాధన్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్- 2023 :** అర్హత: 90 శాతం మార్కులతో పదోవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. దివ్యాంగులకు పదోవ తరగతిలో కనీసం 75 శాతం ఉత్తీర్ణత ఉండాలి. విద్యార్థుల కుటుంబ ఆదాయం ఏడాదికి రూ.2 లక్షలలోపు ఉండాలి.స్కాలర్‌షిప్: ఇంటర్‌లో ఒక్కో విద్యార్థికి ఏడాదికి రూ.10 వేల చొప్పున, వారు డిగ్రీలో చేరితే రూ.10 వేల నుంచి రూ.60 వేల వరకు స్కాలర్‌షిప్ అందుతుంది.దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఎంపిక విధానం: రాత పరీక్షలు, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు.

**ముఖ్యమైన తేదీలు..** ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ: ఆంధ్రప్రదేశ్- 15.06.2023. తెలంగాణ- 20.06.2023.స్క్రీనింగ్ టెస్ట్ తేదీ:ఆంధ్రప్రదేశ్- 02.07.2023. తెలంగాణ- 09.07.2023.ఇంటర్వ్యూ/ పరీక్షల తేదీలు: ఆంధ్రప్రదేశ్: 16 - 31.07.2023 వరకు. తెలంగాణ: 26 - 31.07.2023 వరకు.

# అశ్విని హాస్పిటల్ గుర్తింపును రద్దు చేయాలి




**ఆత్మకూరు** పట్టణంలోని గౌడ్ సెంటర్ నందు ఉన్న అశ్విని హాస్పిటల్ రద్దు చేయాలని డాక్టర్ అనంత యాదవ్ ను అరెస్ట్ చేయాలని అశ్విని హాస్పిటల్ కు ఇచ్చిన ఆరోగ్య శ్రీ పథకాన్ని రద్దు చేయాలి. నల్లమల అటవీ ప్రాంత మండలమైన ఆత్మకూరు కేంద్రంలో నిర్వహిస్తున్న అశ్విని హాస్పిటల్ నందు పేద పేద ప్రజల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని సిపిఐ పార్టీ తాలూకా కార్యదర్శి కే శ్రీనివాసులు విమర్శించారు గత మూడు రోజుల క్రితం కొత్తపల్లి గ్రామానికి సంబంధించిన ఓ మహిళ ప్రసవ వేదనతో అశ్విని హాస్పిటల్ లో చేరగా గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీప్రసన్న బదులు ఆమె భర్త డాక్టర్ అనంత కుమార్ యాదవ్ ఆ మహిళకు సిజరింగ్ చేసి బిడ్డకు చేతులు విరగొట్టడం జరిగింది తన నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు డాక్టర్ లక్ష్మీప్రసన్న తానే సిజేరియన్ ఆపరేషన్ చేసినట్టు ఒప్పుకోవడం విడ్డూరమన్నారు ఎలాంటి అనుభవం లేకుండా సిజరిన్ ఆపరేషన్ చేసిన డాక్టర్ అనంత కుమార్ యాదవ్ ను అరెస్టు చేయాలని బాధితులకు న్యాయం జరిగేంత వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు జిల్లా వైద్య అధికారి ఇక్కడ పరిస్థితిపై విచారణ జరిపించి బాధితులకు బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు అశ్విని హాస్పిటల్ ప్రారంభించి ఐదు సంవత్సరాల్లోనే దాదాపు పది మందికి పైగా ఇక్కడ మరణాలకు గురి కావడం జరిగింది అన్నారు అశ్విని హాస్పిటల్ లో జరిగిన ఇలాంటి సంఘటనలపై జిల్లా వైద్యాధికారి విచారణ జరిపించి బాధితులకు న్యాయం జరిగే విధంగా హాస్పటల్ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని హాస్పిటల్ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో సిపిఐ పాములపాడు కొత్తపల్లి మండల కార్యదర్శులు టి ప్రతాప్ కే వెంకట శివుడు మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంతకుమారి స్వాతి ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి అహ్మద్ హుస్సేన్ వ్యవసాయ కార్మిక సంఘం పాములపాడు అధ్యక్షులు చిలుక ఏసేపు నాయకులు తాజుద్దీన్ లల్లు మా భాషకాజామియా సయ్యద్ ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు జితేంద్ర భరత్ తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



మండలం లోని ధర్మారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు.. ఈ సంధర్భంగా జువ్వాడి కృష్ణా రావు ప్రత్యేకంగా నిర్వహించిన పూజల్లో పాల్గొన్ని స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు.. ఈ సందర్భంగా ఆలయ కమిటీ జువ్వాడి కృష్ణారావు తో ఇతర ముఖ్య నాయకులకు శాలువాలతో సత్కరించారు...ఆనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ మహోత్సవంలో కాంగ్రెస్ నాయకులు కడకుంట్ల సాయి కుమార్, మండలం కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ప్రధాన కార్యదర్శి తుపాకుల భాజన్న,కార్యదర్శి మ్యాకల నర్సయ్య, ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు...

# ట్రాక్టర్లు, హార్వెస్టర్లు ఇతర వ్యవసాయ పనిముట్లు పంపిణీ



**నంద్యాల** జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ ట్రాక్టర్లు, హార్వెస్టర్లు ఇతర వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశారు. అంతకుముందు వైయస్సార్ సెంటనరీ హాలులో గుంటూరు జిల్లాలోని చుట్టుగుంట సర్కిల్లో ఏర్పాటుచేసిన వేదిక వద్ద వైయస్సార్ యంత్రసేవా పథకం మెగా మేళా ?2లో భాగంగా రైతులకు ట్రాక్టర్లు, హార్వెస్టర్లు రాష్ట్రస్థాయి పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మెల్సీ ఈసాక్ భాషా, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ పి. పి నాగిరెడ్డి, జాయింట్ కలెక్టర్ నిశాంతి. టి తదితరులు వీక్షించారు. అనంతరం రాయితీ మొత్తంతో కూడిన చెక్కును రైతులకు అందజేశారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలన

**నిజామాబాద్** రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా వినాయక్ నగర్ లోని అమర వీరుల స్థూపం వద్ద మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నివాళులర్పించారు. తరువాత కలెక్టరేట్లో జాతీయ జెండా ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్యేలు గణేష్ గుప్తా, జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధి హనుమంతు,జడ్పీ చైర్మన్ విఠల్ రావు,డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన వారందరికి నా ధన్యవాదములు మరియు బాలబాలికలకు నా ఆశీస్సులు. తెలంగాణ రాష్ట్రం సాధించుకొని, బంగారు తెలంగాణ గా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్విరామముగా కృషి చేయడం జరుగుతుంది. మన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9 సంవత్సరాలు పూర్తి కాబడి 10వ సంవత్సరములోకి అడుగిడిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను జూన్ 2వ తేది నుండి 22వ తేది వరకు వివిధ రంగాలలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించుతూ ఘనంగా నిర్వహిస్తున్నది. ఈ శుభవేళ మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిపిన మహోద్యమంలో మనమంతా భాగస్వాములం.ముఖ్యమంత్రి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా రూపుదిద్దుకున్నది. ప్రజాసంక్షేమంలోనూ అభివృద్ధిలోనూ యావత్ దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచింది. “తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది” అని చెప్పుకునే స్థాయికి చేరుకుంది. గత తొమ్మిది సంవత్సరములలో 1.26 లక్షల ఎకరాలలో పెరిగి 2022 సంవత్సరము నాటికి 5.40 లక్షల ఎకరాలు సాగు చేస్తున్నారు. రైతు బంధు పథకం ఎకరానికి వానాకాలంలో 5,000 రూపాయలు మరియు యాసంగిలో 5,000 రూపాయలు నేరుగా రైతుల ఖాతాలలో జమ చేస్తున్నాం. రైతు బీమా పథకం కింద అర్హత కలిగి చనిపోయిన రైతు యొక్క నామినీ ఖాతాలో నేరుగా 5 లక్షలు జమ చేసి ఆర్ధిక భరోసా కల్పిస్తున్నాం.

# 8న మండల సర్వసభ్య సమావేశం...

**తుగ్గలి** జూన్ 8న తుగ్గలి మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వీర్రాజు తెలియజేశారు.శుక్రవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ అధ్యక్షురాలు అనుమరాజు ఆదెమ్మ ఆధ్వర్యంలో గురువారం రోజున,ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. మండల పరిధిలోని గల అన్ని శాఖల అధికారులందరూ వారి ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని ఎంపిడిఓ వీర్రాజు తెలియజేసారు.

# ఆవులమందకు తోడెలును కాపాల పెట్టినట్లుంది



**విజయవాడ** ఆవుల మందకు తోడెలును కాపలా పెట్టిన విధంగా వైసీపీ 4 ఏళ్ళ పాలన వుంది. మట్టి గుర్రాన్ని ఎక్కి నది దాటడానికి వెళితే నిండా మునిగినట్టు వుంది వైసీపీ పాలన అని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ పాలనకు 4 ఏళ్ళ నిండిన సందర్భంగా ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఐదు కోట్ల ఆంధ్ర ప్రదేశ్ ప్రజల తరపున ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నీ ఏపీసీసీ కొన్ని ప్రశ్నలను అడుగుతున్నదని ముఖ్యమంత్రి స్వయంగా ప్రజలకి సమాధానం చెప్పాలని జంగా గౌతమ్ డిమాండ్ చేశారు. వైసీపీ పాలనకు 4 ఏళ్లు పూర్తయిన సందర్భంగా.. ఆంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేక తరగతి హోదా ఏమైందో చెప్పాలి. పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో , నిర్వాసితులకు పునరావాస పేకేజి ఎంత మేరకు అమలయ్యిందో చెప్పాలి. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్యాకేజీ ఎందుకు అమలు కాలేదో చెప్పాలి. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం లోని అంశాల అమలు పరిస్థితి ఏమిటో చెప్పాలి. నరేంద్ర మోడీ కి మోకరిల్లి ఆంధ్ర ప్రదేశ్ ఆత్మగౌరవాన్ని, ఆర్థిక ప్రయోజనాలను తాకట్టు పెట్టిన లొంగుబాటు దారు జగన్ మోహన్ రెడ్డి అని గౌతమ్ విమర్శించారు. చివరకు కెసిఆర్ కు కూడా తలొగ్గి రాష్ట్రానికి చెందిన ఆస్తుల పంపకాలను చేసుకోలేని అసమర్ధుడు జగన్ అనీ గౌతమ్ ఎద్దేవా చేశారు.మాట తప్పం మడమ తిప్పం అని ప్రజలను ఓటు అడిగిన జగన్మోహన్ రెడ్డి.. తాము అడుగుతున్న ప్రశ్నలకు స్వయంగా మీడియా ముందుకు వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు జగన్ మోహన్ రెడ్డి ని చూసి ఓట్లు వేశారని.. కనుక 4 ఏళ్ల పాలనపై ఆయనే సమాధానం చెప్పాలి తప్ప.. సజ్జల రామ కృష్ణా రెడ్డి కాదని చెప్పారు. ప్రతిదానికీ సజ్జల సమాధానం చెబుతున్నారని.. రాష్ట్ర ప్రజలు సజ్జలను చూసి ఓట్లు వేయలేదని ఈ విషయాన్ని గుర్తించాలన్నారు.ఈ విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు నరహరి శెట్టి నరసింహ రావు, ఏఐసీసీ సభ్యులు మీసాల రాజేశ్వరరావు, తీబీజీ చైర్మన్ కిరణ్, ఏపీసీసీ నాయకులు నాగేశ్వర రావు, కొమ్మినేని సురేష్, యువజన నాయకులు జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 4న డయల్ యువర్ ఈవో

**తిరుమల :** డయల్ యువర్ ఈవో కార్యక్రమం జూన్ 4వ తేదీ ఆదివారం ఉదయం 8 నుండి 9 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి కి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

# చంద్రబాబు చిత్రపటానికి ధన్యాభిషేకం

**పాలకొల్లు** టిడిపి మేనిఫెస్టో లో రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయలు పెట్టుబడి సాయం ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పెనుమదంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో రైతులు టిడిపి శ్రేణులు చంద్రబాబు చిత్రపటానికి పంటచేలలో ధాన్యంతో అభిషేకం చేశారు. రైతు రాజ్యం చంద్రబాబు రాజ్యం రైతు పక్షపాతి చంద్రబాబు అంటూ పంటచేలలో జాతీయ జెండా, పసుపు జెండా, పచ్చజెండాలతో నినాదాలు చేశారు.

ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ ఈ జగన్ ప్రభుత్వంలో ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోలేక రైతులు రోడ్డున పారేసుకునే పరిస్థితి ఏర్పడిందని ధాన్యం అమ్ముకోవాలంటే 10,000, 20,000 , 30,000 మిల్లర్లకు కట్టే పరిస్థితి ఏర్పడిందని, ఈ జగన్మోహన్ రెడ్డి రైతు పక్షపాతి కాదు భక్షపాతి అంటూ విమర్శించారు.టిడిపి మేనిఫెస్టోలో చంద్రబాబు రైతుకు సంవత్సరానికి 20000 చొప్పున అంటే ఐదు సంవత్సరాలలో ప్రతి రైతుకు కవులు రైతుకు కూడా లక్ష రూపాయలు భరోసాను కల్పించారని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు

# మదనపల్లెకు పోటెత్తిన టమోటా

**మదనపల్లె** టమోటా పంటకు మదనపల్లె మార్కెట్ యార్డు నందు గరిష్ట ధర పలుకుతుండటంతో చుట్టుపక్కల రైతులు ఇక్కడికే తమ పంటను తీసుకు రావడంతో ట్రాఫిక్ జామ్ అవుతోందని మార్కెట్ యార్డు డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి తెలిపారు. రైతులు పండించిన టమాటా పంటకు గరిష్ఠంగా క్రేట్ 700 రూపాయలు పలకడంతో రైతులు ఇక్కడికి వచ్చి తమ పంటను అమ్ముతున్నారని వివరించారు.

# తిరుమలకు వచ్చే వాహనాల ఫిట్నెస్ తనిఖీలు

**తిరుమల** తిరుమల ఘాట్ రోడ్ లో ఇటీవల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో అలిపిరి చెక్ పోస్ట్ వద్ద వాహనాల ఫిట్నెస్ ను తనిఖీ చేసి కొండకు అనుమతించాలని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధికారులను ఆదేశించారు.అలిపిరి చెక్ పోస్టు తోపాటు శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి భవనాల నిర్మాణాలు, శ్రీనివాస సేతు నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు.

భక్తుల భద్రత దృష్ట్యా టీటీడీ అనేక చర్యలు తీసుకుందని చెప్పారు. తిరుమల కు వచ్చే ప్రతి వాహనాన్ని కూడా క్షుణ్ణంగా తనిఖీ చేయడానికి అధునాతన యంత్ర పరికరాలు ఏర్పాటుచేసే అంశంపై నివేదిక అందించాలని సివీఎస్వో ను ఆదేశించామ న్నారు. అలిపిరి చెక్ పోస్టు లో వాహనాల తనిఖీ లో ఆలస్యం జరిగి భక్తులు అసహనానికి గురి కాకుండా ఉండడం కోసం వాహనాల తనిఖీ క్యూ లైన్ల సంఖ్యను పెంచనున్నట్లు ఆయన చెప్పారు. చెక్ పోస్టు లో విజిలెన్స్ సిబ్బంది బాగా తనిఖీలు చేస్తున్నారని, తిరుమలకు వాటర్ బాటిల్లు తీసుకుని వెళ్లకుండా మరింత పటిష్టంగా తనిఖీలు చేయాలని సూచించారు.

# దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ

**నెల్లూర్** నెల్లూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 10 మంది దివ్యాంగులకు 10 లక్షలు విలువచేసే మోటరైజ్డ్ త్రిచక్ర వాహనాలను అసిస్టెంట్ డైరెక్టర్ అక్బర్ కలిసి ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వికలాంగుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచి, వారికి దైనందిక జీవితంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ మోటారు వాహనాలను అందిస్తుందని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గానికి సంబంధించి 10 మంది దివ్యాంగులకు మోటారైజ్డ్ త్రిచక్ర వాహనాలు అందచేయడం ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు తాము 900 మంది దివ్యాంగులను గుర్తించడం జరిగిందని, వారిని ఆదుకునేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదృష్టికి తీసుకెళ్లామని వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంలో గత నెల 22వ తేది అలెంకో వారి ఆధ్వర్యంలో ఏడీఎఫ్ సహాయసహాకారాలతో ఉపకరణాల గుర్తింపు కోసం శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని, 200 మందికి పైగా దివ్యాంగులకు ఉపకారణాలు అవసరమని గుర్తించడం జరిగిందని వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దివ్యాంగులకు సంబంధించి ఎక్కడా వివక్ష లేకుండా, పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, గతంలో మాదిరిగా వైకల్య శాతంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి రూ. 3000 పింఛన్ అందిస్తున్నట్లు తెలిపారు. వారి కోసం ఇంకా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి వారికి అవసరమైన ఉపకరణాలు అందిస్తారని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులతో ఎమ్మెల్యే మాట్లాడి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విభిన్న ప్రతిభావంతులు అందరూ తమ రోజు వారి కార్యక్రమాలను సులభతరం చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న ఈ మోటార్ వాహనాలను సద్వినియోగం చేసుకుని, జీవన ప్రమాణాలు మెరుగుపరచుకోవాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.

# సిఎస్డి బల్క్ పరిశ్రమ వద్దంటూ ఇంటింటికి సిపిఐ ప్రసారం

- కరపత్రాలు ఆవిష్కరించిన నేతలు
- ఐదున న జరిగే గ్రామసభలో ప్రజావాణిని వినిపిస్తాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు



**గోపాలపురం :** సగ్గొండ గ్రామపంచాయతీ ఆనుకుని నిర్మిస్తున్న సి ఎస్ డి బల్క్ పరిశ్రమ వద్దంటూ సిపిఐ నాయకత్వం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు శుక్రవారం సాయంత్రం స్థానిక కమ్యూనిటీ గ్రౌండ్లో కరపత్రాలు ఆవిష్కరణ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ ఇప్పటికే గ్రామ ప్రజలు సి ఎస్ డి బల్క్ పరిశ్రమ వద్దంటూ జిల్లా అధికారులకు విన్నపించారని అయిన పాలకుల్లో చలనం లేదని మధు విమర్శించారు గ్రామానికి ఆనుకొని 700 మీటర్ల దూరం ఉండడం దారుణం అన్నారు ఈ పరిశ్రమ వలన ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులు క్యాన్సర్లు మానసిక రుగ్మతలు వస్తాయని ఆయన విమర్శించారు సోమవారం ఐదునజరిగే గ్రామసభలో విద్యావంతులు కార్మికులు కర్షకులు అన్ని వర్గాల ప్రజలు హాజరై ఫ్యాక్టరీని వద్దంటూ తీర్మానించాలని మధు పిలుపునిచ్చారు జరిగే సభకు అన్ని రాజకీయ నాయకులు విచ్చేసి పరిశ్రమ వద్దంటూ చెప్పాలన్నారు సర్పంచ్ ఇప్పటికైనా ప్రజలను మోసం చేయకుండా బయటకు వచ్చి గ్రామ ప్రజలకు అండగా ఉండాలన్నారు లేకుంటే ఊరికి అన్యాయం చేసినట్టు అవుతారని అని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కుంద్రపు రాంబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు వి కొండలరావు ఏ సత్యనారాయణ చింతలపూడి సునీల్ గ్రామ యువకులు ఏఎన్ఎస్ సత్యనారాయణ సందీప్ చినబాబు రవీంద్ర కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# తిరుమల ఘాట్లో రెయిలింగ్ను ఢీకొట్టిన కారు



**తిరుమల** తిరుమల నుంచి తిరుపతికి వచ్చే మొదటి ఘాట్ రోడ్డులో ప్రతిరోజు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఘాట్ రోడ్డులోని చివరి మలుపు వద్ద ఓ కారు అదుపుతప్పి రెయిలింగ్ ను ఢీ కొట్టిన ఘటన శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. కారు ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకోవడంతో అందులోని తెలంగాణకి చెందిన భక్తులు స్వల్ప గాయాలతో బయటపడారు. వాహనాన్ని అలిపిరికి తరలించారు.

# అమలాపురం రూరల్ మండలం నడిపూడిలో రోడ్డు ప్రమాదం

- యువతిని ఢీ కొట్టిన మట్టి ట్రాక్టర్
- అక్కడి కక్కడే మృతి చెందిన యువతి

**అమలాపురం** డా.బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రురల్ మండలం నడిపూడి లాకుల వద్ద శుక్రవారం ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో అదే గ్రామానికి చెందిన పెనుమల శాంతి అనే యువతి అక్కడికక్కడే మృతి చెందింది. అమలాపురం లో విచ్చల విడిగా అనుమతి లేకుండా విచ్చలవిడిగా ఇష్టానుసారం తిరుగుతున్న మట్టి ట్రాక్టర్ లకుమొన్న గాంధీనగర్ లో ఒక బాలిక బలైన ఘటన మరువక ముందే నేడు మరో సంఘటన సంభవించడం స్థానికులు ఆందోళనకు గురౌతున్నారు.ఒక్క అమలాపురం ఏరియాలోనే కాదు కోనసీమ జిల్లాలో ప్రతి మండలంలోనూ ప్రతి గ్రామంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది ముఖ్యంగా మండపేట నియోజకవర్గం రాయవరం మండలంలో చెల్లూరు, మాచవరం, వెంటూరు, సోమేశ్వరం, లొల్ల, వెదురుపాక, వి సావరం, రాయవరం పంచాయతీ పరిధిలలో ట్రాక్టర్ లు, టిప్పర్లు మట్టిని తరలిస్తున్నాయి. మైనర్లు, డ్రైవింగ్ లైసెన్సులు లేని వారు ఇష్టారాజ్యంగా మట్టితరలింపు చేస్తూ ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. గ్రామాలలోని పంచాయితీ రోడ్లను ధ్వంసం చేస్తున్నారు. పరిమితికి మించి మట్టితో టిప్పర్లు వెళుతున్న వేగానికి రోడ్లు కుంగిపోతున్నాయి. ఘటనా స్థలానికి రూరల్ సిఐ ఆధ్వర్యంలో పోలీసుల బృందం చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఏపీ ఫిషరీస్ యూనివర్సిటీలో డిప్లొమా ప్రోగ్రాం, ప్రవేశం

విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ 2023-24 విద్యా సంవత్సరానికి డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. పదోతరగతి అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. అకడమిక్ మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు. ప్రవేశాలకు దరఖాస్తు ప్రక్రియ మే 29న ప్రారంభంకాగా.. జూన్ 12 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక ఆలస్య రుసుముతో జూన్ 15 వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. దరఖాస్తు చేసుకున్నవారికి జూన్ 19న వెబ్ఆప్షన్లు నమోదుచేసుకోవచ్చు. తెలుగు యూనివర్సిటీ ప్రవేశ ప్రకటన విడుదల, కోర్సుల వివరాలు హైదరాబాద్లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2023-23 విద్యాసంవత్సరానికి దూరవిద్య కేంద్రం (అఆఇ) ద్వారా నిర్వహించే కోర్సుల్లో ప్రవేశాలకు మే 31న నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిద్వారా శిల్పం, చిత్రలేఖనం, డిజైన్స్, లైబ్రరీ సైన్స్, సంగీతం, రంగస్థలం, నృత్యం, జానపదం, తెలుగు, చరిత్ర, పర్యాటకం, భాషాశాస్త్రం, జర్నలిజం, జ్యోతిష్యం, యోగా తదితర అంశాలకు సంబంధించి.. డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికేట్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు.

# ఓటీటీలోకి పొన్నియన్ సెల్వన్-2..
# ఈ సారి ఉచితంగానే..!




ఎలాంటి చప్పుడు చేయకుండా గతవారం రెంటల్ పద్ధతిలో 'పొన్నియన్ సెల్వన్-2' ఓటీటీలోకి వచ్చింది. ఈ సినిమాను చూడాలంటే రూ.399 చెల్లించాలని ప్రకటించింది. ఇక తెలుగులో పెద్దగా అంచనాల్లేకుండానే విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను కొసమెర కూడా ఆకట్టుకోలేకపోయింది. తమిళం సంగతి అటుంచితే తెలుగులో మాత్రం ఘోరంగా ఫ్లాప్ అయింది. ఒకరకంగా చెప్పాలంటే తొలిపార్టు బ్రేక్ ఈవెన్ దరిదాపుల్లోకి వచ్చి ఆగిపోయింది. కానీ సెకండ్ పార్ట్ పబ్లిసిటీ ఖర్చులు కూడా వెనక్కి తీసుకురాలేకపోయింది. ఇక ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడెప్పుడు వస్తుందా అని ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూశారు. వాళ్ల ఎదురు చూపులకు అమెజాన్ ట్విస్ట్ ఇస్తూ రెంటల్ పద్ధతిలో ఈ సినిమాను తీసుకొచ్చింది. కాగా తాజాగా ప్రైమ్ సంస్థ రెంట్ పద్ధతిని తొలిగించింది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమాను ప్రైమ్ మెంబర్ షిప్ ఉన్న వాళ్లు ఉచితంగా చూసే వెసలుబాటు కల్పించింది. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాను కల్కి రాసిన పొన్నియన్ సెల్వన్ నవల ఆధారంగా మణిరత్నం తెరకెక్కించాడు. విక్రమ్, కార్తి, జయం రవి, ఐశ్వర్య రాయ్, త్రిష వంటి స్టార్‌లు ఈ సినిమాలో నటించారు. ఏ.ఆర్ రెహమాన్ స్వరాలు అందించాడు. ఇక తమిళంలో అటో ఇటో గట్టెక్కిన ఈ సినిమా.. మిగితా భాషల్లో మాత్రం నిరాశపరిచింది. ఇక తొలిపార్టు వల్ల దిల్‌రాజుకు లాభాల పంట పండకపోయినా.. నష్టాలు మాత్రం రాలేవు. కానీ సెకండ్ పార్ట్ మాత్రం కాస్త నష్టాలే మిగిల్చింది.

# పిజ్జా తయారు చేసిన వరుణ్‌తేజ్..
# పెళ్లి కూతురు ఎక్కడన్న నెటిజన్



టాలీవుడ్ యాక్టర్లు వరుణ్ తేజ్ లావణ త్రిపాఠి త్వరలోనే ఒక్కటవ్వబోతున్న విషయం తెలిసిందే. జూన్ 9న వీరి ఎంగేజ్‌మెంట్ జరుగనుంది. ప్రస్తుతం వరుణ్ తేజ్-లావణ్య త్రిపాఠి వెకేషన్‌లో భాగంగా పారిస్‌లో చక్కర్లు కొడుతున్నారు. ఇప్పటికే కొన్ని ఫొటోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. తాజాగా కొన్ని స్పెషల్ ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు.

వరుణ్ తేజ్ తనలోని పాకశాస్త్ర ప్రావీణ్యానికి పదునుపెట్టాడు. ఆప్రాన్ షూట్ వేసుకుని పిజ్జా పాస్తా తయారుచేశాడు. వాటిని చూపిస్తూ తనను తాను ఉత్తమ పిజ్జా తయారీదారుడిగా ప్రకటించుకున్నాడు.వరుణ్ తేజ్ పిజ్జా తయారు చేయడం చాలా మందిని ఆకట్టుకుంటుంది. అయితే కొంతమంది అభిమానులు మాత్రం హీరోని ఆటపట్టించడం మొదలుపెట్టారు. ఒక అభిమాని ' నీకు వంటలో శిక్షణ ప్రారంభం.. అని కామెంట్ పెట్టగా.. మీరు ఎంగేజ్‌మెంట్ కోసం రుచికరమైన వంటకాలను తయారు చేస్తున్నారా? అని మరొకరు కామెంట్ పెట్టారు. పెళ్లికూతురు లావణ్య ఎక్కడున్నారు? అంటూ మరో యూజర్ అడిగాడు. వరుణ్ తేజ్ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.వరుణ్‌తేజ్ ప్రస్తుతం గాండీవధారి అర్జున సినిమాతో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. యాక్షన్ జోనర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ మూవీలో ఏజెంట్ ఫేం సాక్షి వైద్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. విమలారామన్, నాజర్, వినయ్ రాయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

# గీతా ఆర్ట్స్ లైనప్‌లో భారీ సినిమాలు..
### – అల్లు అరవింద్ ప్లాన్ మాములుగా లేదుగా..!



దక్షిణాది అగ్ర నిర్మాణ సంస్థలలో గీతా ఆర్ట్స్ ఒకటి. అల్లు అరవింద్ నిర్వాహకుడిగా వ్యవహరిస్తున్న ఈ సంస్థ ఐదు దశాబ్దాలుగా సక్సెస్ ఫుల్ ప్రొడక్షన్ హౌస్‌గా కొనసాగుతుంది. కేవలం నిర్మాణ రంగంలో మాత్రమే కాకుండా డిస్ట్రిబ్యూషన్ రంగంలోనూ విజయ యాత్రను కొనసాగిస్తుంది. దక్షిణాదినే కాకుండా ఉత్తరాదిన కూడా పలు సినిమాలు నిర్మించి సక్సెస్ అయింది. టాలీవుడ్‌లో సక్సెస్ రేటు అత్యధికంగా ఉన్న నిర్మాణ సంస్థలలో ఇది కూడా ఒకటి. ఈ బ్యానర్ నుంచి సినిమా వస్తుందంటే మినిమం గ్యారెంటీ అనే భావన ప్రేక్షకులలో ఉంది. కాగా తాజాగా ఈ సంస్థలో తెరకెక్కబోయే సినిమాల లైనప్ చూస్తుంటే మతిపోతుంది. లేటెస్ట్ గా అల్లు అరవింద్ ఈ బ్యానర్ లో రూపొందబోయే సినిమాలను ప్రకటించాడు.మాస్ డైరెక్టర్ బోయపాటి దర్శకుడుగా ఓ భారీ సినిమా తెరకెక్కనున్నట్లు అల్లు అరవింద్ తెలిపాడు. బాలయ్యతో సినిమా తర్వాత ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కే చాన్స్ ఉంది. ఇక ఏజెంట్ తో విమర్శల పాలైన సరేందర్ రెడ్డితో ఓ సినిమాను చేయబోతున్నట్లు వెల్లడించాడు. ధృవ టైమ్ లోనే అరవింద్.. సురేందర్ రెడ్డి అడ్వాన్స్ ఇచ్చాడని సమాచారం. అన్ని కుదరితే అల్లు అర్జున్ తోనే సినిమా ఉండే అవకాశం ఉంది. ఇక యంగ్ డైరెక్టర్ చందూ ముండేటితో ఏకంగా మూడు సినిమాలను చేయబోతున్నట్లు అల్లు అరవింద్ ప్రకటించాడు. అందులో ఏకంగా రూ.300 కోట్ల బడ్జెట్ తో ఓ భారీ సినిమా కూడా ఉండనుందట. తమిళ హీరో సూర్య ఈ ఆ భారీ ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు సమాచారం. దీనితో పాటుగా నాగచైతన్యతో ఒకటి, హిందీ నటుడు కార్తిక్ ఆర్యన్ తో ఒక సినిమా చేయనున్నట్లు సమాచారం. వీటితో పాటుగా బాలయ్యతో ఓ హై బడ్జెట్ సినిమా చేయబోతున్నట్లు అల్లు అరవింద్ ప్రకటించాడు. ఇక గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తో కూడా ఓ సినిమా ఉంబోతుందని తెలుస్తుంది. కన్ఫార్మ్ అయిందని చెప్పలేం కానీ దర్శకుడి వేటలో అల్లు అరవింద్ ఉన్నాడట. ఇక తమిళ దర్శకుడు మురుగదాస్ కూడా గీతా ఆర్ట్స్ లైనప్ లో ఉన్నాడు. గజనీ టైమ్ లోనే అల్లు అరవింద్.. మురుగదాస్ కు అడ్వాన్స్ ఇచ్చినట్లు సమాచారం. పలు కారణాల వల్ల ఈ కాంబోలో సినిమా సెట్ కాలేదు. అయితే అరవింద్ మాత్రం మురుగదాస్ తో గట్టిగానే ఓ సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. అది కూడా గజనీ-2 అని టాక్. ఇప్పటికే అరవింద్ సీక్వెల్ కోసం పలు సార్లు అమీర్ ను కలిశాడట.

# బోయపాటి 20 నుంచి
# రామ్ యాక్షన్ సీక్వెన్స్ అప్‌డేట్



బోయపాటి శ్రీను, ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 0. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తున్నాయి. తాజాగా అభిమానుల్లో జోష్ నింపే అప్‌డేట్ అందించాడు రామ్. మొత్తానికి 24 రోజులపాటు కష్టపడి స్టన్నింగ్ యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్ పూర్తి చేశాం. ఇది క్లైమాక్స్ కాదు.. అంటూ ట్వీట్ చేశాడు రామ్. ఇప్పుడీ ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని అక్టోబర్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది రామ్- బోయపాటి టీం. అయితే ఈ ప్రాజెక్ట్ అనుకున్న సమయాని కంటే ముందుగానే ప్రేక్షకుల ముందుకు రాబోతుందని ఊహాగానాలు వస్తుండగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఊరమాస్ అవతార్‌లో ఉన్న ఉస్తాద్ రామ్‌ను కలిసేందుకు రెడీగా ఉండండి.. అంటూ ఇప్పటికే డబ్బింగ్ అప్‌డేట్ కూడా అందించాడు బోయపాటి శీను. అఖండ తర్వాత బోయపాటి శ్రీను కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.ఈ చిత్రం నుంచి ఇప్పటికే స్టైలిష్ గాగుల్స్ పెట్టుకున్న రామ్ ఓ గుడి ముందు భారీ దున్నపోతు ముక్కుతాడు పట్టుకొని వస్తున్న స్టిల్‌ను విడుదల చేయగా.. సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. 20 చిత్రాన్ని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్స్ పతాకంపై పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# ఒకేసారి కార్తీ మూడు సినిమాల అప్‌డేట్స్..



కార్తీ ప్రస్తుతం టైటిల్ రోల్‌లో నటిస్తున్న జపాన్ షూటింగ్ దశలో ఉన్న విషయం తెలిసిందే. రాజు మురుగన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అనూ ఎమ్మాన్యుయేల్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. కాగా ఈ సినిమాతోపాటే కార్తీ 26 మూవీ షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నాడు. ఇవాళ ఉదయం చెన్నైలో జపాన్ ఫైనల్ షెడ్యూల్ మొదలైంది. కార్తీ 26 ఇటీవలే షురూ అవగా.. ఈ ఏడాది చివరి కల్లా చిత్రీకరణ పూర్తి చేసుకోనుంది. మరోవైపు కార్తీ 27 ఎక్జయిటింగ్ అప్‌డేట్ ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది.తాజా టాక్ ప్రకారం ఈ చిత్రంలో పాపులర్ తమిళ నటుడు అరవింద్ స్వామి కీలక పాత్రలో కనిపించబోతున్నాడట. ఇంతకీ అతడు పోషించే పాత్ర ఏంటనేది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్ లో ఉంది. కార్తీ 26వ ప్రాజెక్ట్ షూటింగ్ పూర్తయిన తర్వాత ఈ ఏడాది చివరలో కార్తీ 27 మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు కార్తీ సోదరుడు హీరో సూర్య హెూం బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నాడు.విజయ్ సేతుపతి- త్రిష కాంబోలో వచ్చిన రొమాంటిక్ డ్రామా 96 ఫేం ప్రేమ్ కుమార్ దర్శకత్వం వహించబోతున్నాడు. ఈ మూవీకి సంబంధించిన మరిన్ని వివరాలపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నాడు కార్తీ. మొత్తానికి ఇలా ఒకేసారి మూడు సినిమాల అప్‌డేట్స్ రావడంతో ఫుల్ ఖుషీ అవుతున్నారు కార్తీ అభిమానులు, మూవీ లవర్స్. ఇప్పటికే విడుదలైన జపాన్ ఇంట్రడక్షన్ వీడియోతోపాటు, ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి.ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ అందిస్తున్నాడు. అన్బరివ్ యాక్షన్ కొరియోగ్రఫర్ కాగా.. జపాన్‌లో సునీల్, విజయ్ మిల్టన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఆర్ ప్రకాశ్ బాబు, ఎస్ ప్రభు నిర్మిస్తున్నారు. దీపావళి సందర్భంగా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించేశారు.

# ఇండియన్ మోడల్‌తో
# టైటానిక్ హీరో డేటింగ్



న్యూఢిల్లీ: హాలీవుడ్ స్టార్, టైటానిక్ ఫేమ్ హీరో లియోనార్డో డికాప్రియో భారతీయ సంతతికి చెందిన మోడల్‌తో డేటింగ్ చేస్తున్నాడు. 48 ఏళ్ల డికాప్రియో.. 28 ఏళ్ల నీలమ్ గిల్‌తో డేటింగ్ చేస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ జోడీ ఇటీవల లండన్‌లోని చిల్టెన్ ఫైర్‌హౌజ్‌లో దర్శనం ఇచ్చారు. దీంతో ఆ ఇద్దరి మధ్య ఏదో నడుస్తుందన్న చర్చ జరుగుతోంది. నీలమ్ గిల్ తన ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్‌లో బ్రిటీష్ పంజాబీ మోడల్ అని రాసుకున్నది. తాజాగా కేన్స్‌లో జరుగుతున్న ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆమె రెడ్‌కార్పెట్‌పై మెరిసింది. ఇదే ఫెస్టివల్‌లో కిల్లర్స్ ఆఫ్ ద ఫ్లవర్ మూన్ చిత్రం స్క్రీనింగ్ కోసం లియోనార్డో కూడా హాజరయ్యాడు. డికాప్రియో గతంలో కమిలా మూర్స్‌తో డేటింగ్ చేశాడు. 2020 అకాడమీ అవార్డుల సమయంలో ఇద్దరూ కనిపించినా.. కొన్నాళ్ల క్రితం బ్రేకప్ అయినట్లు తెలుస్తోంది. కమిలాతో బ్రేకప్ తర్వాత మరో అమ్మాయి గిగి హదిద్‌తోనూ లియోనార్డో డేటింగ్ చేశాడు.

# భోళా శంకర్ నుంచి
# భోళా మేనియా సాంగ్ ప్రోమో




టాలీవుడ్ స్టార్ హీరో చిరంజీవి టైటిల్ రోల్ పోషిస్తున్న సినిమా భోళా శంకర్ వేదాళమ్ రీమేక్‌గా మెహర్ రమేశ్ డైరెక్షన్‌లో తెరకెక్కుతుంది. ఈ మూవీలో మిల్కీ బ్యూటీ తమన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం ఈ సినిమా ఫస్ట్ సాంగ్ భోళా మ్యూజికల్ మేనియా ప్రోమోను విడుదల చేశారు. అభిమానుల అంచనాలకు తగ్గట్టుగా చిరంజీవి భోళాశంకర్ పాటలుండబోతున్నాయని తాజా ట్యూన్‌తో తెలిసిపోతుంది. ప్రేక్షకులకు ఫ్రెష్ ఫీల్ అందించేలా మహతి స్వరసాగర్ సంగీతం ఉండబోతున్నట్టు ప్రోమో ద్వారా తెలుస్తోంది.ఈ చిత్రంలో చిరంజీవి సోదరి పాత్రలో కీర్తిసురేశ్ నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన భోళా శంకర్ పోస్టర్లు సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. భోళా మేనియా ఫుల్ లిరికల్ వీడియో సాంగ్‌ను జూన్ 4న విడుదల చేయనున్నట్టు ప్రోమోతో ప్రకటించారు మేకర్స్. తాజా అప్‌డేట్ ప్రకారం జూన్ చివరి నాటికి భోళాశంకర్ షూటింగ్ పూర్తి కానుంది. అనంతరం పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలు పెట్టనున్నారు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, క్రియేటివ్ కమర్షియల్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. భోళా శంకర్‌లో మురళీ శర్మ, రఘుబాబు, రావు రమేశ్, వెన్నెల కిశోర్, పీ రవి శంకర్, ప్రగతి, శ్రీముఖి, బిత్తిరి సత్తి, రష్మీ గౌతమ్, ఉత్తేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 11న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్.

# కేటీఆర్ ఇలాకాలో చెరువు స్వాహా

## అధికార పార్టీ నేతల కనుసనల్లో అక్రమాలు





- తల్లి లాంటి చెరువును తండ్రి లాంటి అడవిని కాపాడుకుంటాం: అల్మాస్ పూర్ గ్రామస్తులు
- అల్మాస్ పూర్ గ్రామస్తులకు మద్దతుగా మేముంటాం: భాజపా శ్రేణులు
- అధికార పార్టీ నేతల కనుసనల్లో అక్రమాలు
- అక్రమాలను అడ్డుకోవడానికి ఊరంతా ఒక్కటవుతాం







**సిరిసిల్ల(ప్రశ్న న్యూస్ బ్యూరో)** బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి చెరువులు, వాగులు, వంకలు మాయమవుతున్నాయి. అటవీ సంపద ధ్వంసం అవుతుంది. రైతులు, మత్స్యకారులు, గ్రామస్తులు అడ్డుకుంటే బెదిరింపులకు పాల్పడుతున్నారని రంగా చెరువులో జరుగుతున్న అక్రమాలు అడ్డుకోవడానికి ఊరు ఊరంతా కదిలారు. ఇంత జరుగుతున్న అధికారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. వివరాల్లోకి వెళ్తే రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ గ్రామంలో రంగ చెరువును ఆక్రమించి, మట్టితో నింపారు. అటవీ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి మరల్ల గుట్ట, బోత్తల బోరును ఆక్రమించి, ధ్వంసం చేసి విలువైన వృక్షాలను నాశనం చేశారన్నారు. ఇది అధికార పార్టీ నేతల కనుసనల్లోనే ఓ వ్యక్తి స్వలాభం కోసం, మా ఊరి భవిష్యత్ తరాలకు పకృతి సంపద లేకుండా దోచుకుంటున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు అల్మాస్ పూర్ గ్రామస్తులు.

### అల్మాస్ పూర్ గ్రామస్తులకు మద్దతు తెలిపిన భాజపా శ్రేణులు

చెరువులో మట్టి పోసి అటవీ భూములను ధ్వంసం చేస్తున్నారని గ్రామస్తుల సమాచారంతో అల్మాస్పూర్ గ్రామంలోని రంగ చెరువును, మారాల గుట్టను బొంతల బోరును గ్రామస్తులతో కలిసి భాజపా శ్రేణులు సందర్శించారు. ఈ సందర్భంగా భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డవేని గోపి మాట్లాడుతూ రంగ చెరువు అనే చెరువు సుమారు 66 ఎకరాల్లో ఉంటదని 40 ఎకరాల్లో నీళ్లు వచ్చినప్పుడు ఆగిపోయి, సుమారు 100 ఎకరాల విస్తీర్ణంతోటి ఉన్న ఈ చెరువు జలకలతో ఉంటుంది. ప్రైవేట్ పట్టాదారు భూమి ఉంది అని, చెరువులో మట్టి పోస్తూ అటవీ భూమిని ధ్వంసం చేస్తున్నారన్నారు. చెరువు నింపడం కోసం మాజీ ఎమ్మెల్యే కాజీపేట లింగయ్య ఆధ్వర్యంలో కంచర్ల నుండి కెనాల్ తవ్వడం జరిగిందన్నారు. ఒక కోటి రూపాయల వ్యయం అయ్యిందన్నారు. అధికార పార్టీ తొత్తులు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మంత్రి కేటీఆర్ పిఏ దావతులు చేసుకున్నాడని వారి కనుసల్లోనే జరుగుతుందన్నారు. అటవీ శాఖకు సంబంధించిన భూమిని కబ్జా చేశారన్నారు. అటవీ శాఖకు సంబంధించిన సెక్షన్ ఆఫీసర్ ను అడిగితే ప్రైవేట్ భూమి అన్నాడన్నారు. అటవీ శాఖకు సంబంధించిన జిల్లా అధికారుల్ని అడిగితే మాకు సమాచారం లేదంటున్నారన్నారు. 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువును 70 ఎకరాలకు పైగా మట్టి పోసి లెవలింగ్ చేయడం జరిగిందన్నారు. అటు నుండి వచ్చే కెనాల్ ని, వాగుని పూడ్చి అటవీ శాఖకు సంబంధించిన భూమిలో నుండి కందకం తీశారు అన్నారు. వర్షాకాలంలో వరదల వల్ల పది ఊర్లకు ప్రమాదం పొంచి ఉందని అన్నారు. మిషన్ కాకతీయ తో చెరువులను నింపుతున్నామని చెప్పే నేతలు. చెరువులలో మట్టి నింపి కబ్జాలు చేస్తున్నారన్నారు. ఈ చెరువులో నీటి నిలువ లేకపోతే 10 ఊర్లకు నీటి ఎద్దడి ఏర్పడుతుందన్నారు. పది ఊర్లకు జీవనాధారం లేకుండా పశుపక్ష జాతులకు నీళ్లు లభించకుండా అవుతుందన్నారు. రెండు వైపులా కెనాల్ కట్టుకొని మధ్యలో రిసార్ట్ కట్టుకునే ఆలోచనలో ఉన్నారని అన్నారు ఈ అక్రమాలకు మంత్రి అండగా ఉన్నారని ఆరోపించారు. మంత్రి పిఏ వచ్చి దావత్ చేసుకోవడమే కాకుండా పెద్ద మొత్తంలో దావతు ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. పట్టా ల్యాండ్ లో చెరువు ఉన్నా కానీ తట్టెడు మట్టి తీయాలన్నా నీటిపారుదల శాఖ వారు ఒప్పుకోరని అన్నారు. కానీ ఇంత పెద్ద మొత్తంలో చెరువులో మట్టి నింపడం ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఫారెస్ట్ వాళ్ళ అనుమతులు తీసుకోకుండా చెట్లను ఎలా కులుస్తారని అన్నారు. గ్రామస్తులు ప్రశ్నిస్తే పట్టా భూమి అని బెదిరింపులకు పాల్పడుతున్నారని, దీనికి మంత్రి కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. రైతుల కోసం భారతీయ పార్టీ ఎల్లవేళలా వెన్నంటి ఉంటదని అల్మాస్పూర్ గ్రామస్తులు రైతులతో కలిసి పోరాడుతామని తెలియజేశారు. ఈ సందర్శన కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు పూనాల తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుండాడి వెంకట్ రెడ్డి, నేవూరి దేవేందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, సాయి, భాను, కృష్ణ హరి, బొమ్మడి స్వామి, నేవూరి శ్రీనివాస్ రెడ్డి, వంగల రాజు, మిర్యాల్కర్ రవి, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.ర



## రాజ్యాధికార పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షునిగా పంపరి నరేందర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాజ్యాధికార పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షునిగా పంపరి నరేందర్ నియమితులయ్యారు. నియామిక పత్రంను జాతీయ అధ్యక్షుడు నారా గౌని ఆధ్వర్యంలో తీసుకోవడం జరిగింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం అభ్యర్థిగా పంపరి నరేందర్ రాజ్యాధికార పార్టీ నుంచి పోటీలో ఉన్నట్లు తెలిపారు అధికార బీఆర్ఎస్ పార్టీపై సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలు ఎంతో అసహనంతో ఉన్నారని తెలిపారు.

## తెలంగాణ ప్రజలకు ప్రధాని రాష్ట్రపతి శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రం పదవ అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ .. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రపతి ముర్ము తన ట్విట్టర్లో తెలంగాణ ప్రజలకు గ్రీటింగ్స్ తెలుపుతూ.. రాష్ట్రంలో అడువులు, వన్యప్రాణులు సుసంపన్నంగా ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నైపుణ్యవంతమైన ప్రజలు ఉన్నారని, రాష్ట్ర సాంస్కృతిక వారసత్వం కూడా సంపన్నమైందని ఆమె అన్నారు. అద్భుతమైన తెలంగాణ రాష్ట్రం ఆవిష్కరణలకు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కేంద్రంగా మారుతున్నట్లు ముర్ము తన ట్విట్టర్లో తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం అనునిత్యం ప్రగతిపథంలో ముందుకు సాగాలని ఆమె బెస్ట్ విషెస్ తెలిపారు.ప్రధాని మోదీ కూడా తన ట్విట్టర్లో శుక్రవారం స్పందించారు. అద్భుతమైన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు అని తెలిపారు. రాష్ట్ర ప్రజల నైపుణ్యం, సంస్కృతీ వైభవానికి ఎంతో విశేషమైన గుర్తింపు ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర శ్రేయస్సు, సౌభాగ్యం కోసం ప్రార్థిస్తున్నట్లు ఆయన తన ట్వీట్లో వెల్లడించారు.

## జగన్ సర్కార్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జగన్ సర్కార్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. జీవో 115పై ఏపీ హైకోర్టు తీర్పును సుప్రీం సమర్ధించింది. వైజాగ్ వ్యాపారవేత్త కాట్రగడ్డ లలితేశ్ కుమార్‌కు మర్రిపాలెంలో 17135 చదరపుమీటర్లభూమిని వెనక్కి తీసుకుంటూ జీవో 115ని ఏపీ ప్రభుత్వం జారీ చేసింది. జీవో 115ని సవాల్ చేస్తూ లలితేశ్ కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా... జీవో 115ని కొట్టివేస్తూ హైకోర్టు సింగిల్ బెంచ్ మొదట తీర్పును వెల్లడించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సీజేఐ పీకే మిశ్రా నేతృత్వంలో నిధర్మాసనం సమర్ధించింది. దీంతో హైకోర్టు తీర్పును ఏపీ ప్రభుత్వం సుప్రీంలో సవాల్ చేసింది. దీనిపై ఈరోజు (శుక్రవారం) న్యాయమూర్తులు దీపాంకర్ దత్తా, పంకజ్ మిట్టల్‌తోకూడిన ధర్మాసనం విచారించింది. జీవో 115ను కొట్టివేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీం కోర్టు సమర్థించింది. కాట్రగడ్డ లలితేశ్ కుమార్‌కు కేటాయించిన స్థలాన్ని వెనక్కు తీసుకోవాలనుకున్న ఏపీ ప్రభుత్వం నిర్ణయం సరికాదని సుప్రీం ధర్మాసనం తెలిపింది. మీరే స్థలాన్ని కేటాయించిమళ్లీమీరేవెనక్కి తీసుకుంటారా? అంటూ ఏపీ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ప్రశ్నించింది.

# సమాచార హక్కు చట్టానికి తూట్లు

- అసహనం వ్యక్తం చేస్తున్న బాధిత అర్జీదారులు
- అర్జీఐ లో సమాచారం ఇవ్వని అధికారులు
- ఎండోర్స్మెంట్ కే పరిమితం అవుతున్న అధికారులు
- తప్పుడు సమాచారంతో కాలక్షేపం చేస్తున్న అధికారులు
- ఆర్టీఐ చట్టం అంటేనే కాలం వృధా అంటున్న ప్రజలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ అధికారుల జవాబు దారితనం కోసం 2005 సంవత్సరంలో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సమాచారం మాకు చట్టం 2005 సెక్షన్ 6(1) అనుసరించి క్రింది సమాచారాన్ని తీసుకొచ్చింది. ప్రభుత్వం ప్రజలకు పరిపాలనలో జవాబుదారీగా ఉండాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలు కోరిన విధంగా ప్రజలు అడిగిన సమాచారాన్ని ఇవ్వాలని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశాలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొందరు అధికారులు అర్జీదారుడు అడిగిన సమాచారం ఇవ్వకుండా ఆ ఫైల్ కు సంబంధంలేని సమాచారం ఇవ్వడమో, లేదంటే నెల రోజులు అలానే అర్జీని ఉంచి చివరకు అర్జీదారుడు అడిగిన సమాచారం లభ్యముగా లేదని ఎండార్స్మెంట్ ఇవ్వడమో చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. రెండోసారి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సలహా ఇస్తున్నారు. అర్జిదారుడు అడిగిన సమాచారం ఉన్న ఇవ్వడంలేదనే ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సమాచారం ఇవ్వడం వలన న్యాయస్థానాలకు అప్పీలుకు వెళుతున్నారని అందుకే సమాచారం ఇవ్వడం లేదని అర్జీదారులు బహిరంగంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలకు వేలు ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రజలు అడిగిన సమాచారం ఇవ్వకుండా అధికారులు వేషాలు లెక్కిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతి వ్యవహారాలు మిగతా వ్యక్తిగత సమాచారం ఎక్కడ బహిర్గతం అవుతుందనే భయంతో అధికారులు సమాచారాన్ని దాచిపెట్టి ఫైలుకు సంబంధం లేని సమాచారం ఇస్తున్నారని అధికారులపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు కోరిన విధంగా సమాచారం ఇవ్వాలని ఆ శాఖ కమిషనర్ చెబుతున్న ఉన్నతాధికారులు కోరుతున్నారు.ఆదేశాలను కేంద్ర స్థాయి ప్రభుత్వ శాఖల అధికారులు తుంగలో తొక్కి ఆర్టి. ఐ చట్టానికే విలువ లేకుండా చేస్తున్నారు. ఏ శాఖలో నైనా సమాచార చట్టం ద్వారా అర్జీదారుడు అడిగిన సమాచారం ఎక్కడ సరిగా ఇవ్వడం లేదని ప్రజల వాదన ఉన్నతాధికారులు పర్యవేక్షణ లోపంతో కిందిస్థాయి అధికారులు ఇష్టారీతిన ఎవరిష్టు సమాచార హక్కు చట్టాన్నికే తూట్లు పొడుస్తున్నారు. మరి ఎక్కువగా మున్సిపల్ శాఖలో, రెవిన్యూ శాఖలో తహసిల్దారు కార్యాలయంలోని, ఎంపీడీవో కార్యాలయంలో, ఎక్కువగా జరుగుతుందని ప్రజలు చెబుతున్నారు. ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న ఏ విషయాన్ని అయినా తెలుసుకునే హక్కు ప్రతి పౌరుడికి ఉందని కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన చట్టానికి సవరణలు చేసి కఠినంగా అమలు చేసి ప్రజలు ప్రభుత్వ శాఖల్లో అడిగిన పూర్తి సమాచారాన్ని ప్రతి పౌరుడికి అందించినప్పుడే ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం కలుగుతుందని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### తీర్పులు పెడచెవిన..

సహ చట్టం ప్రకారం దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజుల వ్యవధిలో అందించాలి. ఈ నిబంధనను అవకాశంగా తీసుకొని చాలామంది అధికారులు ఒక్కరోజులో ఇవ్వగలిగే సమాచారాన్ని కూడా కావాలని ఆలస్యం చేస్తూ 29 రోజుల తరువాత ఇచ్చేందుకు యత్నిస్తున్నారు. అది దరఖాస్తుదారుడికి అందేప్పటికి నిర్ణీత గడువూ దాటిపోతోంది. మరోవైపు, అసంపూర్తి సమాచారాన్ని ఇవ్వడం, ప్రభుత్వ శాఖలో ఉండే ఫైల్ నెంబర్లు అడగడం వంటి అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతూ అప్పిలేట్ అథారిటీ చిరునామా ఇవ్వకపోవడం, అప్పీలుకు వ్యవధిని తెలపకపోవడం వంటి పూర్తి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారు. సహచట్టం నిబంధనలను, కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషనర్ల సూచనలను, వివరణలను, న్యాయస్థానాల తీర్పులను సైతం చాలామంది అధికారులు ఖాతరు చేయడం లేదు. సరైన కారణం లేకుండానే, కేవలం విచారణ జరుగుతోందన్న సాకుతో చాలా కేసుల్లో సమాచారాన్ని నిరాకరిస్తున్నారు. సెక్షన్ 6(3) ప్రకారం ఇతర శాఖలకు చెందిన సమాచారం గురించి అందిన దరఖాస్తును అయిదు రోజుల్లోగా సంబంధిత విభాగానికి బదిలీ చేసి, ఆ విషయాన్ని దరఖాస్తుదారుడికి తెలియజేయాలి. కానీ, కొందరు అధికారులు గడువుదాటిన




చాలారోజులకుగాని దరఖాస్తును బదిలీ చేయడం లేదు. దరఖాస్తుదారులకూ సకాలంలో తెలపడంలేదు. అంతేకాదు– ఉద్యోగుల సర్వీసు రిజిస్టర్ల నకళ్లు, వార్షిక ఆస్తి నివేదికలు, దస్త్రాల నిర్వహణకు సంబంధించిన కీలకమైన ఫైల్ నోటింగులు వంటివన్నీ దరఖాస్తుదారులకు అందించాలని ఎన్నో ఆదేశాలు,న్యాయస్థానాల తీర్పులు ఉన్నా అధికారులు వాటిని పెడచెవిన పెడుతూ దరఖాస్తుదారులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. కొన్నిసార్లు మొదటి దరఖాస్తుకు సమాచారం ఇవ్వకుండా, అప్పీలుకు వెళ్ళిన తరవాతే స్పందిస్తుండటంతో దరఖాస్తుదారులకు ఖర్చు కాలయాపన తప్పడం లేదు. ఇలా అవినీతి అధికారులు ఆర్టిఐ చట్టాన్ని కూడా తుంగలో తొక్కేస్తూ తమ అవినీతి అక్రమాలను పెంచి పోషించుకుంటున్నారు ఇప్పటికైన ప్రభుత్వాలు కళ్ళు తెరిచి ఆర్టిఏ చట్టాన్ని కఠినంగా అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588